ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
Published From Nizamabad
PRGI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

ఆదివారం | 09-08- 2026 | సంపుటి: 17, సంచిక: 127, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

## సాగునీటి ప్రాజెక్టులకు

# నిధుల కొరత రానివ్వం

### అనుమతుల పేరుతో సాగునీటి ప్రాజెక్టుల పనులు నిలిచిపోరాదు

### రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్/పెద్దపల్లి,ఆగస్టు 08: (ప్రజాకలం జిల్లాప్రతినిధి)

సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ,పునరావాసం-పునర్నిర్మాణం పనులకు నిధుల కొరత రానివ్వబోమని రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.శనివారం హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతి అభివృద్ధి పనులపై ఇన్చార్జి మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు,మంత్రులు దుదిల్ల శ్రీధర్ బాబు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పొన్నం ప్రభాకర్ నాలుగు జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పునరావాసం-పునర్నిర్మాణం కోసం రూ.5 వేల కోట్లు సమకూర్చేందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని,ఇప్పటికే రూ.2 వేల కోట్లు విడుదలయ్యాయని, మిగిలిన రూ.3 వేల కోట్ల విడుదల ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించారు.నిధుల కొరత కారణంగా పూర్తికి చేరువలో ఉన్న ఏ సాగునీటి ప్రాజెక్టు




పనులు నిలిచిపోవడానికి వీల్లేదని మంత్రి స్పష్టం చేశారు. భూసేకరణ,ఆర్అండ్ఆర్, అటవీ,పర్యావరణ అనుమతులను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని అధికారులనుఆదేశించారు.భూసేకరణకు అవసరమైన నిధుల కోసం వెంటనే ప్రతిపాదనలు పంపాలని మంత్రి సూచించారు.ఏ ప్రాజెక్టుకుఎంత నిధులుఅవసరమో స్పష్టంగాపేర్కొం టూ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని,అవసరమైన ఆర్థిక అనుమతులు,టోకెన్లు పొందడంలో జాప్యం చేయరాదన్నారు.

తరువాయి 2వ పేజీలో...

## అధికారంలోకి రాగానే

# హిల్ట్ పాలసీని రద్దుచేస్తాం

### - జీఆర్ఎంబీ భేటీ ఎజెండా రాష్ట్ర హక్కులను కాలరాస్తుంది

### - ప్రభుత్వం ఎందుకు అంగీకరించిందో రేవంత్, ఉత్తమ్ చెప్పాలి

### - బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, ఆగస్టు 8 (ప్రజాకలం) :

తెలంగాణ నీటి హక్కులకు మించిన మరో ప్రాధాన్యత మా పార్టీకి లేదని, నదీ జలాల్లో కేంద్రమైనా, రాష్ట్రమైనా నష్టం కలిగించేలా వ్యవహరిస్తే తిరుగుబాటు తప్పదని.. తెలంగాణ ఉద్యమ స్థాయిలో ఈ జల ఉద్యమం వస్తదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని తెలంగాణకు నీటి వాటాల్లో అన్యాయం చేస్తే మరొక ఆందోళన తెలంగాణలో వస్తుందన్నారు. జీఆర్ఎంబీ సమావేశం ఎజెండా ను ఒప్పుకున్నారా? ఈ సమావేశానికి హాజరైతారా? హాజరైతే తెలంగాణ ప్రజల తరఫున ఏం చెప్తారు? అనే విషయంపై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించే ఎజెండాను ఒప్పుకొని ఎలా మీటింగ్‌కు హాజరవుతుందని, ప్రభుత్వానికి సిగ్గు ఉంటే ఈ సమావేశాన్ని బహిష్కరించాలన్నారు. తెలంగాణ వ్యతిరేకి ఆదిత్య నాథ్ దాస్‌ని సలహాదారుగా పెట్టుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సిగ్గుమాలిన చర్య అని, తెలంగాణలో ఒక్క ఇంజనీర్ కూడా లేరా? అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చెప్పుచేతల్లోనే తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని, చంద్రబాబు చెప్పుచేతల్లో రేవంత్ రెడ్డి నడుస్తున్నారని ఎద్దేవా చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలతో కొట్లాడిన తెలంగాణలో మరోసారి నీళ్ల దోపిడీకి తెలంగాణ గురవుతున్నదని, ఇదే జరిగితే కచ్చితంగా బీఆర్ఎస్ మరోసారి నీళ్ల కోసం ఆందో




ళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. మేము లక్షల మంది రైతులతో వెళ్లి పంపులు ఆన్ చేస్తామంటేనే మహబూబ్‌నగర్ జిల్లాలో పంపులను ప్రభుత్వం ప్రారంభించిందని, మహబూబ్‌నగర్ జిల్లా అని,మా పాలమూరు బిడ్డ అని చెప్పుకునే రేవంత్ రెడ్డికి పాలమూరు నీళ్లు ఇచ్చే సోయి లేదని మండిపడ్డారు.వర్షాలు పడి పోతిరెడ్డిపాడుద్వారా పక్క రాష్ట్రంనీళ్లు ఎత్తి పోసుకుంటే సీఎం కనీసం సోయి లేదని,ప్రధాన ప్రతిపక్షం ముళ్ళు కట్టెతోపొడిస్తేనేఈ ప్రభుత్వం స్పందిస్తుంది లేదంటే నిద్రపోతున్నదని ఎద్దేవా చేశారు.

తరువాయి 2వ పేజీలో...



## ఎఫ్ఆర్‌సీపై లీగల్‌గా

# పోరాడుతాం

### - అక్రమ చొరబాటుదారులకు బ్యాక్‌డోర్ ద్వారా ఓటు హక్కు

### - అందుకే హైదరాబాద్‌లో ఫ్యామిలీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్!

### - బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు

హైదరాబాద్, ఆగస్టు 8 (ప్రజాకలం) :

కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఓటు బ్యాంక్ కుట్రలకు పాల్పడుతున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్‌రావు విమర్శించారు. కర్ణాటక మోడల్ తరహాలోనే హైదరాబాద్‌లోనూ 'ఫ్యామిలీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్' (ఎఫ్ఆర్‌సీ) పేరుతో కొత్త పద్ధతికి తెరలేపాయని, సరైన గుర్తింపు కార్డులు లేని రోహింగ్యాలు, బంగ్లాదేశీయుల ఓట్ల కోసం కుమ్మక్కు అయ్యాయని ఆరోపించారు.అక్రమ చొరబాటుదా రులకు బ్యాక్‌డోర్ ద్వారా ఓటు హక్కు కల్పించే కుట్ర జరుగుతోందని తెలిపారు. స్థానిక అధికారులపై ఒత్తిడి తెచ్చి అక్రమ నమోదులను ప్రొత్సహిస్తూ బీజేపీకి వ్యతిరేక ఓట్లను పెంచుకునేందుకు ఈ మూడు పార్టీలు స్కెచ్ వేశాయని విమర్శించారు. ఈ ఫ్యామిలీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ దోపిడీపై లీగల్‌గా, రాజకీయంగా పోరాటం చేస్తామని రాంచందర్ రావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు బయటికి సర్‌ను విమర్శిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో దొంగ ఓట్లు చేర్పించేందుకు ప్రయత్నిస్తున్నాయని..ఈ కుట్రలను పార్టీ శ్రేణులు పూర్తి కమిట్‌మెంట్‌తో తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ 'విశ్వేశ్వరయ్య భవన్'లో నిర్వహించిన సర్ రెండవ విడత (ఫేజ్-2) రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌లో రాంచందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ మొదటి విడత సమర్థవంతంగా పూర్తయిందని, బాధ్యతాయుతంగా పని చేసిన సర్ ప్రతినిధులకు, శ్రేణులకు ఆయన అభినందనలు తెలిపారు.దాదాపు 21 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత సర్ ప్రక్రియ రాజ్యాంగబద్ధమైన ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జరుగుతోందే తప్ప కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రక్రియ కాదని ఆయన స్పష్టం చేశారు.

తరువాయి 2వ పేజీలో...



## బీఎఫ్ఎస్ఐలో 20 వేల

# ఉద్యోగ అవకాశాలు

### శిక్షణతోపాటు ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం

### పరిశ్రమలు కూడా విద్యావ్యవస్థలో భాగం కావాలి

### ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

హైదరాబాద్, ఆగస్టు 8 (ప్రజాకలం) :

ప్రస్తుత ఉద్యోగ మార్కెట్‌లో డిగ్రీ ఒక్కటే సరిపోదని, నైపుణ్యాలు కూడా తోడైతేనే ఉద్యోగ అవకా శాలు తలుపు తడుతాయని ఐటీ, పరిశ్రమల శాఖ మం త్రి శ్రీధర్‌బాబు అన్నారు. బీఎఫ్ఎస్ఐ రంగంలో 20 వేల ఉద్యోగ అవకాశాలు ఉన్నా యని తెలిపారు. నిరుద్యోగులకు పరిశ్రమకు కావాల్సిన నైపుణ్యాలు, ప్రాక్టికల్ నాలెడ్జ్, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం, కమ్యూనికేషన్, మారుతున్న పరి స్థితులకు అనుగుణంగా మారే శక్తి, నిరంతరం నేర్చుకునే తత్వం అవసరమని చెప్పారు. పరిశ్రమ లు కూడా విద్యావ్యవస్థలో భాగస్వాములు కావాలని సూచించారు. మార్కుల మెమోలతో డిగ్రీల ను అందించే వ్యవస్థ నుంచి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞా నం, ఆత్మవిశ్వాసంతో కూడిన యువతను తయా రు చేసే గమ్యం వైపు తెలంగాణ అడుగులు వే స్తోందన్నారు. విద్య, పరిశ్రమ, ఉపాధిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి యువతను భవిష్యత్ ఉద్యో గాలకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. క్వాలిటీ థాట్ ఫ్యూచర్ స్కిల్స్ ఫౌండేషన్ పరిశ్రమ, విద్యాసంస్థలు, యువతను ఒకే వేదికపైకి తీసుకురావ డం అభినందనీయమన్నారు. రాయదుర్గంలోని టీవర్క్స్ ప్రాంగణంలో శనివారం జరిగిన ఫ్యూ చర్ స్కిల్స్ సమ్మిట్ అవార్డ్స్ 2026 కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు ప్రసంగించారు. తెలంగాణలో ఇంజినీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ తదితర వృత్తి విద్యా కోర్సుల నుంచి ఏటా 2 లక్షల మందికి పైగా గ్రాడ్యుయేట్లు బయటకు వస్తున్నారని తెలిపారు. వారికి ప్రస్తుత ఉద్యోగ మార్కెట్‌లో డిగ్రీ ఒక్కటే సరిపోదన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తెలంగాణలోని యువ జనా భాను అతిపెద్ద వనరుగా గుర్తించిం దన్నారు. వీరంతా నైపుణ్యాలతో కూడిన మానవ వనరుగా మారినప్పుడే అది నిజమైన

తరువాయి 2వ పేజీలో...

## చేయూత పింఛన్లు మంజూరు చేయాలి



3

## కలం కౌంటర్






## హైడ్రా డ్రైవర్ పోస్టుల భర్తీకి వస్తే

# అవమానిస్తారా?

### నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలి

### విద్యార్థులు, నిరుద్యోగులంటే ప్రభుత్వానికి ఎందుకంత కక్ష

### : మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, ఆగస్టు 8 (ప్రజాకలం) :

హైడ్రా డ్రైవర్ పోస్టుల భర్తీకి వచ్చిన నిరుద్యోగులను అవమానిస్తారా, నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అధికారం కోసం ఎన్నికల సమయంలో విద్యార్థులు, నిరుద్యోగులను నెత్తిన పెట్టుకుని, ఉద్యోగాలు ఇస్తామని హామీలు గుప్పించారు. ఇప్పుడు అదే నిరుద్యోగులు ఉద్యోగాల కోసం రోడ్ల మీదకు వస్తే వారి పట్ల ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా? అని ప్రశ్నించారు. ఈ మేరకు శనివారం 'ఎక్స్' వేదికగా హరీశ్‌రావు స్పందించారు. హైడ్రాలో కేవలం 150 డ్రైవర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తే వేలాది మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకునేందుకు తరలివచ్చారని, ఇది నిరుద్యోగుల తప్పా? లేక ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైన మీ ప్రభుత్వం తప్పా? అని నిలదీశారు. ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులను సీఎం స్థాయిలో క్రిమినల్ వేస్ట్ అని అవమానించడం, ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగులను అధికారులు దుర్భాషలాడటం చూస్తుంటే యథా రాజా.. తథా అధికారులు అన్న సామెత గుర్తుకొస్తోందని ఎద్దేవా చేశారు. అధికారుల నోటివెంట ఇలాంటి మాటలు రావడం మరింత బాధాకరమన్నారు. ఉద్యోగం కోసం వచ్చిన యువతను గౌరవంగా చూడాల్సిన అధికారులు వారినే అవమానిస్తే ఇక ఈ ప్రభుత్వం ఎవరి కోసం పనిచేస్తున్నట్టు? అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని, 32 నెలలు దాటింది, ఆ హామీ ఏమైంది? అని నిలదీశారు. రెండు లక్షల ఉద్యోగాలు నిజంగా భర్తీ చేసి ఉంటే.. ఈరోజు 150 డ్రైవర్ పోస్టుల కోసం వేలాది మంది నిరుద్యోగులు ఇలా క్యూలో నిలబడాల్సిన పరిస్థితి వచ్చేదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నీ రెండు లక్షల ఉద్యోగాల హామీ బోగస్.. నీ జాబ్ క్యాలెండర్ బోగస్..

తరువాయి 2వ పేజీలో...

## వికసిత్ భారత్ నిర్మాణంలో

# యువతదే కీలక పాత్ర

### రాబోయే 30-35 ఏళ్లలో మీ నిర్ణయాలే దేశ భవిష్యత్‌ను నిర్దేశిస్తాయి

### నిత్య విద్యార్థులుగా ఉంటేనే మారుతున్న ప్రపంచంలో విజయం

### ఐఐటీ దిల్లీలో 'పరం ప్రజ్ఞ' ఏఐ సూపర్ కంప్యూటింగ్ కేంద్రం ప్రారంభం



న్యూఢిల్లీ, ఆగస్టు 08 : దేశ భవిష్యత్ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. సమస్యలను చూసి ప్రశ్నలతోనే ఆగిపోకుండా.. వాటికి పరిష్కారాలు కనుగొనే దిశగా ఆలోచించాలని సూచించారు. దేశ యువత సామర్థ్యాలపై తనకు ఎంతో నమ్మకం ఉందని పేర్కొన్న ఆయన.. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో యువత తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. ఐఐటీ దిల్లీ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని మోదీ.. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

తరువాయి 2వ పేజీలో...

## సాగునీటి ప్రాజెక్టులకు
# నిధుల కొరత రానివ్వం

మొదటి పేజీ తరువాయి...

ఇంజినీరింగ్ పనులు కొనసాగుతుండగానే సాధ్యమైన ప్రాంతాల్లో భూసేకరణ, భూ యజమానులకు పరిహారం చెల్లింపు, నిర్వాసిత కుటుంబాల పునరావాస ప్రక్రియలను సమాంతరంగా చేపట్టాలని ఆదేశించారు. ప్రక్రియల పేరుతో పనులు మరోసారి నిలిచిపోకుండా నిర్దిష్ట కాలపరిమితితో కార్యాచరణ రూపొందించాలని సూచించారు. మిడ్ మానేరు ఎడమ కాలువ మిగులు పనులను తక్షణమే పునఃప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. సుమారు నాలుగున్నరేళ్లుగా నిలిచిపోయిన పనులకు అడ్డంకిగా ఉన్న భూసంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. సవరించిన అంచనాలు సిద్ధం చేయడం, భూసేకరణ, టెండర్ల ప్రక్రియ, చట్టబద్ధ అనుమతుల సాధన వంటి అన్ని ప్రక్రియలను సమాంతరంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పత్తిపాక రిజర్వాయర్ ప్రాజెక్టును వేగంగా ముందుకు తీసుకెళ్లాలని మంత్రి ఆదేశించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో ప్రతిపాదించిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి పత్తిపాక రిజర్వాయర్ ద్వారా కొత్తగా10 వేల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు కాకతీయ ప్రధాన కాలువలో డి-83 నుంచి డి-94 వరకు ఉన్న 2.40 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ధర్మపురి, చొప్పదండి, పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాలకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరనుందని మంత్రి తెలిపారు. పత్తిపాక వద్ద 3 టీఎంసీలు లేదా 5 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మించే రెండు ప్రత్యామ్నాయాలను అధికారులు పరిశీలిస్తున్నారని తెలిపారు. లైడార్ సర్వే, డేటా ప్రాసెసింగ్ ఇప్పటికే పూర్తయ్యాయని, బోర్‌హోల్ డ్రిల్లింగ్, ట్రయల్ పిట్స్, జియోటెక్నికల్ పరిశోధనలు కొనసాగుతున్నాయని అధికారులు వివరించారు. ఆగస్టు నెలాఖరులోగా పత్తిపాక రిజర్వాయర్ డీపీఆర్ సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రతి సమస్యకు యాక్షన్ పాయింట్‌గా కార్యాచరణ రూపొందించాలని మంత్రి సూచించారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్, అటవీ, పర్యావరణ అనుమతులపై ప్రత్యేక జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. ఏ ప్రాజెక్టులో ఏ సమస్య ఉంది, దాని పరిష్కారానికి ఎంత నిధులు అవసరం, ప్రస్తుతం ఏ దశలో ఉంది, ఎప్పటిలోగా పరిష్కరిస్తారనే వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన ప్రతి సమస్యను యాక్షన్ పాయింట్‌గా మార్చి, తదుపరి సమీక్ష నాటికి తీసుకున్న చర్యల నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే వేల కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించిన సాగునీటి ప్రాజెక్టులను వీలైనంత త్వరగా పూర్తి చేసి వాటి ఫలాలను రైతులకు అందించడంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని మంత్రి తెలిపారు. భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ లేదా అనుమతుల కారణంగా ఏ సాగునీటి ప్రాజెక్టు నిలిచిపోయినా వెంటనే ప్రతిపాదనలు పంపాలని, నిధులకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేసి నిర్దేశిత ఆయకట్టుకు మరింత ఆలస్యం లేకుండా సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

**సాగునీటి ప్రాజెక్టుల పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలి**
**-మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ పనులను శాఖల మధ్య సమన్వయంతో వేగంగా పూర్తి చేయాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్, అటవీ, పర్యావరణ అనుమతులకు సంబంధించిన సమస్యలను గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలని సూచించారు. ప్రాజెక్టుల పనుల్లో జాప్యానికి కారణమవుతున్న అంశాలను ప్రాజెక్టుల వారీగా గుర్తించి, వాటికి స్పష్టమైన కాలపరిమితితో పరిష్కారం చూపాలని తెలిపారు. ఇప్పటికే పూర్తయిన పనులను వినియోగంలోకి తీసుకురావడంతో పాటు మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి రైతులకు సాగునీటి ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

**సాగునీటి ప్రాజెక్టుల మరమ్మత్తులకు సత్వర చర్యలు**
**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల మరమ్మత్తులు ఎక్కడైనా అవసరమైతే వాటిని వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో సమస్యలు తలెత్తిన వెంటనే గుర్తించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. పెద్దపల్లి, రామగుండం మున్సిపల్ పరిధిలో ఇంజినీరింగ్ విభాగంలో అధిక సంఖ్యలో ఖాళీలు ఉన్నాయని కలెక్టర్ మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ఇంజినీరింగ్ విభాగంలోని ఖాళీలను భర్తీ చేస్తే మున్సిపల్ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతంగా పూర్తి చేసే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, నాలుగు జిల్లాల కలెక్టర్లు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలోకి రాగానే హిల్ట్ పాలసీని రద్దుచేస్తాం

మొదటి పేజీ తరువాయి...

**కేసీఆర్ చేసినన్నీ యాగాలు ఎవరూ చేయలేదు..**

యాగాలు చేస్తే తప్పు లేదు కానీ.. యాగాలతో పాటు రాష్ట్ర సీఎం తన బాధ్యతలు నిర్వహించాలని, ప్రజలకు సంబంధించి ముఖ్యంగా రైతాంగానికి సంబంధించిన కష్టాలను పట్టించుకోవాలని హితవు పలికారు. దైవకృపకు మానవ ప్రయత్నం కూడా ఉంచేనే ఫలితం వస్తుందన్నారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ చేసినన్ని యాగాలు ఎవరూ చేయలేదని గుర్తు చేశారు. హరీష్‌రావు గుడికి వెళ్తే కాంగ్రెస్ నేతలు చిల్లరగా మాట్లాడుతున్నారని, క్షుద్ర పూజలంటూ, సిగ్గుమాలిన రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డా రు. కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో సిగ్గుపడాల న్నారు. తెలంగాణ కోసం కొట్లాడిన వాళ్ళం, తెలంగాణ కోసం త్యాగాలు చేసినవాళ్ళమని, క్షుద్ర రాజకీయాలు చేయవలసిన అవసరం మాకు లేదని తెలిపారు. అధికారంలో ఉన్నా లేకున్నా తెలంగాణ బాగుండాలని కోరుకుంటామని, కాంగ్రెస్ లాగ పార్టీ క్షుద్ర రాజకీయాలు మాకు తెలియదన్నారు. కాంగ్రెస్ పార్టీలాగా మేడిగడ్డ, చెక్ డ్యామ్‌లను ధ్వంసం చేసి ఓట్లు దండుకోవాలని చూడలేదని పేర్కొన్నారు.

**హైకోర్టు వ్యాఖ్యలు సీఎం అసమర్థత, వైఫల్యానికి నిదర్శనం..**

ప్రభుత్వ అధికారులపైన నమ్మకం లేదు, ఆర్మీని ఈ రంగంలోకి దించుతామని అంత ఘాటుగా హైకోర్టు ఎప్పుడూ చెప్పలేదని, హైకోర్టు వ్యాఖ్యలు సీఎం అసమర్థతకు, వైఫల్యానికి నిదర్శనమని స్పష్టం చేశారు. హైకోర్టు చెప్పినా సుప్రీంకోర్టు చెప్పినా పట్టించుకోను అంటే సీఎంకు న్యాయస్థానాల పైన ఉన్న గౌరవం ఏంటో తెలిసిపోయిందని మండిపడ్డారు. కోర్టులు చెప్పినా హైడ్రా విషయంలో రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న వైఖరిని, ప్రజా వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక ఆలోచనా విధానాన్ని ప్రజాస్వామికవాదులు గుర్తించాలన్నారు. రేవంత్ రెడ్డి హిట్లర్ అని చెప్పుకున్నట్లే రాజ్యాంగ వ్యవస్థలను పట్టించుకోవడం లేదన్నారు. ప్రజలను విపత్తుల నుంచి రక్షించడానికి ఈవీడియం అనే సంస్థను పెట్టామని, దాని పేరు మార్చి ప్రజల్ని విపత్తుల్లోకి, విధ్వంసంలోకి నెట్టేలా హైడ్రాని తయారు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎదలను కొట్టి పొందిన 2,500 ఎకరాల భూమిని సేకరించి వాటిని పెద్దలకు అమ్ముతామని ప్రభుత్వం చెబుతుందని, పేదలను కొట్టి పెద్దవాళ్లకు దోచిపెట్టడమే హైడ్రా ద్వారా రేవంత్ రెడ్డి చేస్తున్న పని అని విమర్శించారు. గతంలో మా ప్రభుత్వ హయాంలో రెండున్నర లక్షల మందికి 58 జీవో ద్వారా పట్టాలు ఇచ్చామని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క పట్టా అయినా ఇచ్చిందా? పైగా వేలాది మంది ఇళ్లను కూలగొట్టారని చెప్పారు.

**అధికారంలోకి రాగానే హిల్ట్ పాలసీ రద్దు చేస్తాం**

హైదరాబాద్‌లోని 10,000 ఎకరాల విలువైన భూమి పారిశ్రామిక భూముల విషయంలో రేవంత్ రెడ్డి చేస్తున్న రూ. 5 లక్షల కోట్ల స్కామ్ పైన రాష్ట్ర ప్రజలను జాగృతం చేస్తామని అన్నారు. కొంతమంది ప్రైవేట్ వ్యక్తులతో ప్రజల సొమ్మును కాజేసే కుట్రను రేవంత్ రెడ్డి చేస్తున్నారని, ఈ అంశాన్ని ఎండగడతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం వేల కోట్ల రూపాయల సొమ్ములను దండుకునేందుకు తీసుకొచ్చిన హిల్ట్ పాలసీని అధికారంలోకి రాగానే రద్దు చేస్తామన్న విషయాన్ని స్పష్టం చేస్తూ ప్రతి ఒక్క పారిశ్రామిక ఆర్గనైజేషన్‌కి లేఖలు రాస్తామని తెలిపారు. హిల్ట్ పాలసీ ద్వారా రాష్ట్ర ప్రజల సొమ్మును ఏ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం జేబులో వేసుకుంటుందో ప్రజలందరికీ అర్థమయ్యేలా లేఖల రూపంలో, ప్రజెంటేషన్ల రూపంలో ప్రజల ముందు ఉంచుతామన్నారు. దీంతోపాటు హైదరాబాద్ నగరంలో ప్రతి నియోజకవర్గంలో ప్రజల విలువైన ఆస్తిని కాపాడేందుకు అనేక కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. గతంలో బాంబే, ఇతర నగరాల్లో పారిశ్రామిక భూములను ప్రభుత్వం తీసుకొని తిరిగి రీడెవలప్మెంట్ చేసిన ఉదంతాలను కాదని ప్రైవేట్ వ్యక్తులకు అప్పనంగా పాత భూముల ధరలకు కట్టబెట్టే కుట్రను రేవంత్ రెడ్డి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చిన ఈ పాలసీ వలన ఎవరైనా భూములను రెగ్యులరైజ్ చేయించుకుంటే భవిష్యత్తులో తీరని నష్టం జరుగుతుందన్న విషయాన్ని స్పష్టం చేస్తామని చెప్పారు. హైదరాబాద్ నగరంలో ప్రజల అవసరాల కోసం ఒక్క ఎకరం భూమి అందుబాటులో లేదని, చివరికి ఆట స్థలాలకు, డబుల్ బెడ్రూమ్ ఇళ్లకు, చివరికి స్మశానాలకు కూడా భూములు లేని హైదరాబాద్ నగరంలో ప్రైవేట్ వ్యక్తులకు 10,000 ఎకరాల భూమిని దోచిపెట్టడం తీరని ద్రోహమన్నారు. ఒకప్పుడు ప్రజల ఆస్తిని పరిశ్రమల కోసం ఇచ్చారని, కేవలం పరిశ్రమలు మాత్రమే నడపాలని, అంతేకానీ మాల్స్ కట్టుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తామంటే సరైంది కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఈ స్కామ్ పైన హైకోర్టు దృష్టికి కూడా తీసుకువెళ్లి జరుగుతున్న అక్రమాలను వారి ముందు ఉంచుతామని తెలిపారు.

**ప్రజల ఆస్తులపై కన్ను..**

ప్రభుత్వ భూములను అమ్ముకోవడమే కాకుండా ప్రజల వ్యక్తిగత ఆస్తుల పైన కూడా రేవంత్ రెడ్డి కన్నేసి అడ్డగోలు నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శించారు. కేవలం 16 లక్షల లక్షల ఎకరాల భూములు నిషేధిత జాబితాలో ఉంటే దాన్ని కోటి 20 లక్షలకు చేర్చి ప్రైవేట్ వ్యక్తులను బ్లాక్ మెయిల్ చేస్తూ భూ కబ్జా, బ్లాక్ మెయిలింగ్ దందాకు ప్రభుత్వం తెరలేపిందన్నారు. ఇప్పుడు కొత్తగా 22ఏ పేరుతో హైదరాబాద్ నగరంలోనూ తీవ్రమైన ఇబ్బందులకు గురిచేసేలా లక్షల మందిని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని మండిపడ్డారు. కాలనీలకు కాలనీలను నిషేధిత జాబితాలో పెట్టి తమ సొంత కష్టార్జితంతో సంపాదించుకున్న 100 గజాలను కూడా అమ్ముకోకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. డబ్బులు ఇస్తేనే ఇన్‌ఓసీలు ఇచ్చేలా ఈ కొత్త నిర్ణయం తీసుకొని ప్రజల నుంచి ముక్కుపిండి భారీగా కోట్ల రూపాయలు వసూలు చేసే లక్ష్యంతోనే ఈ కార్యక్రమం చేపడుతున్నారన్నారు. అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్ ని రద్దు చేస్తామని చెప్పి ఇప్పుడు ధరణి పేరు మార్చి దాని ద్వారా నిషేధిత జాబితాలో పెట్టి అడ్డగోలుగా ప్రభుత్వ భూములను ప్రైవేట్ భూములుగా చూపిస్తూ చెప్పలేనన్ని భూ అక్రమాలకు పాల్పడుతూ పొంగులేటి, రేవంత్ రెడ్డి కలిసి డబ్బులు పంచుకుంటున్నారని ఆరోపించారు. గ్రేహౌండ్స్ భూములను, మూసి భూములను కూడా వదలకుండా.. హెరిటేజ్ రాక్స్ ఉన్న రాయదుర్గం భూములను సైతం రేవంత్‌రెడ్డి వదిలిపెట్టడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత జరిగిన భూ కుంభకోణాలను, 22ఏ పేరిట జరుగుతున్న భూదోపిడిని, హిల్ట్ పాలసీ స్కామ్‌ని అన్నింటిని ప్రజల ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. గతంలో తాను చెప్పినట్లుగానే టీడీఆర్ హక్కులను అప్పనంగా కొని తర్వాత తమకు అనుకూలంగా నిబంధనలు రూపొందించి పదుల రెట్లు అధిక ధరకి ఇప్పుడు బలవంతంగా రియల్ ఎస్టేట్ సంస్థలకు అమ్ముకుంటూ వందల కోట్ల రూపాయల స్కామ్‌కి తెరలేపారని ఆరోపించారు. ఒకప్పుడు ఎల్‌ఆర్‌ఎస్ భూములను ఉచితంగా రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి ఇప్పుడు ప్రజల దగ్గర భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. నో బీఆర్‌ఎస్, నో ఎల్‌ఆర్‌ఎస్ అంటూ ఎన్నికలలో హామీ ఇచ్చి మాటలు చెప్పిన కాంగ్రెస్ నాయకులు ఈరోజు ప్రజలను దారుణంగా మోసం చేస్తున్నారని మండిపడ్డారు.

# ఎఫ్ఆర్‌సీపై లీగల్‌గా పోరాడుతాం

మొదటి పేజీ తరువాయి...

ఓటర్ల జాబితా నుంచి దొంగ ఓట్లను తొలగించడం, చనిపోయిన, ఇతర ప్రాంతాలకు మారిన వారి ఓట్లను సరిదిద్ది, అర్హులైన ప్రతి పౌరుడికి కొత్త ఓటు కల్పించడమే సర్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

**అర్హులైన ఓట్లు సరిచూసుకోవాలి**

ఈనెల 7న విడుదలైన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను ప్రతి బూత్ అధ్యక్షుడు, బీఎల్ఏ-1, బీఎల్ఏ-2 లు క్షుణ్ణంగా స్క్రూటినీ చేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి బూత్‌లో సగటున 300 నుంచి 350 వరకు ఉన్న డూప్లికేట్, బోగస్ ఓట్లు తొలగిపోతున్నాయని, పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తగ్గడానికి ఈ నకిలీ ఓట్లే కారణమని వివరించారు. రాబోయే జీహెచ్‌ఎంసీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు ఇదే ఓటర్ల జాబితా ప్రామాణికం అని స్పష్టం చేశారు. కాబట్టి, డ్రాఫ్ట్ రోల్‌లో మన అర్హులైన ఓట్లు సరిగ్గా ఉన్నాయో లేదో చెక్ చేసుకోవాలన్నారు. అర్హులైన కొత్త ఓటర్ల నమోదుకు ఫారమ్-6, దొంగ ఓట్ల తొలగింపునకు ఫారమ్-7, వివరాల సవరణకు ఫారమ్-8లను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.

**పట్టభద్రుల డేటా సేకరించాలి**

పోలింగ్ బూత్‌ల రేషనలైజేషన్, గేటెడ్ కమ్యూనిటీలు, ఓటర్లకు దగ్గరలోని ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాల కేటాయింపుపై కూడా బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే రాబోయే హైదరాబాద్ వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, నవంబర్ 1, 2025 కంటే ముందు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రుల డేటాను ఇప్పుడే సేకరించాలని చెప్పారు. వారి ఓటు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సర్ రాష్ట్ర కన్వీనర్ వేముల అశోక్, సర్ నిర్వాహకులుశశిధర్‌రెడ్డి, ఆంటోనీ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బీఎల్ఏ-1, బీఎల్ఏ-2లు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# బీఎఫ్ఎస్ఐలో 20 వేల ఉద్యోగ అవకాశాలు

మొదటి పేజీ తరువాయి...

డెమోగ్రాఫిక్ డివిడెండ్‌గా మారుతుందన్నా రు. 'మా లక్ష్యం కేవలం విద్య అందించడం కాదు.. ఉపాధి, పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి, ఆర్థిక అవకాశాలను అందిపుచ్చుకోవడానికి అవసరమైన విద్యను అందించడం' అని అన్నారు. పాత కాలం నాటి ఐటీఐ కోర్సులను ఆధునిక పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా మారుస్తున్నామని చెప్పారు. మన ఐటీఐలు రేపటి ఫ్యాక్టరీల కోసం యువతను సిద్ధం చేయాలన్నారు. టాటా సన్స్ సహకారంతో రూ. 2,400 కోట్లతో ఈ కేంద్రాలను భవిష్యత్తు పరిశ్రమ అవసరాలకు తీర్చిదిద్దుతున్నట్టు వెల్లడించారు.

**బీఎఫ్ఎస్ఐ రంగంలో 20 వేల ఉద్యోగాలు**

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ దేశం లో నైపుణ్యాభివృద్ధికి కొత్త నమూనాగా నిలుస్తుందని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. ఆనంద్ మహీంద్రా చైర్మన్‌గా, వివిధ రంగాలకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్తల భాగస్వామ్యంతో యూనివర్సిటీ పనిచేస్తోందని తెలిపారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా కోర్సులు, ప్రాక్టికల్ శిక్షణ, పరిశ్రమల్లో అనుభవం కల్పించడమే లక్ష్యమన్నారు. ప్రతి విద్యార్థి ఏఐ, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, డిజిటల్ మార్కెటింగ్, అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్, ఎంటర్ప్రెన్యూర్షిప్ వంటి రంగాల్లో నైపుణ్యాలు పొందాలని సూచించారు. ఏఐ వల్ల ఉద్యోగాలు మారుతాయని, అలాగే కొత్త వృత్తులు, కొత్త పరిశ్రమలు, కొత్త అవకాశాలు భారీగా వస్తాయని చెప్పారు. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ) రంగంలో సుమారు 20 వేల ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న 10 వేల మంది విద్యార్థులకు పరిశ్రమల సహకారంతో శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. నైపుణ్యాల అంతరాన్ని ప్రభుత్వం ఒక్కటే పూడ్చలేదని, పరిశ్రమలు విద్యా వ్యవస్థలో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఫ్యూచర్ స్కిల్స్ సమ్మిట్ నిర్వాహకులు రమణ, క్రిష్, టీవర్క్స్ సీఈవో జోగిందర్ తణికెళ్ల, టాస్క్ సీఈవో నితిన్‌రెడ్డి పాల్గొన్నారు.

# హైడ్రా డ్రైవర్ పోస్టుల భర్తీకి వస్తే అవమానిస్తారా?

మొదటి పేజీ తరువాయి...

నిరుద్యోగులకు నువ్వు ఇచ్చిన హామీలు బోగస్' అని మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతలో నిరాశ పెరుగుతోందన్నారు. నోటిఫికేషన్లు సక్రమంగా రాకపోవడంతో పీజీ, పీహెచ్‌డీ వంటి ఉన్నత విద్య చదివిన యువత కూడా చిన్నచిన్న పోస్టుల కోసం పోటీ పడాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. ఉద్యోగాలు ఇవ్వాల్సిన ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వడం లేదని, భరోసా ఇవ్వాల్సిన ముఖ్యమంత్రి ఏకంగా విద్యార్థులపైనే అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డిని నిరుద్యోగులు జాలి అడగడం లేదని, వారు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడుగుతున్నారని తెలిపారు. ఉద్యోగం అడగడం, ప్రశ్నించడం, ప్రభుత్వాన్ని నిలదీయడం నేరం కాదని పేర్కొన్నారు. ఉద్యోగాలు ఇవ్వలేని ప్రభుత్వం కనీసం ఉద్యోగం కోసం వచ్చిన నిరుద్యోగులను గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికారు.

నిరుద్యోగులపై అనుచితంగా, అసభ్యంగా మాట్లాడిన అధికారులపై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. వారిని అవమానించినందుకు విద్యార్థి, నిరుద్యోగలోకానికి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# వికసిత్ భారత్ నిర్మాణంలో యువతదే కీలక పాత్ర

మొదటి పేజీ తరువాయి...

ప్రస్తుతం ప్రపంచం అత్యంత వేగంగా మారుతోం దని మోదీ అన్నారు. ముఖ్యంగా సాంకేతిక రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు భవిష్యత్ పరిస్థితులను పూర్తిగా మార్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాబోయే 20-30 ఏళ్లలో ఎలాంటి మార్పులు చోటుచేసుకుంటాయో ఇప్పుడే అంచనా వేయడం సాధ్యం కాదని అన్నారు. అందువల్ల విద్యార్థులు తమ చదువు పూర్తయిన తర్వాత కూడా నేర్చుకోవాలనే తపనను కొనసాగించాలని సూచించారు. ఎప్పటికప్పుడు కొత్త విషయాలను తెలుసుకోవాలనే కుతూహలం ఉండాలని, జీవితాంతం నిత్య విద్యార్థులుగా కొనసాగాలని మోదీ సూచించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకునే వారే భవిష్యత్‌లో విజయవంతమవుతారని చెప్పారు. ఐఐటీ ఢిల్లీ నుంచి పట్టాలు అందుకుంటున్న విద్యార్థుల పట్ల తాను గర్విస్తున్నానని పేర్కొన్నారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యను ఒక సవాలుగా మాత్రమే చూడకూడదని ప్రధాని అన్నారు. సమస్యల్లోనే అనేక అవకాశాలు దాగి ఉంటాయని వివరించారు. పెద్ద సవాలు ఎదురైనప్పుడు భయపడకుండా.. దాన్ని చిన్నచిన్న భాగాలుగా విభజించి పరిష్కరించేందుకు ప్రయత్నించాలని సూచించారు. కొత్త ఆలోచనలు, సృజనాత్మక పరిష్కారాలను కనుగొనే ధైర్యం ఉంటే సవాళ్లను అవకాశాలుగా మార్చుకోవచ్చని చెప్పారు. 'ప్రశ్నించడం మాత్రమే కాదు.. పరిష్కారం చూపాలి' అన్నదే యువత ఆలోచనా విధానంగా ఉండాలని మోదీ స్పష్టం చేశారు. సమస్య ఎందుకు వచ్చిందనే దానితో పాటు.. దాన్ని ఎలా పరిష్కరించాలనే దానిపై దృష్టి పెట్టాలని సూచించారు. దేశం ఎదుర్కొంటున్న వివిధ సవాళ్లకు సాంకేతిక పరిజ్ఞానం, వినూత్న ఆలోచనలతో పరిష్కారాలు చూపే బాధ్యత యువతపై ఉందన్నారు. ప్రతి తరానికి జాతీయ బాధ్యత ఉంటుందని మోదీ పేర్కొన్నారు. వ్యక్తిగత విజయంతో పాటు దేశ ప్రగతిలోనూ భాగస్వాములు కావాలని విద్యార్థులకు సూచించారు. రాబోయే 30-35 ఏళ్లలో యువత తీసుకునే నిర్ణయాలు, వారు చేపట్టే కార్యక్రమాలే వికసిత్ భారత్ భవిష్యత్‌ను ప్రభావితం చేస్తాయని అన్నారు. తాము ఎంచుకునే ప్రతి రంగం, తీసుకునే ప్రతి నిర్ణయం దేశానికి ఏ విధంగా ఉపయోగపడుతుందో ఆలోచించాలని ప్రధాని సూచించారు. దేశ ప్రయోజనాల కోసం తాము ఏం చేయగలమనే ప్రశ్నను ప్రతి యువకుడు తనను తాను వేసుకోవాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజం, దేశ అభివృద్ధికి దోహదపడేలా యువత తమ ప్రతిభను వినియోగించాలని కోరారు. స్నాతకోత్సవంలో ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులకు ప్రధాని మోదీ దీన్‌దయాల్ శర్మ స్వర్ణ పతకం, డైరెక్టర్ స్వర్ణ పతకాలను ప్రదానం చేశారు. అవార్డులు, పతకాలు అందుకున్న వారిలో మహిళల సంఖ్య తక్కువగా ఉండటాన్ని ఆయన ప్రస్తావించారు. మరింత మంది మహిళలు ఇలాంటి అత్యుత్తమ ప్రతిభా పురస్కారాలను అందుకునే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్య, సాంకేతికత, పరిశోధన తదితర రంగాల్లో మహిళల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. దేశ నిర్మాణంలో మహిళా శక్తి మరింత చురుగ్గా భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు.

ఐఐటీ ఢిల్లీ సోనిపత్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ఏఐ ఆధారిత సూపర్ కంప్యూటింగ్ కేంద్రం లి'వరం ప్రజ్ఞ'లిను ప్రధాని మోదీ ప్రారంభించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్య, పరిశోధన, ఆవిష్కరణలకు అనుసంధానించడం ద్వారా దేశ యువతకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో భారత యువత ప్రపంచస్థాయిలో పోటీ పడేలా తమ నైపుణ్యాలను పెంచుకోవాలని మోదీ సూచించారు. యువతలోని ప్రతిభ, ఆలోచనా శక్తి, సృజనాత్మకతను దేశాభివృద్ధికి అనుసంధానిస్తే వికసిత్ భారత్ లక్ష్యం మరింత వేగంగా సాకారం అవుతుందని ప్రధాని ఆకాంక్షించారు.

# యూపీఐ క్లారిటీ




న్యూఢిల్లీ, ఆగస్టు 08 : యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) వినియోగంపై కేంద్ర ప్రభుత్వం కీలక స్పష్టతనిచ్చింది. యూపీఐ ద్వారా లావాదేవీలు నిర్వహించే సాధారణ వినియోగదారులపై ఎలాంటి ఛార్జీలు విధించబోమని స్పష్టం చేసింది. యూపీఐ సేవలను ప్రజలకు ఉచితంగానే కొనసాగించనున్నట్లు తెలిపింది. యూపీఐ ఛార్జీలపై ఇటీవల జరుగుతున్న చర్చల నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ వివరణ ఇవ్వడం ప్రాధాన్యత సంతరిం చుకుంది. భవిష్యత్తులో వ్యాపారుల నుంచి 'మర్చంట్ డిస్కౌంట్ రేట్' (ఎండీఆర్) వసూలు చేసే అవకాశం ఉన్నప్పటికీ, అది అన్ని లావాదేవీలకూ వర్తించదని కేంద్రం పేర్కొంది. నిర్దిష్ట పరిమితికి మించిన వ్యాపార లావాదేవీలపైనే నామమాత్రపు ఎండీఆర్ విధించే అవకాశం ఉందని తెలిపింది. వినియోగదారులపై నేరుగా ఎలాంటి ఆర్థిక భారం ఉండదని స్పష్టం చేసింది. వ్యక్తి నుంచి వ్యక్తికి జరిగే (పి2పి) యూపీఐ లావాదేవీలు యథావిధిగా ఉచితంగానే కొనసాగుతాయని ప్రభుత్వం వెల్లడించింది. కుటుంబ సభ్యులకు, స్నేహితులకు లేదా ఇతర వ్యక్తులకు యూపీఐ ద్వారా డబ్బు పంపే సమయంలో ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం ఉండదని పేర్కొంది. దీంతో యూపీఐ సాధారణ వినియోగంపై ఛార్జీలు విధిస్తారన్న ప్రచారానికి కేంద్రం తెరదించింది. ఒకవేళ భవిష్యత్తులో వ్యాపారులపై ఎండీఆర్ అమలు చేసినా, అది ఆకస్మికంగా భారీ భారం మోపే విధంగా ఉండదని కేంద్రం స్పష్టం చేసింది. డెబిట్, క్రెడిట్ కార్డు లావాదేవీలపై ప్రస్తుతం ఉండే ఛార్జీలతో పోలిస్తే యూపీఐ ఎండీఆర్ చాలా తక్కువగా ఉండేలా చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపింది. చిన్న వ్యాపారులు, రిటైలర్లపై ప్రభావాన్ని తగ్గించేలా విధానం రూపొందించనున్నట్లు పేర్కొంది. యూపీఐ వ్యవస్థ రోజురోజుకూ విస్తరిస్తున్న నేపథ్యంలో దాని మౌలిక సదుపాయాలు, సాంకేతిక సామర్థ్యాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కేంద్రం తెలిపింది. సైబర్ మోసాలను అరికట్టడం, డిజిటల్ చెల్లింపుల భద్రతను పెంచడం, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సాంకేతిక వ్యవస్థను అభివృద్ధి చేయడం వంటి అంశాల కోసమే పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్-2007లో ప్రతిపాదిత సవరణలు చేస్తున్నట్లు వివరించింది. యూపీఐ వినియోగం దేశంలో ఏ స్థాయిలో పెరిగిందో జులై గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2026 జులైలో యూపీఐ ద్వారా ఏకంగా రూ. 29.9 లక్షల కోట్ల విలువైన 2,366 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయి. ఇంత భారీ స్థాయిలో లావాదేవీలు జరుగుతున్న నేపథ్యంలో వ్యవస్థ నిర్వహణ, సాంకేతిక అభివృద్ధి, సైబర్ భద్రత కోసం నిరంతర పెట్టుబడులు అవసరమని అధికారులు చెబుతున్నారు. ప్రతిపాదిత బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందిన అనంతరం ఎండీఆర్ అమలుకు సంబంధించిన విధివిధానాలపై నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) నేతృత్వంలోని కమిటీ తుది నిర్ణయం తీసుకోనుంది.

## రామకృష్ణ కళాశాలలో అంబరాన్నంటిన బోనాల సంబరాలు



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 08(ప్రజా కలం):

స్థానిక రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని బోనాల సంబరాలను శనివారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బిజ్జారపు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో విశిష్టమైనవని కొనియాడారు. విద్యార్థినులకు ఆషాడ మాస బోనాల పండుగ చారిత్రక నేపథ్యాన్ని, వాటి విశిష్టతను వివరించారు. అనంతరం కళాశాల విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు సాంప్రదాయ దుస్తుల్లో బోనాలను శిరస్సున ధరించి కళాశాల ప్రాంగణం నుండి త్రిశక్తి మాత ఆలయం వరకు మంగళవాయిద్యాల నడుమ కోలాహలంగా ఊరేగింపుగా వెళ్లారు. అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్ గాడిపెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, అధ్యాపక బృందం, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కల్వాల సత్యవతి కుటుంబ సభ్యులను పరామర్శించిన జీవన్ రెడ్డి



ఎండపల్లి, ఆగస్టు 08 : ( ప్రజా కలం ప్రతినిధి ) ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామం లో భారాస పార్టీ నాయకులు కల్వాల గంగాధర్ రావు తల్లి కల్వాల సత్యవతి (94) గత వారం రోజులు క్రితం మరణించగా వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామ ర్శించారు వారితో పాటు ఎండపల్లి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్, ఏలేటి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి, గుండాటి జితేందర్ రెడ్డి, ఎండి రియాజ్, మహిపాల్ రెడ్డి, చుక్క శంకర్ రావు, పడిదం నారాయణ, జల్లెల్ల కనకయ్య, పొన్నం తిరుపతి, గొల్లపల్లి రాజు, భూసారపు రమేష్, మల్లేశం, నవీన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో బోనాల వేడుకలు



ధర్మారం, ఆగస్టు 08 : ( ప్రజా కలం ప్రతినిధి ) ధర్మారం మండల కేంద్రం లో గల తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాల లో ఆషాడ మాస సందర్భంగా బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ ఈరవేణి రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో బోనాల పండుగకి విశిష్ట స్థానం ఉందని ఆషాడ మాసం వర్షాలతో ప్రారంభం అవుతుంది కనుక వర్షా కాలం లో వచ్చు కొన్ని రకాల అంటువ్యాధులు మన దరి చేరకుంట పసుపు, కుంకుమ, వేపాకులు, బెల్లం అన్నం ఇలా ఆయుర్వేద పరంగా కూడా మనకు మంచి చేసే పదార్థాల ఉపయోగం తో పాటు, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా విద్యార్థుల అందరికీ తెలంగాణ సంస్కృతి అర్థమయ్యే విధంగా ఇంటి దగ్గర నుండి తీసుకువచ్చిన పసుపు, కుంకుమ, వేపాకులు మరియు బెల్లం పాలతో తో తయారు చేసినటువంటి అన్నం బోనం ని పాఠశాల లో ఏర్పాటుచేసిన అమ్మ వారి విగ్రహం వద్ద సమ ర్పించి మొక్కులు తీర్చు కోవడం జరిగింది. విద్యా ర్థులు వేసిన పోతురాజుల వేషాలు అందరినీ ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపల్ రాజ్ కుమార్ ఈరవేణి, ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి మారుతి షోరూంలో నూతన బ్రీజా టర్బో ఇంజిన్ కారు ప్రారంభం



మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 08 (ప్రజా కలం ): స్థానిక మారుతినగర్ లోని మారుతి సుజుకి కార్ షోరూంలో నూతన మారుతి బ్రీజా టర్బో ఇంజిన్ 1000సిసి కారును శనివారం ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి జువ్వాడి నర్సింగరావు, మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి షోరూం యాజమాన్యంతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఈ నూతన మోడల్ కారును మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో, శక్తివంతమైన టర్బో ఇంజిన్‌తో రూపుదిద్దుకున్న ఈ నూతన మోడల్ కారు వినియోగదారులను ఎంతగానో ఆకట్టుకుంటుందని, మార్కెట్లో మంచి విజయం సాధిస్తుందని ఆకాంక్షించారు. మెట్‌పల్లి పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో మెరుగైన సేవలందిస్తున్న షోరూం యాజమాన్యాన్ని ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి, కోరుట్ల పట్టణాల మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ హోదాల్లోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, షోరూం నిర్వాహకులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చేయూత పింఛన్లు మంజూరు చేయాలి

### - బీడీ కార్మికులతో బీజేపీ మహా ధర్నా



మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 8(ప్రజాకలం) ఇటీవల విడుదల చేసిన చేయూత పింఛన్లలో బీడీ కార్మికులు, అర్హులైన వృద్ధులకు పింఛన్లు మంజూరు చేయకపోవడాన్ని నిరసిస్తూ బీజేపీ మెట్‌పల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో బీడీ కార్మికులతో కలిసి మహా ధర్నా నిర్వహించారు. పట్టణ బీజేపీ అధ్యక్షుడు దొనికెల నవీన్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ చౌరస్తా వద్ద చేపట్టిన ఈ నిరసనలో బీజేపీ మహిళా కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, బీడీ కార్మికులు పాల్గొన్నారు. బీడీలు చుడుతూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు దొనికెల నవీన్ మాట్లాడుతూ మెట్‌పల్లి పట్టణం, పరిసర ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో బీడీ కార్మికులు ఉన్నారని, ఎన్నో సంవత్సరాలుగా బీడీలు చుడుతూ జీవనం సాగిస్తున్న పేద కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆధారపడి ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా వృద్ధులు కూడా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో బీడీ కార్మికులకు పింఛన్లు ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు వారికి పింఛన్లు మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు. బీడీ కార్మికుల నుంచి పింఛన్ల కోసం దరఖాస్తులు స్వీకరించి, అనంతరం వాటిని రద్దు చేయడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీడీ కార్మికులు, అర్హులైన వృద్ధుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారికి చేయూత పింఛన్లు మంజూరు అయ్యేలా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని బీజేపీ మెట్‌పల్లి పట్టణ శాఖ డిమాండ్ చేసింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా చర్యలు తీసుకుని పేదలు, వృద్ధులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శులు జంగుల అనిల్ గౌడ్, కలికోట శ్రీకాంత్, బత్తుల జగదీష్, నూనె క్రాంతి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బొడ్ల ఆనంద్, కౌన్సిలర్లు దొనికెల శిరీష, నవీన్, కోయల్కర్ స్రవంతి, లింగేశ్వర్, బొడ్ల వసుధ, నాగేష్, కుడుకారపు దివ్య, కిషోర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు మిట్టపల్లి కృష్ణమూర్తి, పట్టణ ఐటీ సెల్ కన్వీనర్ పాస్‌కంటి శ్రీనివాస్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు సంకు ప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షులు కలాలి రాజిరెడ్డి, కొయ్యల లక్ష్మణ్, లోలపు అనిల్, భోగ దత్తు, గుంటుక తల్లోజి భాస్కర్, హనుమన్లు, తిరుసుల అర్జున్, బొమ్మన రామస్వామి, పారిపెల్లి గంగాధర్, నరేష్, రజిని, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శులు భీమనాతి విజయ్, గుండవేని శేఖర్, నవీన్, గణేశ్, బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల కోసం అలిమ్కో శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 8 (ప్రజాకలం) జగిత్యాల జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అలిమ్కో సహకారంతో దివ్యాంగులకు అవసరమైన సహాయక ఉపకరణాల గుర్తింపు, అంచనా కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా అధికారులు తెలిపారు. ఈ శిబిరాల్లో దివ్యాంగుల అవసరాలను అంచనా వేసి, అర్హత కలిగిన వారికి బ్యాటరీతో నడిచే మూడు చక్రాల వాహనాలు, కృత్రిమ అవయవాలు, చేతి కర్రలు, వినికిడి పరికరాలు తదితర సహాయక ఉపకరణాలు అందించేందుకు చర్యలు తీసుకోనున్నారు. జగిత్యాల నియోజకవర్గంకు సంబంధించి ఈ నెల 12వ తేదీన దేవిశ్రీ గార్డెన్ లో నిర్వహించనున్నారు. జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన దివ్యాంగులు మాత్రమే హాజరు కావాలని, కోరుట్ల నియోజకవర్గం: ఈ నెల 13వ న సి ఎమ్ ఎస్ గార్డెన్ లో శిబిరం నిర్వహించనున్నారు. కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన దివ్యాంగులు మాత్రమే హాజరు కావాలన్నారు. దివ్యాంగులు శిబిరానికి హాజరయ్యే సమయంలో ఆధార్ కార్డు, కార్డు, నమోదు వివరాలు, రేషన్ కార్డు, దివ్యాంగుల ధ్రువీకరణ పత్రం తదితర సంబంధిత గుర్తింపు, అర్హత పత్రాలను సాధ్యమైనంత వరకు వెంట తీసుకురావాలని అధికారులు సూచించారు. సంబంధిత నియోజకవర్గాల దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత తేదీ, వేదిక వద్ద హాజరై తమకు అవసరమైన సహాయక ఉపకరణాల కోసం అంచనా చేయించుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి కోరారు.

## దళిత మహిళపై అత్యాచార యత్నం నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి

### ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాయితి శంకర్ డిమాండ్



జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 08 (ప్రజా కలం)

గొల్లపెల్లి మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన వివాహిత దళిత మహిళపై ఈ నెల 3న అత్యాచార యత్నానికి పాల్పడిన రంగు చందు అనే నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాయితి శంకర్ డిమాండ్ చేశారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహశీల్ చౌరస్తా వద్ద బాధిత కుటుంబ సభ్యులు, ఎస్సీ సంఘాల నాయకులతో కలిసి ఆయన నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాయితి శంకర్ మాట్లాడుతూ సమాజంలో నేటికీ దళితులపై రకరకాల వివక్ష కొనసాగుతూనే ఉందని, దీనిని అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి ఘంతుకాలు పునరావృతమవుతున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా పోలీసులు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, బాధితురాలి కుటుంబానికి తగిన రక్షణ కల్పించాలని కోరారు. నిందితుడిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, బాధితురాలికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మెట్టు దాస్, వివిధ ప్రజాసంఘాల నాయకులు బెజ్జంకి సతీష్, శేఖర్, సందేశ్, పంగ రాజు కుమార్, కంటే భూపతి, కల్లూరి మనోహర్, కొత్తూరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆయిల్‌పామ్ సాగుతో దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం

### - మండలం ఉద్యాన అధికారి బోడుకల రాము

పెద్దపల్లి,ఆగస్టు 08:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

ఆయిల్‌పామ్ పంట రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుందని మండల ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల విస్తరణ అధికారి బోడుకల రాము పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ శివారులోని పుప్పాల విక్రమ సింహా రావుకు చెందిన 6 ఎకరాల తోటలో మండల ఉద్యాన,పట్టు పరిశ్రమల విస్తరణ అధికారి బోడుకల రాము పామాయిల్ మొక్కలు నాటి ఆయిల్‌పామ్ సాగును మరింత ముందుకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా నిర్వహించిన రైతు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయిల్‌పామ్ దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే లాభదాయకమైన పంట అని,రైతులు ప్రభుత్వ రాయితీలను,కంపెనీల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని సాగు విస్తీర్ణాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో సాగులో ఉన్న తోటలను పరిశీలించి రైతుల కృషిని అభినందించిన ఆయన,తోటల నిర్వహణ, దిగుబడుల పెంపు,ఎరువుల యాజమాన్యం,నీటి యాజమాన్యం, తెగుళ్లు,పోషకాహార లోపాల నివారణపై విలువైన సాంకేతిక సూచనలు అందించారు. మండలంలో ఈ పంట విజయవంతంగా సాగవుతుండటంతో రైతులు ఈ సాగు వైపు విశేషంగా ఆకర్షితులవుతున్నారని,2026-27 సంవత్సరానికి ఇప్పటికే 107 ఎకరాల్లో మొక్కలు నాటగా,అదనంగా మరో 40 ఎకరాల్లో కొత్త తోటల ఏర్పాటుకు రైతులు ముందుకు రావడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిగ్నెట్ కంపెనీ డిసిఓ మనోహర్,అజయ్,ఆయిల్‌పామ్ రైతులు పాల్గొన్నారు.

## టీజీఎఫ్ఎస్ఎల్ ఉద్యోగానికి ఎంపికైన హరీష్‌కు సన్మానం

గొల్లపల్లి ఆగస్టు 09 ప్రజాకలం ప్రతినిధి

తెలంగాణ పోలీసు శాఖ నేర పరిశోధన విభాగం ఫోరెన్సిక్ ల్యాబ్ లో (టీజీఎఫ్ఎస్ఎల్)లో ఉద్యోగానికి ఎంపికైన మండలం కేంద్రానికి చెందిన డా. చెవులమద్ది హరీష్‌ను పద్మశాలి యువజన సంఘం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యువజన అధ్యక్షులు అంకం రవి మాట్లాడుతూ నేటి యువత డా. హరీష్‌ను స్ఫూర్తిగా తీసుకుని చదువులో రాణించాలని, నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించే వరకు పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, హరీష్ సాధించిన విజయం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం యూత్ ప్రధాన కార్యదర్శి అంకం సతీష్, ఉపాధ్యక్షులు ఎనగందుల సాయికృష్ణ,పట్టణ సంఘం ప్రధాన కార్యదర్శి చౌటపెల్లి తిరుపతి , సహాయ కార్యదర్శి చౌటపల్లి రఘునందం, చౌటపెల్లి తిరుపతి, ఎల్లె రాజు, యూత్ సభ్యులు అంకం గణేష్, అంకం రాజు, అంకం అరుణ్, చౌటపెల్లి రమేష్, ఆడెపు సంజీవ్, అడ్వకేట్ చిర్ర దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ కు హాజరైన జిల్లా కలెక్టర్







జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 8 (ప్రజాకలం) హైదరాబాద్ లోని డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ సెక్రటేరియట్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలకు సంబంధించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌ను శనివారం ఐదుగురు మంత్రులు నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాల పరిధిలోని వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించినట్లు సమాచారం. ఈ కాన్ఫరెన్స్‌కు జగిత్యాల జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ హాజరయ్యారు. ఆయనతో పాటు జిల్లాకు చెందిన సంబంధిత అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతికి సంబంధించిన అంశాలను అధికారులు సమావేశంలో వివరించారు.

## గ్రామ పంచాయతీకి వైకుంఠ రథాన్ని బహుకరించిన మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి



గొల్లపల్లి ఆగస్టు 09 ప్రజాకలం ప్రతినిధి గొల్లపల్లి మండలం కేంద్రంలోని స్థానికి గ్రామ పంచాయతీకి చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి అతని సోదరులు వైకుంఠ రథాన్ని శనివారం గ్రామపంచాయతీకి బహుకరించగా గ్రామ సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి వైకుంఠ రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చనిపోయిన వ్యక్తులను వైకుంఠధామాలు వరకు తీసుకెళ్లడానికి సుమారుగా రెండు కిలోమీటర్లకు పైగా దూరం ఉంటుందని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఇతర ప్రాంతాల నుంచి వైకుంఠ రథం తెప్పించడానికి మూడు నుంచి ఐదు వేల వరకు ఖర్చు అయ్యేదని అన్నారు. మండల కేంద్రానికి చెందిన మాజీ రెడ్డి సంఘం అధ్యక్షులు పీసు తిరుపతిరెడ్డి చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి , రిటైర్డ్ ఎస్పి రాజా రవీందర్ రెడ్డి, రమేష్ రెడ్డిలకు మండల కేంద్రానికి వైకుంఠ రథం అవసరాన్ని వారి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన మాజీ ఎంపీ వారి తల్లిదండ్రులు అయిన స్వర్గీయ గడ్డం చంద్రకళ ,రాజారెడ్డి ల జ్ఞాపకార్థంగా మూడు లక్షల రూపాయల స్వంత ఖర్చులతో తయారు చేయించిన వైకుంఠ రథాన్ని గ్రామ పంచాయతీకి ప్రజల అవసరాల కోసం అందించారు. చనిపోయిన వారి పార్థివదేహాల అంతిమయాత్రను వైకుంఠ దామం వరకు చేర్చడానికి ఈ వైకుంఠ రథం గొల్లపల్లికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుచ్చిరెడ్డి, కుల సంఘాల నాయకులు ముస్కు లింగారెడ్డి, భూమయ్య ,రమేష్, వెంకటరమణ ,లింగారెడ్డి, సంపత్ ,సత్యనారాయణ, కొమురయ్య, రత్నం వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లిలో ఉచిత వైద్య శిబిరం సక్సెస్

### దాదాపు 1,000 మందికి వైద్య పరీక్షలు



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 8 (ప్రజాకలం): నార్త్ అమెరికన్ పద్మశాలి అసోసియేషన్, మెడికోవర్ హాస్పిటల్ సౌజన్యంతో మాజీ సర్పంచ్, కార్యక్రమ ఆర్గనైజర్ సాంబార్ ప్రభాకర్ ఆధ్వర్యంలో మెట్‌పల్లి పట్టణంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. శనివారం ఉదయం నిర్వహించిన ఈ శిబిరానికి పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ అన్నారపు నితిన్ పర్యవేక్షణలో వైద్య పరీక్షలు నిర్వహించారు. దాదాపు 1,000 మంది ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారని కార్యక్రమ ఆర్గనైజర్ సాంబార్ ప్రభాకర్‌తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం సంతోషంగా ఉందని, శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని తెలిపారు. వైద్యులు, సిబ్బంది అందించిన సేవలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గుంటుక విష్ణు, బీమనాథ్ సత్యనారాయణ, జోగ జగదీశ్వర్, గజం రవి, జోగా రాజా గంగారాం, లయన్స్ క్లబ్ అధ్యక్షులు రుద్ర ప్రసాద్, గాజంగి సుదర్శన్, పోతు సత్యనారాయణ, జిల్లా వెంకటేశ్వర్లు, గుంటుక సదాశివ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా కలం
ఆదివారం, ఆగస్టు 9, 2026

# ఎక్కడ చూసినా జెన్‌జీ, జెన్ ఆల్ఫా గురించి మాటలే

ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు ఎక్కడ చూసినా జెన్‌జీ, జెన్ ఆల్ఫా గురించి మాటలే. 25 ఏళ్ల లోపు వయసున్న తరం దేశ భవిష్యత్తును నిర్ణయించేవారు అనే అవగాహన పెరిగింది. దీంతో ఆర్ఎస్ఎస్(రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్) కూడా జెన్‌జీ కోసం పాకులాడుతుందన్న వార్తలు వస్తున్నాయి. అందుకే యువత వైపు దృష్టి పెట్టిందని చర్చలు జరుగుతున్నాయి. ముంబైలోని నీతా ముకేష్ అంబానీ కల్చరల్ సెంటర్‌లో జరుగుతున్న ఒక యువ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పాల్గొనడం ఈ చర్చను మరింత పెంచింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది ఐఐఎంయూఎన్ (ఇండియాస్ ఇంటర్నేషనల్ మూవ్‌మెంట్ టు యునైట్ నేషన్స్). రిషభ్ షా స్థాపించిన ఈ సంస్థ 15 ఏళ్లుగా యువతలో నాయకత్వం, భారతీయ దృక్పథం, ప్రపంచ సమస్యలపై చర్చలు ప్రోత్సహిస్తోంది. ప్రతీ సంవత్సరం యూత్ కార్యక్రమాలు నిర్వహించే ఈ సంస్థ ఈసారి 100కు పైగా ప్రధాన పట్టణాల నుంచి 15 నుంచి 19 ఏళ్ల వయసున్న వేలాది మంది విద్యార్థులను ఎంపిక చేసింది. నాలుగు రోజుల కార్యక్రమంలో వసతి సౌకర్యాలతో శిక్షణ, చర్చలు జరుగుతాయి. చివరి రోజు మోహన్ భగవత్ జెన్‌జీపై ప్రసంగించి, సంభాషణ జరపడం ప్రత్యేకం. భారత్ భవిష్యత్‌గా పిలిచే యువత నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా నిరుద్యోగం, విద్యారంగంలో విపరీతమైన ఖర్చులు, ప్రభుత్వ సంస్థలపై నమ్మకం తగ్గడం వంటి అంశాలు యువతను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో యువత సమస్యలను జాతీయ స్థాయిలో చర్చకు తీసుకురావడానికి కాక్రోచ్ జనతా పార్టీ ఒక భారీ కార్యాచరణ చేపట్టింది. క్యాబోల్తీ పబ్లిక్‌పేరుతో దేశవ్యాప్త ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్టు ఆ సంస్థ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ప్రకటించారు. ఛత్రపతి శంభాజీనగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీజేపీ తన భవిష్యత్ ప్రణాళికలను, జాతీయ కార్యవర్గాన్ని వెల్లడించింది. కేవలం సోషల్ మీడియాకే పరిమితం కాకుండా, ప్రత్యక్షంగా క్షేత్ర స్థాయిలో యువతతో మమేకమవ్వడమే ఈ ప్రచార ముఖ్య ఉద్దేశమని సంస్థ స్పష్టం చేసింది. దేశ జనాభాలో 65 శాతం మంది 35 ఏళ్లలోపు వారే ఉన్నప్పటికీ, రాజకీయ పార్టీలు, పార్లమెంటు వారి సమస్యలను పట్టించుకోవడం లేదని అభిజీత్ దీప్కే ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఈ ప్రచారం నాలుగు అంశాంపై దృష్టి పెట్టింది. దేశంలో విద్యావంతులైన యువతకు ఉద్యోగాలు లభించకపోవడం అతి పెద్ద సమస్యగా మారింది. పాఠశాలలు, కళాశాలలు, కోచింగ్ సెంటర్‌లలో ఫీజులు ఆకాశాన్ని తాకుతున్నాయి. విద్య అనేది ప్రాథమిక హక్కు అయినప్పటికీ, అది నేడు ఒక వ్యాపారంగా మారి విద్యార్థులపై అప్పుల భారాన్ని మోపుతోందని సీజేపీ ఆరోపించింది. న్యాయవ్యవస్థలో సామాన్యులకు జరుగుతున్న జాప్యం, మీడియా సంస్థలు ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజల గొంతుకను వినిపించకపోవడం వంటి అంశాలపై ప్రజల్లో నమ్మకం తగ్గుతోందని దీప్కే పేర్కొన్నారు. పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన, ఈ20 ఇంధన విధానం, దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందుల గురించి యువతకు అవగాహన కల్పించడం. వచ్చే నెల నుంచి క్యా బోల్తీ పబ్లిక్ ప్రచారం దేశవ్యాప్తంగా ప్రారంభంకానుంది. సీజేపీ బృందం దేశంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి యువతతో నేరుగా సంభాషిస్తుంది. వారి ఫిర్యాదులు, అంచనాలు, వారు ఎలాంటి రాజకీయాన్ని కోరుకుంటున్నారు అనే విషయాలను తెలుసుకోవడానికి ఈ పర్యటనలు దోహదపడతాయి. ఈ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడానికి ఒక భారీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. ప్రత్యేకమైన క్యూఆర్ కోడ్ ద్వారా ఎవరైనా ఉచితంగా సీజేపీలో సభ్యులుగా చేరవచ్చు. అయితే సభ్యత్వం పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే నమ్మవద్దని, ఇది పూర్తిగా ఉచితమని సీజేపీ స్పష్టం చేసింది. ఈ ఉద్యమాన్ని సమర్థవంతంగా నడిపించడానికి13 మంది సభ్యులతో కూడిన తొలి జాతీయ కార్యవర్గాన్ని సీజేపీ ప్రకటించింది. జాతీయ కన్వీనర్‌గా అభిజీత్ దీప్కే, కో- కన్వీనర్లుగా అశుతోష్ రాంకా, సౌరవ్ దాస్ ను నియమించారు. ఈ బృందం గతంలో జంతర్ మంతర్ వద్ద జరిగిన విద్యార్థుల నిరసనల్లో కీలక పాత్ర పోషించింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంలో ఈ నిరసనలే మలుపుగా మారాయని దీప్కే గుర్తు చేశారు. భవిష్యత్‌లో కూడా ప్రజల గొంతుకను వినిపిస్తూ పాలకులను నిలదీస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సీజేపీ తనను తాను ఒక రాజకీయ పార్టీగా పిలుచుకున్నప్పటికీ, అది ఎన్నికల బరిలోకి దిగే ఉద్దేశం లేదని స్పష్టం చేసింది. ఇది కేవలం ఒక పబ్లిక్ ప్రెజర్ గ్రూప్‌గా మాత్రమే కొనసాగనుంది. దేశానికి మరో రాజకీయ పార్టీ కంటే నిరంతరం ప్రజల తరఫున పోరాడే ఒక ప్రజా ఉద్యమం అవసరమని అభిజీత్ దీప్కే అభిప్రాయపడ్డారు. " మనం ఎవరికి వ్యతిరేకంగా పోరాడుతున్నామో, కాలక్రమేణా మనం కూడా అలాగే మారిపోకుండా ఉండటమే మన ముందు ఉన్న అతి పెద్ద సవాల్" అని దీప్కే తన సహచరులకు హితబోధ చేశారు. మరో వైపు జెన్-జీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచంలోనే అతిపెద్ద యువజన సదస్సులో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అధ్యక్షుడు మోహన్ భగవత్ పాల్గొన్నారు. 'భారతీయ విధానంలో ప్రపంచాన్ని ఏకం చేయడంలో యువత పాత్ర' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. జెన్-జీ మనవాళ్లేనని, వారు నిరసనలు చేస్తుంటే స్పందించి పరిష్కరించాలని అన్నారు. ఆందోళనలు చేసినంత మాత్రాన వారు దేశద్రోహులు కాదని, మన భవితని భగవత్ ఉద్ఘాటించారు. "ఒకవేళ జెన్- జీ ఆందోళన చేస్తే వారు ఖచ్చితంగా దేశ ద్రోహులు కాదు.. వాళ్లు మన వాళ్లే.. దేశానికి భవిత" అని ఆర్ఎస్ఎస్ చీఫ్ పేర్కొన్నారు. అయితే, యువత ఆందోళనలు చేయొద్దని తాను చెప్పడం లేదని, ప్రజాస్వామ్యంలో నిరసనలు వ్యక్తం చేయడానికి నిర్దిష్టమైన మార్గాలు ఉంటాయని ఆయన తెలిపారు. "ప్రస్తుత తరంతో పోల్చితే జెన్- జీ, జెన్- అల్ఫా అత్యంత నిజాయితీ ఉన్నవారిని భావిస్తున్నాను.. దేశభక్తి, సేవాభావాలకు సంబంధించిన పిలుపులకు వారు ఎంతో హృదయపూర్వకంగా స్పందిస్తారు" అని చెప్పారు. "నన్ను గుడ్డిగా నమ్మమంటే.. నేను జెన్ జీను నమ్ముతాను" అని వారికి తన మద్దతును ప్రకటిస్తూ భగవత్ అన్నారు.

# చేయూత పింఛన్లకు అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

## - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి

ఎండపల్లి, ఆగస్టు 08 : ( ప్రజా కలం ప్రతినిధి )

ఆగస్టు 15 నుండి నూతన పింఛన్ల మంజూరుకు ప్రభు త్వం నుండి ఆదేశాలు వచ్చాయన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లో భాగంగా చేయూత పెన్షన్ల దరఖాస్తు ప్రక్రియను నేటి నుంచి ప్రారంభించింది. దీనిని అర్హులందరూ సద్విని యోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ సంద ర్భంగా మద్దుల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామం లోని, అర్హులైన దరఖాస్తు దారులు ఒంటరి మహిళలు వితంతువులు, గీత, చేనేత కార్మికులు, ఫైలేరియా ( బోదకాలు ), డయాలసిస్ బాధితులు, దివ్యాంగుల కేటగిరీలో, తలసీమియా, సికిల్ సెల్, హిమోఫిలియా, బాధితులందరూ దరఖాస్తు చేసుకోవచ్చని వారు తెలి పారు. దరఖాస్తు ఫారాన్ని నింపి సంబంధిత గ్రామం లోని గ్రామ కార్యదర్శికి, లేదా ఎంపీడీవో కార్యా లయం లో గాని పోవచ్చని మద్దుల గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. దరఖాస్తు దారులు ఎవరు ఆందోళన



చెందనవసరం లేదని ఇది నిరంతర ప్రక్రియ అని తుది గడువు అంటూ ఏమీ లేదని ఇదివరకే దరఖాస్తు చేసుకున్న వారు కొత్తగా దరఖాస్తు చేసుకోనవసరం లేదని కానీ వారి దరఖాస్తు లు సరిగా ఉన్నాయో లేదో తెలుసుకోగలరని మద్దుల గోపాల్ రెడ్డి అర్హులైన నూతన పింఛన్ దారులకు విజ్ఞప్తి చేశారు.

# కష్టకాలంలో కుటుంబాలకు అండగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే.. అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తలకు భరోసా



ఐనవోలు, ఆగస్టు 8:- (ప్రజా కలం ప్రతినిధి)

కష్టకాలంలో పార్టీ కార్యకర్తలు, ప్రజలకు అండగా ఉంటానని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. ఐనవోలు మండల కేంద్రం, పున్నేలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన పలువురు కుటుంబాలను ఆయన పరామర్శించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు నకరకంటి మోహన్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బాధిత కుటుంబాల నివాసాలకు వెళ్లారు. అవునూరి ఒదమ్మ, కొండేటి కోవూరుమల్లమ్మ, పున్నేలు గ్రామానికి చెందిన గుడికందుల లక్ష్మీకాంత, గండి సదానందం ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. క్లిష్ట సమయంలో కుటుంబాలకు అండగా ఉంటామని, ఎలాంటి అవసరం వచ్చినా తనను సంప్రదించాలని భరోసా కల్పించారు.

**అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తలకు పరామర్శ**

అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న పార్టీ కార్యకర్తల నివాసాలకు వెళ్లిన ఎమ్మెల్యే నాగరాజు వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్‌రావు, జేబీఎం జిల్లా అధ్యక్షులు జన్నపురెడ్డి రుగ్వేద్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పొలపెల్లి బుచ్చిరెడ్డి, జిల్లా కార్యదర్శి ఎలిశా, మండల అధ్యక్షులు నకరకంటి మోహన్‌గౌడ్, ఐనవోలు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు శంకర్‌రెడ్డి, దేవస్థాన చైర్మన్ ప్రభాకర్‌గౌడ్, ఉప సర్పంచ్ భాస్కర్, సీనియర్ నాయకులు మధుగౌడ్, తిరుపతిరెడ్డి, రవి, సునీల్, సుధీర్, రాకేష్‌రెడ్డి, సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 4వ బెటాలియన్‌ను సందర్శించిన డీజీపీ సి.వి.ఆనంద్

హనుమకొండ ఆగస్టు 8 ప్రజా కలం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర డీజీపీ శ్రీ సి.వి. ఆనంద్ గారు 4వ బెటాలియన్‌ను సందర్శించారు. బెటాలియన్‌కు చేరుకున్న డీజీపీ కి కమాండెంట్ డి. శివ ప్రసాద్ రెడ్డి పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం బెటాలియన్ పోలీసు సిబ్బంది డీజీపీ కి గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంకి బెటాలియన్స్ అడిషనల్ డీజీపీ సంజయ్ కుమార్ జైన్ హాజరైయ్యారు. డీజీపీ సి.వి. ఆనంద్ బెటాలియన్ పోలీసు అధికారులతో ముఖాముఖిగా సమావేశమై వారి విధులు, సంక్షేమం మరియు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అంకిత భావంతో, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. డీజీపీ బెటాలియన్ ఆవరణలో మొక్కను నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. బెటాలియన్ ప్రాంగణంలో మరిన్ని మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా డీజీపి బెటాలియన్‌లోని ఎస్డిఆర్ఎఫ్ (స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) సిబ్బంది ఏర్పాటు చేసిన పరికరాల ప్రదర్శనను తిలకించారు. వరదలు, ప్రమాదాలు, నీట మునకలు, ప్రకృతి విపత్తుల సమయంలో ఉపయోగించే రెస్క్యూ పరికరాలు, సాంకేతిక సామగ్రి పనితీరును ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది డీజీపీ గారికి వివరించారు. విపత్తు పరిస్థితుల్లో బాధితులను సురక్షితంగా రక్షించేందుకు ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది అనుసరించే విధానాలు, సమన్వయం, రక్షణ పరికరాల వినియోగాన్ని ఆయన పరిశీలించారు. ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది చూపిన నైపుణ్యాన్ని డీజీపీ అభినందిం చారు. బెటాలియన్ పోలీసింగ్‌ను మరింత పటిష్టం చేసేందుకు నిరంతర శిక్షణ, వృత్తి నైపుణ్యం, సాంకేతిక పరి జ్ఞానం మరియు సమన్వయాన్ని పెంపొందించుకోవాలని డీజీపీ సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేలా సిబ్బంది ఎల్లప్పుడూ సన్నద్ధంగా ఉండాలని, ముఖ్యంగా విపత్తు నిర్వహణలో ఎస్డిఆర్ఎఫ్ సామర్థ్యాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. బెటాలియన్ ఆడిటోరియంలో సమావేశమైనారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, "ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా ప్రతి పోలీసు సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, శిక్షణ మరియు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుని బెటాలియన్ పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్స్ బాలయ్య, వీరన్న, రాజేందర్ ఆర్ఐలు కార్తీక్, విజయ్, రవి, పురషోత్తం రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, కృష్ణ పోలీసు అధికారులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# బీజేపీ పార్టీ ఎటపాక మండలం నూతన యువ మేర్చా ను ఘనంగా సన్మానించిన బిజెపి మండలం, గుండువారి గూడెం నాయకులు

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక, ఆగస్టు 08 యువమోర్చా ఎటపాక మండల అధ్యక్షులుగా నియమితులైన మాలోత్ సాయికుమార్ ని సన్మానించి అభినందనలు తెలిపిన గుండువారి గూడెం బిజెపి కార్యకర్తలు. ఈ సందర్భంగా ఎటపాక మండలం గుండువారి గూడెం గ్రామానికి చెందిన మాలోత్ సాయి కుమార్ కి భారతీయ జనతా యువమోర్చా ఎటపాక మండల అధ్యక్షులుగా జిల్లా అధ్యక్షులు ఈక బుల్లి కొండల దొర, మరియు రాష్ట్ర కార్యదర్శి ఈ స్వప్న కుమారి గ్రామస్తులు సమక్షంలో ప్రకటన చేయడం జరిగింది. మాలోత్ సాయికుమార్ ని మండల అధ్యక్షులుగా ప్రకటించినందుకు గుండు వారి గూడెం లో ఉన్న బిజెపి కార్యకర్తలు సమక్షంలో వారిని శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి ఎటపాక మండల అధ్యక్షులు నల్లజాల శ్యాం ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ నాకు యువమోర్చా మండల అధ్యక్షులుగా అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు ఈక బల్లికొండలు దొర కి బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఈ స్వప్న కుమారి కి ఎటపాక మండల అధ్యక్షులు నలజాల శ్యాం ప్రసాద్ కి యువ మోర్చా జిల్లా నాయకులు మూడే సతీష్ కుమార్ కి మండలంలో ఉన్న సీనియర్ నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. నాకు ఇచ్చిన అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పార్టీలో కార్యకర్తలు పెంచడానికి అహర్నిశల శ్రమించి పనిచేస్తానని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లావుడ్య రవీందర్, మాలోత్ విజయ్, మాలోత్ రవి, బోడ రవి, జరుపుల నవీన్, బానోతు వీరన్న తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 08 (ప్రజకలం):

మెట్‌పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి మండలాలు, మెట్‌పల్లి పట్టణానికి చెందిన నిరుపేద బాధితులకు మొత్తం రూ. 25,08,200 విలువైన 52 సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. తెలంగాణ రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ముఖ్య అతిథులుగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి ప్రజలకు సీఎంఆర్ఎఫ్ నిధులు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మున్సిపల్ కౌన్సిలర్లు, మండలాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి పెద్ద చెరువు గండిని పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

## - ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆదేశాలతో పనుల పురోగతిపై పరిశీలన



మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 8 (ప్రజాకలం) పట్టణంలోని పెద్ద చెరువుకు ఇటీవల గండి పడటంతో పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు చెరువును సందర్శించి గండి పూడ్చే పనుల పురోగతిని పరిశీలించారు. ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పట్టణ నాయకులు పెద్ద చెరువును సందర్శించి, జరుగుతున్న పనుల తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువుకు గండి పడటానికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఎమ్మెల్యే సంజయ్ ఇటీవల చెరువును పరిశీలించిన సందర్భంగా పేర్కొని, గండిని తక్షణమే పూడ్చి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీనిపై స్పందించిన అధికారులు వారం రోజుల్లో పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు పనుల పురోగతిని పరిశీలించగా, సోమవారం నాటికి గండి పూడ్చే పనులను పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని బీఆర్ఎస్ నాయకులు అధికారులను కోరారు.

# దుబ్బవాడ అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన

మెట్ పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 8 (ప్రజాకలం) పట్టణంలోని దుబ్బవాడ 23వ వార్డు అంగన్వాడి కేంద్రంలో కౌన్సిలర్ స్రవంతి లింగేశ్వర్ ఆధ్వర్యంలో అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి, తల్లి దండ్రులకు శిశువుల ఆరోగ్యం, పోషకాహారంపై అవగాహన కల్పించారు. హెల్త్ సూపర్‌వైజర్ రమేశ్, ఏఎన్ఎం జ్యోత్స్న, ఆశ కార్యకర్త కవిత, అంగన్వాడీ టీచర్ ఇందిరా, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.



# షైన్ ఇన్స్టిట్యూషన్స్ లో బోనాల పండుగ

## - ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు

హనుమకొండ ఆగస్టు 8 ప్రజా కలం ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగను హనుమకొండ రాంనగర్‌లోని షైన్



హైస్కూల్‌లో అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు ఎత్తుకుని ఊరేగింపులో పాల్గొనగా, పోతరాజులు, అమ్మవారి వేషధారణలో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణం తో కళకళలాడింది. విద్యార్థుల ప్రదర్శనలుతల్లిదండ్రులు, ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రాంనగర్ షైన్ హై స్కూల్ నుండి భువనేశ్వరి మాత ఆలయం వరకు బోనాలు తలపై ఎత్తుకొని విద్యార్థులతో పాటు పాఠశాల ఆద్యపాకులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమం ద్వారా చిన్నారులకు తెలంగాణ సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రగతి రెడ్డి మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం బోనాలు, బతుకమ్మ, సంక్రాంతి, వినాయక చవితి వంటి అన్ని ప్రధాన పండుగలను ఘనంగా నిర్వహిస్తూ, వాటి చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తున్నామని తెలిపారు. పిల్లల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందించడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేషెంట్ బంధువుల నుంచి డబ్బులు అడగడం తప్పు కాదా?

## డెలివరీ కేసులో వసూళ్ల ఆరోపణలు.. స్వీపర్ స్థానచలనంపై వివాదం.

### డబ్బులు తీసుకోవద్దన్న ఆర్ఎంఓకు మద్దతుగా రోగుల బంధువులు - ఆస్పత్రి వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారిన వ్యవహారం

ఆగస్టు 8 ప్రజాకలం ప్రతినిధి:(వరంగల్ /వర్ధన్నపేట)

ప్రభుత్వ ఆస్పత్రికి వైద్యం కోసం వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు అండగా నిలవాల్సిన సిబ్బందే అదనపు డబ్బులు అడిగితే పరిస్థితి ఎలా ఉంటుంది? ముఖ్యంగా ప్రసవం వంటి సున్నితమైన సమయంలో పేషెంట్ బంధువుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు రావడం ఇప్పుడు వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలో చర్చనీయాంశంగా మారింది. డెలివరీ అయిన మహిళ కుటుంబ సభ్యుల నుంచి డబ్బులు తీసుకోవద్దని ఆర్ఎంఓ హెచ్చరించడంతో పాటు, విషయాన్ని ఆస్పత్రి సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

**డబ్బులు తీసుకోవద్దన్నందుకే చర్యలా?...** ఆపరేషన్ థియేటర్‌లో డెలివరీ అయిన మహిళ కుటుంబ సభ్యుల నుంచి డబ్బులు తీసుకుంటున్నారనే ఆరోపణలు ఆర్ఎంఓ దృష్టికి వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో పేషెంట్ బంధువుల నుంచి డబ్బులు వసూలు చేయొద్దని సంబంధిత సిబ్బందిని ఆర్ఎంఓ మందలించినట్లు ఆస్పత్రి వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అంతేకాకుండా ఈ విషయాన్ని ఆస్పత్రి సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై స్పందించిన ఉన్నతాధికారులు సంబంధిత స్వీపర్‌ను మరోచోటుకు స్థానచలనం చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ నిర్ణయంపై సదరు ఉద్యోగి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు ఆస్పత్రి వర్గాల్లో చర్చ జరుగుతోంది. "మా ఇష్టం.. మీకేం సంబంధం? నేను ఇక్కడే పనిచేస్తా.. లేదంటే పని చేయను" అంటూ ఆమె స్పందించినట్లు ప్రచారం జరుగుతోంది.

రోగుల పక్షాన నిలబడటమే తప్పా?

ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగుల్లో ఎక్కువమంది ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందినవారే. ప్రసవం కోసం ఆస్పత్రికి వచ్చిన కుటుంబాలు ఇప్పటికే వైద్య ఖర్చులు, ప్రయాణం, ఇతర అవసరాలతో ఇబ్బందులు పడుతుంటాయి. ఇలాంటి సమయంలో పేషెంట్ బంధువుల నుంచి అదనంగా డబ్బులు వసూలు చేయడం సరికాదని పలువురు రోగుల బంధువులు అభిప్రాయపడుతున్నారు.

ప్రభుత్వ వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఆస్పత్రుల్లో అనేక సౌకర్యాలు కల్పిస్తోంది. అలాంటప్పుడు సేవల పేరుతో అనధికారికంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు రావడం ఆస్పత్రి ప్రతిష్ఠకు భంగం కలిగించే అంశంగా మారుతోంది.

ఆర్ఎంఓపై అసంతృప్తి ఎందుకు?

పేషెంట్ బంధువుల నుంచి డబ్బులు తీసుకోవద్దని సూచించి, విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఆర్ఎంఓపై కొందరు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. దీంతో ఆస్పత్రిలో "రోగుల బంధువుల నుంచి డబ్బులు వసూలు చేయొద్దని చెప్పడం ఆర్ఎంఓ చేసిన తప్పా?" అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. రోగుల ప్రయోజనాలను కాపాడాల్సిన అధికారిపై విమర్శలు రావడం పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రిలో పనిచేసే ప్రతి ఒక్కరూ నిబంధనలకు లోబడి, రోగుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని రోగుల బంధువులు పేర్కొంటున్నారు.

ఆరోపణలపై విచారణ జరపాలి

డెలివరీ కేసులో డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలు నిజమా? కాదా? అనే విషయాన్ని ఆస్పత్రి ఉన్నతాధికారులు సమగ్రంగా విచారించాల్సిన అవసరం ఉందని రోగుల బంధువులు కోరుతున్నారు. ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత సిబ్బందిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, ఆరోపణల్లో వాస్తవం లేకపోతే అపోహలకు తెరదించాలని వారు సూచిస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులు పేదలకు భరోసాగా నిలవాల్సినవేనని, అక్కడ సేవలు అందించే సిబ్బందిపై నమ్మకం కోల్పోయే పరిస్థితులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. డబ్బుల వసూళ్ల ఆరోపణలపై స్పష్టత ఇవ్వడంతో పాటు, ఆస్పత్రిలో రోగుల నుంచి ఎలాంటి అనధికారిక వసూళ్లు జరగకుండా పర్యవేక్షణ పెంచాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

అధికారుల వివరణ ఏమిటి?

ఈ వ్యవహారంపై ఆస్పత్రిఉన్నతాధికారులు అధికారికంగా ఎలాంటి వివరణ ఇస్తారన్నది ఆసక్తికరంగా మారింది. డబ్బుల వసూళ్ల ఆరోపణలపై విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని రోగులు, వారి బంధువులు కోరుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో పారదర్శకత, బాధ్యతాయుత సేవలు కొనసాగించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు.

# అంగన్వాడీ ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

### - 18 నుంచి 35 ఏళ్ల మహిళలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 8 (ప్రజాకలం) జగిత్యాల ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న 22 అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీకి అర్హులైన మహిళల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సీడీపీఓ జయప్రద తెలిపారు. జగిత్యాల ప్రాజెక్టు పరిధిలోని వివిధ మండలాలు, మున్సిపాలిటీలలో ఖాళీల వివరాలు ఇలా ఉన్నాయి.రాయికల్ రూరల్ పరిధిలో 7, మేడిపల్లి మండలంలో 2, భీమారం మండలంలో 2, జగిత్యాల రూరల్ మండలంలో 4, రాయికల్ మున్సిపల్ పరిధిలో 3, జగిత్యాల మున్సిపల్ పరిధిలో 2, జగిత్యాల అర్బన్ మండలంలో 2 అంగన్‌వాడీ టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అర్హులైన 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల మహిళలు ఈ నెల 7వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.పోస్టులకు సంబంధించిన పూర్తి వివరాలను ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచినట్లు సీడీపీఓ జయప్రద వెల్లడించారు.

# సి.సి. రోడ్డు పనులను ప్రారంభించిన మండల అధ్యక్షుడు నర్సగౌడ్



బుగ్గారం ఆగస్టు 09 ప్రజాకలం ప్రతినిధి బుగ్గారం మండలం వెల్గొండ గ్రామంలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా సి.సి. రోడ్డు నిర్మాణ పనులు శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నగునూరి నర్సగౌడ్ స్థానికి సర్పంచ్ తో కలిసి కొబ్బరి కాయ కొట్టి పనులను ప్రారంభించారు.రోడ్డు నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు, అధికారులకు సూచించారు.గ్రామంలోని అంతర్గత రహదారుల అభివృద్ధి కోసం సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి పది లక్షల రూపాయల ప్రత్యేక నిధులు కేటాయించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మంత్రి లక్ష్మణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో సర్పంచ్ నీలం నందిని సంతోష్ ,వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్

# ఖో ఖో శిక్షణ కు ఎంపిక

### నాగర్ కర్నూల్ మోడల్ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు మామిళ్ళపల్లి రవికుమార్




ప్రజాకలం నాగర్ కర్నూల్ (ప్రతినిధి) నాగర్‌కర్నూల్ జిల్లా, తెలకపల్లి మండలం, కారువంగ గ్రామానికి చెందిన మామిళ్ళపల్లి రవికుమార్ దేశవ్యాప్తంగా నిర్వహించిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ ఖో-ఖో శిక్షణకు తెలంగాణ రాష్ట్రం నుంచి నలుగురిలో ఒకరిగా ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమని నాగర్ కర్నూల్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మురళి అన్నారు ప్రస్తుతం ఆయన బెంగళూరులోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఎన్ ఎస్ ఎన్ ఐ ఎస్ శిక్షణను అభ్యసిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు ప్రస్తుతం నాగర్ కర్నూల్ మోడల్ స్కూల్లో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పిఈటి ) గా విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు ఖో ఖో క్రీడల్లో శిక్షణతో పాటు క్రమశిక్షణను అలవపరుస్తూ జాతీయస్థాయి క్రీడల్లో ప్రావిణ్యతను చేయకు కుర్చీల కృషి చేయడమే కాక తెలంగాణ రాష్ట్రం నుంచి ఎన్ఎస్ఎన్ఐఎస్ ఖో ఖో ప్రాతినిధ్యం వహించడం స్కూల్ కమిటీ మరియు పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు రమేషు ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షుడు శీర్నం నిరంజన్ యాదవ్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు భవిష్యత్తులో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు

# పాఠశాలలో బోనాల సందడి

### విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

నిర్మల్ ఆగస్టు 08 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) తానూర్ మండలంలోని భోసి ప్రభుత్వ పాఠశాలలో బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాల ఉత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు పోతరాజుల వేశాదరణతో ఆలరించగా మహిళా విద్యార్థులు బోనాలను అలంకరించి, సంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు. కార్యక్రమంల ముందుగా పాఠశాలలో కొలువైన జ్ఞాన సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి బోనాలు నైవిధ్యం సమర్పించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన అమ్మవారి ప్రతిమకు అలంకరించి పూజలు నిర్వహించింది పెట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బోనాల పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతిలో దాని ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తెలంగాణ జానపద గీతాలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు, ఐక్యతాభావం పెంపొందించేందుకు పండుగలను పాఠశాల స్థాయిలో నిర్వహిస్తున్నామని తెలిపారు. బోనాల వేడుకలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# పచ్చని భద్రాచలమే లక్ష్యం

### - సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ



ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం, ఆగస్టు 8:

భద్రాచలం పట్టణాన్ని పచ్చని వనంగా తీర్చిదిద్దే లక్ష్యంతో గ్రీన్ భద్రాద్రి-భద్రాచలం ఆధ్వర్యంలో చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు అభినందనీయమని భద్రాచలం సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ అన్నారు. పట్టణంలో పచ్చదనం పెంపొందించేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొక్కలు నాటడం, వాటి సంరక్షణకు కృషి చేయడం ప్రశంసనీయమన్నారు. గ్రీన్ భద్రాద్రి-భద్రాచలం ఆధ్వర్యంలో శనివారం ఆర్టీసీ బస్‌స్టాండ్ సమీపంలోని శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, గౌరవ అతిథిగా భద్రాచలం సర్పంచ్ పునేం కృష్ణదొర హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ భద్రాచలం వంటి పవిత్ర పుణ్యక్షేత్రాన్ని మరింత పచ్చదనంతో, ఆహ్లాదకరమైన వాతావరణంతో తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా స్వీకరించాలని అన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే విస్తృతంగా మొక్కలు నాటి సంరక్షించాల్సిన అవసరం ఉందని సర్పంచ్ పునేం కృష్ణదొర అన్నారు. గ్రీన్ భద్రాద్రి చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను అభినందిస్తూ ప్రజలందరూ సహకరించాలని కోరారు.

కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి సెక్రటరీ రంజిత్ నాయక్, కోశాధికారి ఉప్పాడ రామ్ ప్రసాద్ రెడ్డి, పూర్వ అధ్యక్షులు డా. గోళ్ల భూపతిరావు, కామిశెట్టి కృష్ణార్జునరావు, డా. శివరామకృష్ణ, వీరయ్య, సంపత్, ఆలయ పూజారి విశ్వనాథం, కార్‌స్టాండ్ అధ్యక్షుడు, సభ్యులు పాల్గొన్నారు.

వృక్ష ప్రేమికులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, దాతలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. "వృక్షో రక్షతి రక్షితః" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ప్రకృతిని ప్రేమిద్దాం.. మొక్కలను నాటుదాం.. భవిష్యత్ తరాలను కాపాడుదాం అని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# మనూ లో సివిల్స్ కు ఉచిత శిక్షణ

### ఉత్తమ విద్యా సేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు



పాలేరు ఆగస్టు 08(ప్రజా కలం న్యూస్ ) 2027లో జరగనున్న యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధమవుతున్న మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా అభ్యర్థులు, హైదరాబాద్ లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ వారు అందిస్తున్న ఉచిత సివిల్స్ కోచింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కార్పొరేట్ స్థాయికి ధీటుగా జాతీయ స్థాయిలో సివిల్స్ ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు గాను ఒక ఏడాది పాటు ఉచిత భోజన, వసతి సౌకర్యాలతో కూడిన శిక్షణను విశ్వవిద్యాలయం అందిస్తుందని, ఆసక్తి గల అభ్యర్థులు తమ 10వ తరగతి సర్టిఫికేట్, డిగ్రీ సర్టిఫికేట్ మరియు పాస్పోర్ట్ సైజ్ తో ఆగస్టు 12 తేదీలోగా ఫోటోతో https://manuu.gleamappstore.com వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆగస్టు 16న నిర్వహించే ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి ఈ శిక్షణ పొందే అవకాశం లభిస్తుందని పేర్కొంటూ, అర్హులైన అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాల కొరకు 8520860785 నంబర్ ను సంప్రదించాలని సూచించారు.

# మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

### - వాగ్దేవి పాఠశాల డైరెక్టర్ అరవింద్ రెడ్డి



తానూర్, ఆగస్టు 08 (ప్రజా కలం):"మొక్కలే మానవాళి మనుగడకు ప్రాణాధారమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలి" అని తానూర్ వాగ్దేవి పాఠశాల డైరెక్టర్ అరవింద్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని వాగ్దేవి పాఠశాల ప్రాంగణంలో 'వనోత్సవం' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పాఠశాల ఆవరణలో పలు రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడూతూ.. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందనని, నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉషాకిరణ్మాయి, డైరెక్టర్ అవినాష్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫలించిన గ్రామస్తుల ప్రయత్నాలు...!

### - వార్డెన్ దుర్గా పవన్ పై సస్పెన్షన్ ఎత్తివేత
### - విధుల్లో అంకిత భావానికి ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపు
### - గౌరీదేవిపేట హాస్టల్ లోనే మరలా బాధ్యతలు స్వీకరణ
### - జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఐటీడీఏ పిఓ శుభం నోక్వాల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు
### - గౌరీదేవిపేట గ్రామ ప్రజానీకం - ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు



ప్రజాకలం ప్రతినిధి ఎటపాక, ఆగస్టు 08 :

నీతి నిజాయితీ , క్రమశిక్షణతో పనిచేసే అధికారులకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని గౌరిదేవిపేట గ్రామస్తులు పేర్కొన్నారు. ఒక నిజాయితీ గల అధికారి కోసం ఆ గ్రామస్తులు చేసిన ప్రయత్నాలు నేడు ఫలించాయి. వివరాల్లోకెళితే గత నెల 14వ తేదీన ఎటపాక మండల పరిధిలోని గౌరీదేవిపేట సాంఘిక సంక్షేమ శాఖ వసతిగృహం ప్రాంగణంలో విద్యార్థులతో వెట్టి చాకిరి పనులు చేయిస్తున్నట్లు వార్తలు వచ్చిన నేపథ్యంలో పోలవరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ స్పందించి స్థానిక వార్డెన్ ఏ.దుర్గా పవన్ కుమార్ పై సస్పెన్షన్ వేటు వేసిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో గౌరిదేవిపేట గ్రామస్తులు , స్థానిక సీనియర్ నాయకులు , ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు ఆధ్వర్యంలో విధుల్లో అంకితభావానికి , క్రమశిక్షణకు వార్డెన్ దుర్గా పవన్ కుమార్ మారుపేరని , విద్యార్థులతో ఆయన ఎటువంటి వెట్టి చాకిరి పనులు చేపించలేదని పేర్కొంటూ మరలా తమ గౌరీదేవిపేట హాస్టల్లోనే వార్డెన్ గా దుర్గా పవన్ కుమార్ కు రి పోస్టింగ్ ఇవ్వాలని కోరుతూ ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ , చింతూరు ఐటీడీఏ పీవో శుభం నోక్వాల్ ఆదేశాల మేరకు సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఎంవిఎన్.మూర్తి , ఏఎస్డబ్ల్యూవో జయలక్ష్మి , స్థానిక ఎంపీడీవో విజయదత్ , ఎంఈఓ సరియం రాజులు గౌరిదేవిపేట హాస్టల్ లో విచారణ జరిపి విద్యార్థులతో వెట్టి చాకిరి పనులకు సంబంధించి ఎటువంటి ఆధారాలు లభించకపోవడంతో ప్రభుత్వానికి నివేదిక అందజేశారు.

దాంతో చింతూరు ఐటిడిఏ పిఓ శుభం నోక్వాల్ స్పందిస్తూ గౌరీదేవిపేట హాస్టల్ వార్డెన్ పవన్ కుమార్ రీ పోస్టింగ్ కు ఉత్తర్వులు జారీ చేస్తూ ప్రస్తుతం గౌరిదేవిపేటలో అదనపు బాధ్యతలను నిర్వహిస్తున్న చింతూరు సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్ వార్డెన్ ఎం.తాతాజీరావు , ఆ హాస్టల్ పూర్తి బాధ్యతలను తక్షణమే వార్డెన్ దుర్గా పవన్ కుమార్‌కు అప్పగించి , చింతూరు సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్‌లో తమ సాధారణ విధులను కొనసాగించాలని ఆదేశించారు. దాంతో వార్డెన్ ఏ దుర్గా పవన్ కుమార్ శనివారం నాడు ఇన్చార్జి వార్డెన్ ఎం.తాతాజీరావు నుండి పూర్తి బాధ్యతలు స్వీకరించారు. దాంతో గౌరిదేవిపేట గ్రామస్తులు , ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ , చింతూరు ఐటిడిఏ పిఓ శుభం నోక్వాల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉలవల శివకనకరాజు , టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు అమరవరపు రాము , గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.

# బొంద్రేట్ పాఠశాలలో ఘనంగా ముందస్తు బోనాల పండుగ

తానూర్,ఆగస్టు 8(ప్రజా కలం):: తానూర్ మండలంలోని బొంద్రేంట్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో శనివారం ముందస్తు బోనాల పండుగను అత్యంత వైభవంగా, కన్నుల పండువగా నిర్వహించారు, సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం సంతరించుకుంది,

ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్, గ్రామ సర్పంచ్ రవీందర్ పటేల్ షిందే హాజరయ్యారు, వేడుకల అనంతరం ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకుడు నాగేందర్ పటేల్, గ్రామస్తులు పాఠశాల విద్యార్థులతో కలిసి పంక్తి భోజనాలు చేశారు, చిన్నారులతో సరదాగా గడుపుతూ, వారిని ఉత్సాహపరిచారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నైపుణ్యాలే విద్యార్థి భవిష్యత్తుకు బలమైన పునాది




## - శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల

పాలేరు ఆగస్టు 08( ప్రజా కలం న్యూస్)

పొన్నేకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కొత్తగా కళాశాలలో చేరిన విద్యార్థులకు విద్యా ప్రస్థానం, కళాశాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలు, భవిష్యత్ అవకాశాలు, నైపుణ్యాభివృద్ధిపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు ఉన్నత విద్య బలమైన పునాది అని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, నాణ్యమైన విద్యతో పాటు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించాల్సిన బాధ్యత కళాశాలపై ఉందన్నారు. కొత్తగా చేరిన విద్యార్థులు తమ విద్యా ప్రస్థానాన్ని విజయవంతంగా కొనసాగించేందుకు మార్గదర్శనం చేయడమే ఓరియంటేషన్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాంపుల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్, సమస్య పరిష్కార నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని అన్నారు. పరిశోధనాత్మక దృక్పథంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజ సేవకు వినియోగించాలని సూచించారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ విద్యార్థులను కేవలం ఉద్యోగాలకే పరిమితం చేయకుండా పరిశోధన, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారిస్తే ప్రపంచ స్థాయిలో రాణించవచ్చన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు శ్రీ చైతన్య కట్టుబడి ఉందన్నారు. జాతీయ విద్యా విధానం-2020 లక్ష్యాలకు అనుగుణంగా నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో పాటు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా. జె. లక్ష్మీనారాయణ స్వాగతం పలుకుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కళాశాల యాజమాన్యం, తల్లిదండ్రులు, అధ్యాపకుల పాత్ర కీలకమన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అందరూ సమన్వయంతో కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు.కళాశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీ విద్య మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రొఫెషనల్ ప్రొఫైల్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కమ్యూనికేషన్, టెక్నికల్ స్కిల్స్‌ను పెంపొందించుకోవడంతో పాటు తరగతులకు క్రమం తప్పకుండా హాజరవుతూ కళాశాలలో అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కళాశాల డీన్ డాక్టర్ వి. సుదర్శన్ మాట్లాడుతూ విద్యార్థులకు అందుబాటులో ఉన్న విద్యా సదుపాయాలు, ల్యాబొరేటరీలు, వివిధ శిక్షణా కార్యక్రమాలు, ప్లేస్‌మెంట్ అవకాశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్,డిప్లొమా ఇన్‌చార్జి కృష్ణ ప్రసాద్,వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ షాపులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ భర్త



ప్రజా కలం ఆగస్టు 8 గద్వాల ప్రతినిధి: గద్వాల పురపాలక సంఘం పరిధిలోని టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ షాపులను మున్సిపల్ చైర్మన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు పరిశీలించారు. ఈ సందర్భంగా నరసింహులు యాదవ్ మాట్లాడుతూ.. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ షాపులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. మార్కెట్ అందుబాటులోకి వస్తే వ్యాపారులు, ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ నాగులు యాదవ్, జనార్దన్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల్‌లో జోరుగా రేషన్ బియ్యం అక్రమ దందా?



ప్రజా కలం ( గద్వాల ప్రతినిధి) గద్వాల్: పట్టణంలో రేషన్ బియ్యం అక్రమంగా కొనుగోలు, తరలింపు జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా బీసీ కాలనీ, పిల్లిగుండ్ల కాలనీలు రేషన్ బియ్యం డంపింగ్‌కు కేంద్రాలుగా మారుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.కర్నూలు ప్రాంతం నుంచి వచ్చిన కొందరు వ్యక్తులు కూలీల పేరుతో ఇళ్ల వద్దకు వెళ్లి రేషన్ బియ్యాన్ని సేకరించి ఆయా ప్రాంతాల్లో డంపింగ్ చేస్తున్నట్లు సమాచారం.

అనంతరం పట్టపగలు, సాయంత్రం వేళల్లో డంపింగ్ చేసిన బియ్యాన్ని అశోక్ లేలాండ్, బడా దోస్త్ వాహనాల్లో రైస్ మిల్లులకు తరలిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. రేషన్ బియ్యం అక్రమ కొనుగోలు, నిల్వ, రవాణాపై అధికారులు దృష్టి సారించి, అక్రమ దందాకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు.

# కలెక్టర్ ఆశయం నీరుగార్చిన అధికారుల నిర్లక్ష్యం!

## నిర్మాణ దశలోని కూలిన మురికి కాలువ గోడ - నాసిరకం పనులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు





నిర్మల్, ఆగస్టు 8(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): కుబీర్ మండల కేంద్రంలోని వడ్డెర కాలనీ నుంచి పెద్దవాగు వరకు రూ.76 లక్షలతో చేపట్టిన మురికి కాలువ నిర్మాణం పూర్తికాకముందే కూలిపోవడం అధికారుల పనితీరుపై తీవ్ర విమర్శలకు తావిస్తోంది. దశాబ్దాలుగా మురికి నీటి సమస్యతో నరకయాతన అనుభవిస్తున్న కాలనీ ప్రజల ఇబ్బందులను జిల్లా కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి నిధులు మంజూరు చేయించారు. దీంతో తమ కష్టాలకు పరిష్కారం లభిస్తుందని ప్రజలు ఆశించారు. అయితే పనులు ప్రారంభం నుంచే నాసిరకంగా జరుగుతున్నాయని గ్రామస్తులు హెచ్చరించినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. నాణ్యతను పర్యవేక్షించాల్సిన అధికారులు ఏం చేస్తున్నారన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. గోడ కూలిపోవడంతో నిర్మాణం డొల్లతనం బహిర్గతమైందని స్థానికులు మండిపడుతున్నారు. ప్రజల కోసం మంజూరైన భారీ నిధులను కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యానికి వదిలేస్తే పర్యవేక్షణ వ్యవస్థ ఎందుకని ప్రశ్నిస్తున్నారు. కలెక్టర్ స్వయంగా పరిశీలించి మంజూరు చేసిన నిధులతో చేపట్టిన పనులకే ఈ దుస్థితి వస్తే.. క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ ఎంతమాత్రం ఉందో అర్థం చేసుకోవచ్చని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాధనం వృథా అవుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని, నిర్మాణ నాణ్యతపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు.

# కష్టపడి సాధించిన పదోన్నతి.. మండల ప్రజల హర్షం

## - ఏఎస్ఐగా పదోన్నతి పొందిన బొడ్డు రమాదేవికి ఘన సన్మానం

పాలేరు ఆగస్టు 08(ప్రజా కలం న్యూస్ )

తిరుమలాయపాలెం మండలంలో కానిస్టేబుల్ స్థాయి నుంచి పోలీస్ శాఖలో విధులునిర్వహిస్తూ, తన కర్తవ్యాన్ని అంకితభావంతో నిర్వర్తిస్తూ మండల ప్రజలతో మమేకమై ప్రజల మన్ననలు పొందిన బొడ్డు రమాదేవి కి ఏ ఎస్ ఐ గా పదోన్నతి లభించడం పట్ల తిరుమలాయపాలెం మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

కానిస్టేబుల్ స్థాయి నుంచి తన వృత్తిపట్ల నిబద్ధత, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పనితీరుతోఅంచెలంచెలుగా ఎదిగి ఏ ఎస్ ఐ స్థాయికిచేరుకోవడం అభినందనీయమని మండల ప్రజలు పేర్కొన్నారు. ముఖ్యంగా ఒక మహిళగా పోలీస్ శాఖలో ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ ఈ స్థాయికి చేరుకోవడం మహిళలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఈ సందర్భంగా మండల ప్రజలు బొడ్డు రమాదేవి గారిని శాలువాతో ఘనంగా సత్కరించి, స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యలను అర్థం చేసుకుంటూ, పోలీస్ శాఖలో తన విధులను బాధ్యతగా.నిర్వహించినందుకు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.

పదోన్నతి పొందిన అనంతరం కూడా అదే నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని మండల ప్రజలు ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉ



న్నత పదవులు అధిరోహించి, పోలీస్ శాఖలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుతూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

“ప్రజలతో మమేకమై.. విధుల్లో నిబద్ధతతో ముందుకు సాగిన వారికి పదోన్నతి కేవలం ఉద్యోగంలో ఎదుగుదల మాత్రమే కాదు.. వారి కృషికి లభించిన గౌరవం” అని మండల ప్రజలు పేర్కొన్నారు.

బొడ్డు రమాదేవి గారి పదోన్నతి తిరుమలాయపాలెం మండలానికి గర్వకారణమని, ఆమె సేవలు భవిష్యత్తులో కూడా ప్రజలకు అందాలని ఆకాంక్షిస్తూ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రజలు,,పోలేపొంగు వెంకటేశ్వర్లు, గంట కృష్ణ, గుగ్గిళ్ల అశోక్, చింతిరాల నాగభూషణం,కొమ్ము పూలే, చుంచు వెంకటేశ్వర్లు, కొమ్ము నితీష్,జినక రమేష్ పల్లెల పెద్ద రాములు, గంట వీరయ్య, రాంబాబు, వీరేష్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వాలంటీర్లకు ప్రత్యేక శిక్షణ

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగస్టు 8:

మహబూబ్ నగర్ నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి గౌరవ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లిశ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి లి విశేషంగా కృషి చేస్తున్నారు. విద్యను సామాజిక మార్పుకు మూలస్తంభంగా భావించిన ఆయన, తన సొంత నిధులతో విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. గత విద్యా సంవత్సరం 35 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా అమలు చేసిన విద్యా వాలంటీర్ల వ్యవస్థ విశేష ఫలితాలను అందించింది. విద్యార్థుల హాజరు పెరగడం, అభ్యాస నైపుణ్యాలు మెరుగుపడడం, బలహీన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెరగడం వంటి సానుకూల మార్పులు కనిపించాయి. ఈ విజయాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఈ కార్యక్రమాన్ని విస్తరించి నియోజకవర్గంలోని వంద ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, విద్యావంతులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించి, పారదర్శకంగా ప్రత్యేక ఎంట్రెన్స్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన వారికి ఇంటర్వ్యూ నిర్వహించి, 100 మంది విద్యా వాలంటీర్లను ఎంపిక చేసి, వారికి సమగ్ర శిక్షణ అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. ఆగస్టు 8, 9, 10 తేదీలలో మూడు రోజుల పాటు మహబూబ్ నగర్ ఫస్ట్ శిక్షణ కేంద్రంలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతోంది. నిష్ణాతులైన అధ్యాపకుల బృందం ఆధ్వర్యంలో బోధన పద్ధతులు, విద్యార్థుల మానసిక స్థితి అవగాహన, సబ్జెక్ట్‌పై పట్టు పెంపు, డిజిటల్ లెర్నింగ్ విధానాలు వంటి అంశాలపై విస్తృతంగా శిక్షణ అందిస్తున్నారు. మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతోంది. వందేమాతరం ఫౌండేషన్ కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో మొదటి రోజు శిక్షణ తరగతులు సజావుగా జరిగాయి. వాలంటీర్లు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన నైపుణ్యాలను అభ్యసిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడటమే కాకుండా, పేద మరియు గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే అవకాశాలు పెరుగుతాయని స్థానికులు మరియు విద్యావేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి, మహబూబ్ నగర్ ఫస్ట్ చేపడుతున్న ఈ వినూత్న కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శంగా నిలవనుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# జాతీయ ప్రయోజనాలే లక్ష్యంగా ధోవల్



న్యూఢిల్లీ : అజిత్ ధోవల్.. జాతీయ భద్రతా సలహాదారు. భారత గూఢచార వ్యవస్థ ఇన్‌చార్జి. దేశ రక్షణే ధ్యేయంగా తన సర్వస్వం త్యాగం చేస్తున్నారు. ఎలాంటి ఆర్భాటాలు, ప్రచారం లేకుండా తన పని తాను చేసుకుపోతుంటారు. తాజాగా అజిత్ ధోవల్ గురించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు ఆయన పాత్రను మరోసారి స్పష్టం చేస్తున్నాయి. ఇవి కేవలం ప్రశంసలు కాకుండా, నిర్ణయాలు తీసుకునే స్థాయిలో ధోవల్‌పై ఉన్న విశ్వాసాన్ని, ఆయన పని తీరును ప్రతిబింబిస్తున్నాయి.అమిత్ షా 2014లో తన చీఫ్ సెక్రెటరీగా కూడా మొదటగా అజిత్ ధోవల్‌ను నియమించాలని భావించినట్లు తెలిపారు. ఇది ధోవల్‌పై ఉన్న అత్యధిక విశ్వాసాన్ని సూచిస్తుంది. సాధారణంగా చీఫ్ సెక్రెటరీ పదవి పరిపాలనా నైపుణ్యానికి సంబంధించినది. అయినా భద్రతా, గూఢచార రంగంలో అనుభవం ఉన్న వ్యక్తిని అలా పరిగణించడం, ఆయన సామర్థ్యం పరిపాలనా స్థాయిలోనూ విలువైనదిగా భావించబడిందని అర్థమవుతుంది.గుజరాత్‌లో వరుస బాంబు పేలుళ్లు జరిగిన సమయంలో అప్పటి ముఖ్యమంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షాను పిలిచి అజిత్ ధోవల్‌ను రప్పించాలని ఆదేశించారు. కేవలం పేలుళ్లపై ఉపరితల విచారణ చేయకుండా, ఘటన వెనుక ఉన్న మూల కారణాలు, నెట్‌వర్క్‌లను గుర్తించాలని సూచించారు. ధోవల్ గుజరాత్‌కు వచ్చిన తర్వాత జరిగిన దర్యాప్తులో గుజరాత్ పేలుళ్లకు సంబంధించిన వారితోపాటు సీరియల్ బాంబ్ బ్లాస్ట్‌లకు కారకులను కూడా పట్టుకోగలిగారు. ఇది ఆయన పని తీరులోని లోతైన విశ్లేషణ, సమన్వయ సామర్థ్యాన్ని తెలియజేస్తుంది. సాధారణ పోలీసు విచారణ స్థాయిని మించి, బహుళ కేసుల మధ్య సంబంధాలను ఏర్పరచి ఫలితాలు సాధించిన ఉదాహరణగా ఇది నిలుస్తుంది.అమిత్ షా ధోవల్‌ను ఎలాంటి ప్రచారం చేసుకోని వ్యక్తిగా వర్ణించారు. ఆయన శక్తి అంటే ఫలితాలు సాధించడమే తప్ప, మీడియా లేదా ప్రజా దృష్టిలో తనను తాను ప్రదర్శించుకోవడం కాదని స్పష్టమవుతుంది. భద్రతా రంగంలో ఇలాంటి తక్కువ ప్రొఫైల్, అధిక ప్రభావం కలిగిన వ్యక్తులు అరుదు. ఇది ధోవల్‌ను వ్యక్తిగత ప్రచారం కంటే జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇచ్చే నాయకుడిగా చూపిస్తుంది. మొత్తంగా, అమిత్ షా వెల్లడించిన అంశాలు అజిత్ ధోవల్‌ను కేవలం అధికార పదవిలో ఉన్న వ్యక్తిగా కాకుండా, క్లిష్ట పరిస్థితుల్లో ఫలితాలు సాధించగల, ప్రచారం లేకుండా పని చేసే జాతీయ భద్రతా నిపుణుడిగా చిత్రీకరిస్తున్నాయి.

## దళిత న్యాయవాదికి పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా

# అవకాశం కల్పించాలి

## -జిల్లా ఉప సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు ఎస్ రంజిత్ కుమార్



ప్రజా కలం ఆగస్టు 8 (గద్వాల ప్రతినిధి)

గద్వాల: జిల్లా కోర్టులో ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నియామక ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో అర్హత, అనుభవం కలిగిన దళిత సీనియర్ న్యాయవాదికి అవకాశం కల్పించాలని జిల్లా ఉపసర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు ఎస్. రంజిత్ కుమార్ కోరారు. గతంలో దళిత న్యాయవాదులకు ఈ పదవిలో తగిన ప్రాతినిధ్యం లభించలేదని పేర్కొన్నారు. ప్రస్తుత నియామక ప్రక్రియలో దళిత సీనియర్ న్యాయవాదికి అవకాశం కల్పించి సామాజిక న్యాయం పాటించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# అలంపూర్‌లో కిలో గంజాయి స్వాధీనం

ప్రజా కలం ఆగస్టు 8 గద్వాల ప్రతినిధి: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండలం సుల్తానాపురం గ్రామంలో పోలీసులు దాడులు నిర్వహించి సుమారు కిలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.సీఐ, ఎస్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దాడుల్లో గంజాయి అక్రమ రవాణాతో సంబంధం ఉన్న అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. గంజాయి ఎక్కడి నుంచి తీసుకొచ్చారు? ఎక్కడికి తరలించేందుకు సిద్ధం చేశారు అనే కోణంలో పోలీసులు విచారణ చేపడుతున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల విచారణ అనంతరం వెల్లడికానున్నాయి.



# 482 కోట్ల ఖర్చులకు 38 వేల కోట్ల పెట్టుబడులు

## మోడీ టూర్ పై రాజ్యసభలో కేంద్రం

న్యూఢిల్లీ : భారత విదేశాంగ విధానం, ఆర్థిక దౌత్యంలో ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలు ఎప్పుడూ చర్చనీయాంశంగానే ఉంటూ వచ్చాయి. తాజాగా ఈ పర్యటనల కోసం ప్రభుత్వం చేసిన ఖర్చు, అదే కాలంలో దేశంలోకి వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు మధ్య ఉన్న ఆసక్తికరమైన నిష్పత్తిని రాజ్యసభలో వెల్లడించిన లెక్కలు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. 2021 నుంచి 2025 మధ్య కాలంలో ప్రధాని పర్యటనల కోసం వెచ్చించిన ప్రతి రూపాయికి , దేశానికి సుమారు 66వేల రూపాయల ఎఫ్‌డీఐ లభించినట్టు ఈ లెక్కలు చెబుతున్నాయి. రాజ్యసభలో సమర్పించిన సమాచారం ప్రకారం, ఏప్రిల్ 2021 నుంచి డిసెంబర్ 2025 మధ్య కాలంలో ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల కోసం ప్రభుత్వం మొత్తం 482.92 కోట్లు ఖర్చు చేసింది. ఇదే కాలంలో భారత్‌కు అందిన మొత్తం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 381.8 బిలియన్ డాలర్లు. భారత కరెన్సీలోకి మార్చి చూస్తే మొత్తం పెట్టుబడుల విలువ దాదాపు 31, 69లక్షల కోట్లు అవుతుంది. ఈ రెండు లెక్కలు చూస్తే ప్రధాని పర్యటనలపై పెట్టిన ప్రతి ఒక రూపాయి ఖర్చుకు దేశానికి 65, 620 రూపాయలు పెట్టుబడిగా వచ్చినట్టు స్పష్టమవుతోంది. కరోనా మహమ్మారి తర్వాత అంతర్జాతీయ దౌత్య సంబంధాలు మళ్లీ పుంజుకోవడంతో ప్రధాన పర్యటనల ఖర్చు కూడా క్రమంగా పెరుగుతూ వచ్చింది. 2021లో మూడు పర్యటనల ఖర్చు రూ. 36.12. 2022లో ఏడు పర్యటనలు చేశారు. దీని కోసం 55. 83 కోట్లు ఖర్చు చేశారు. 2023లో ఆరు దేశాల్లో పర్యటనకు అయిన ఖర్చు 93. 63 కోట్లు.

## అఖండ సప్తాహ భజనను ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల



ప్రజా కలం ఆగస్టు 8 గద్వాల ప్రతినిధి:
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ ఆదిశీలా క్షేత్రంలో శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో నిర్వహిస్తున్న అఖండ జ్యోతి సప్తాహ భజన కార్యక్రమాన్ని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయ ఆవరణలో మొక్క నాటి, అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సప్తాహ భజనను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ చిట్టెమ్మ,ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు,మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీలు వై సత్యారెడ్డి, విజయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీతారాములు రెడ్డి, విక్రసింహారెడ్డి, నల్లారెడ్డి, ఆలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్



మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగష్టు 08: జడ్చర్ల మున్సిపాలిటీలో కొనసాగుతున్న వర్షపు నీటి కాల్వ పనులు, జాతీయ రహదారి పనులు, కల్వర్టు పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పనుల పురోగతి, నాణ్యతను సమీక్షించి, సంబంధిత మున్సిపల్, ఇంజనీరింగ్ అధికారులను పనులను వేగవంతం చేసి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అన్ని సంబంధిత శాఖల మధ్య సరైన సమన్వయం ఉండేలా చూడాలని, ముఖ్యంగా పనులు జరుగుతున్న సమయంలో సాధారణ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేదా సమస్యలు కలగకుండా ఉండేందుకు తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. నాణ్యత భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు

## రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ



ప్రజా కలం ఆగస్టు 8 (గద్వాల ప్రతినిధి) మల్దకల్ మండల పరిధిలోని తాటికుంట గ్రామంలో రూ. 20 లక్షల ప్రభుత్వ నిధులతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శనివారం భూమిపూజ నిర్వహించారు.గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ సరోజా నరసింహులు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సత్యారెడ్డి, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ భానుప్రకాశ్ రెడ్డి, సర్పంచ్ సరోజా నరసింహులు, మాజీ సర్పంచ్ అంజి, పాముల రాజు, మాజీ వార్డు సభ్యులు, ప్రస్తుత వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హిప్నెల్లి అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



తానూర్,ఆగస్టు 08(ప్రజా కలం) : మండలంలోని హిప్నెల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరిగాయి,గ్రామ సర్పంచ్ చంద్రే గంగాసాగర శివరామ్ పాల్గొని, తల్లిపాలు బిడ్డకు తొలి పోషకాహారమని, బిడ్డ ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బలమైన పునాది అని స్పష్టం చేశారు, అనంతరం పిల్లలకు యూనిఫాంలు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో ఏఇఓ గణేష్, పద్మ, బాబు, నివర్తి, మనోజ్, అంగన్వాడీ టీచర్, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## జనసేనలో చేరిన గట్టు చిన్న తిమ్మప్ప



ప్రజాకలం ఆగస్టు 8 గద్వాల ప్రతినిధి:గద్వాల జిల్లాలో రాజకీయ పరిణామాల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన గట్టు చిన్న తిమ్మప్ప జనసేన పార్టీలో చేరారు. హైదరాబాద్‌లో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో ఆయన పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గట్టు చిన్న తిమ్మప్పకు గద్వాల జిల్లా జనసేన పార్టీ ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోయ జమ్మన్న,మహేష్ నాయుడు,రాఘవేంద్ర, దేరణ్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ ఒక దగా : వైసిపి

### బద్వేల్ లో వైసిపి రిలే నిరాహార దీక్ష - డీఎస్సీ అక్రమాలపై బద్వేలులో ప్రజా పోరాటానికి శ్రీకారం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ, నియోజకవర్గ యువ నాయకుడు రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షప్రారంభం

బద్వేలు : డీఎస్సీ-2025 నియామకాల్లో జరిగిన అక్రమాలు, అవకతవకలపై సమగ్ర సీబీఐ విచారణ జరిపించాలని, రాజకీయ బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు బద్వేల్ నియోజకవర్గంలో గురువారం ప్రజా పోరాటానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధ ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువజనులు, విద్యార్థులు, నిరుద్యోగులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని డీఎస్సీ అక్రమాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం పక్కన ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్ష శిబిరంలో తొలి రోజు దీక్షలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ మాట్లాడుతూ డీఎస్సీ?2025 నియామక ప్రక్రియలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై సమగ్ర సీబీఐ విచారణ జరిపి నిజాలను వెలికితీయాలని, నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది అభ్యర్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.నిజాయితీగా కష్టపడి చదివిన ప్రతి నిరుద్యోగ యువకుడికి న్యాయం జరిగే వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిగి బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన, విద్యార్థి, మహిళా విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు భారీ సంఖ్యలో నిరుద్యోగ యువత పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

## మహిళలపై నేరాలపై తక్షణ స్పందన ఉండాలి

సి.బెలగల్ : కర్నూలు జిల్లా సి.బెలగల్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని పరిపాలనా వ్యవహారాలు, రికార్డులు, నమోదైన కేసులు, పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి, నిందితుల అరెస్టులు, దర్యాప్తు తీరును సమగ్రంగా పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడం ప్రతి పోలీసు అధికారి ప్రధాన బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులను మర్యాదపూర్వకంగా స్వాగతించి, వారి ఫిర్యాదులను సత్వరమే నమోదు చేసి, సమస్యల పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితుల్లో పోలీసులపై నమ్మకం పెరిగేలా పనిచేయాలని ఆదేశించారు.మహిళలపై జరిగే నేరాల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా వెంటనే స్పందించి, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళలు నిర్భయంగా జీవించే వాతావరణం కల్పించడం పోలీసు శాఖ బాధ్యత అని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ చోటుచేసుకుంటున్న బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని బాల్యవివాహాలను అడ్డుకునేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఇటీవలి కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయడం అత్యంత అవసరమని ఎస్పీ అన్నారు. సైబర్ మోసాల బారిన పడిన బాధితులకు వెంటనే స్పందించి, వారు కోల్పోయిన సొమ్ము తిరిగి పొందేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే సైబర్ హెల్ప్‌లైన్ 1930 గురించి ప్రతి గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించే కార్యక్రమాలు కూడా నిర్వహించాలని చెప్పారు.అలాగే ప్రాపర్టీ కేసులను త్వరితగతిన ఛేదించి, దొంగిలించిన ఆస్తులను బాధితులకు తిరిగి అందించేలా రికవరీ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రజల్లో భద్రతాభావం పెంపొందించేలా గ్రామాలు, పట్టణాల్లో విజిబుల్ పోలీసింగ్ మరింత సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ తనిఖీలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌తో పాటు కోడుమూరు సీఐ తబ్రేజ్, సి.బెలగల్ ఎస్సై వేణుగోపాల్ రాజు తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



కరీంనగర్ : పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి , అదనపు డీసీపీ వెంకటరమణతో కలిసి వివిధ శాఖల అధికారులతో పంద్రాగస్టు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. వేడుక సజావుగా సాగేలా చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రోటోకాల్ సమస్య తలెత్తకుండా నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేదిక వద్ద సీటింగ్, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. దేశభక్తి పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షం కురిసినా ప్రోగ్రాం కు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని.. ప్రోటోకాల్ నిబంధనలు పాటిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. స్టాల్స్, శకటాల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలి:వివిధ శాఖల పనితీరు తెలిసేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ, గృహ నిర్మాణ శాఖ, ఆర్టీసీ, వైద్యశాఖ, పంచాయతీరాజ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖల పనితీరు తెలిసేలా ప్రత్యేక స్టాల్స్ , శకటాలు ఏర్పాటు చేయించాలన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందించే రుణాలతో కూడిన స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలన్నారు. సెర్ప్, మెప్మా ఆధ్వర్యంలో తయారుచేస్తున్న ఉత్పత్తులను ప్రదర్శించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల శకటం, డ్రగ్స్ నియంత్రణకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలతో శకటం ఏర్పాటు చేయాలన్నారు.ఎల్ నినో వర్షాభావ పరిస్థితులను తట్టుకునేలా తీసుకుంటున్న చర్యలతో స్టాల్ ఏర్పాటు చేయాలని ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.
వ్యవసాయం, ఫిషరీస్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా స్టాల్ ఏర్పాటు చేయాలన్నారు.వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేయాలన్నారు.ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్, ఫైరింజన్ అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం, పార్కింగ్ లో ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.
ప్రశంసా పత్రాలు అందించేందుకు ఉత్తమ పనితీరు కనబరిచే ఉద్యోగులను ఎంపిక చేయాలని సూచించారు.వేడుకలకు హాజరయ్యే అతిథులు, మీడియా కు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అవసరమైన తాగునీరు, టెంట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం తదితర ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లు చేయాలి అని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మార్పు కోసం సిపిఐ పోరాటం

### - సంక్లిష్ట ఆర్థిక పరిస్థితుల్లో భారత్.. ముప్పులో ప్రజాస్వామ్యం
### - సెప్టెంబర్ 1న ఢిల్లీలో లక్షలాదిమందితో భారీ ప్రదర్శన నిర్వహిస్తామని వెల్లడి
### - సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు

పాలేరు : దేశం ప్రస్తుతం సంక్లిష్ట ఆర్థిక పరిస్థితులను ఎదుర్కొంటోందని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా ప్రజాస్వామ్యం ముప్పులో పడిందని సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు అన్నారు. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్థిక విధానాలు సంపన్న వర్గాలకు సానుకూలంగా మారడంతో పేదలు మరింత పేదలవుతున్నారని ఆయన విమర్శించారు.సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్ర గురువారం ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడులో ఎర్రజెండాల రెపరెపలు, డప్పుల మోతలు, నినాదాల మధ్య ప్రారంభమైంది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో భాగం హేమంతరావు మాట్లాడుతూ...దేశంలో పెరిగిన సంపద కేవలం కొద్దిమంది కార్పొరేట్ శక్తుల చేతుల్లోనే బంధీ అయిందని, ఆర్థిక అసమానతలు మునుపెన్నడూ లేనంతగా పెరిగిపోయాయని అన్నారు.
మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల కారణంగా దేశ అప్పులు విపరీతంగా పెరిగిపోయాయని పేర్కొన్నారు. మోడీ అధికారంలోకి వచ్చేనాటికి దేశ అప్పు రూ.55 లక్షల కోట్లు ఉండగా, ప్రస్తుతం అది రూ.201 లక్షల కోట్లకు చేరిందన్నారు. దేశం ఆర్థికంగా పతన అంచున ఉన్నప్పటికీ, నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని చూపిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.
ధరల నియంత్రణపై ప్రభుత్వం పూర్తిగా పట్టుకోల్పోయిందని, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్య ప్రజలు బ్రతకలేని పరిస్థితి నెలకొందన్నారు.
నిత్యావసర వస్తువులను నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆరోపించారు.ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ఉద్యోగాల కల్పన విషయాన్ని పూర్తిగా మరిచిపోయిందని, దేశంలో నిరుద్యోగం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరిందన్నారు. నాలుగు లేబర్ కోడ్లు, సాగు చట్టాలు కేవలం అంబానీ, అదానీల వంటి కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసమే తీసుకొచ్చారని, సాగు చట్టాల కారణంగా వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు.

## తానూర్ లో ఘనంగా 'పండుగ సాయన్న' జయంతి వేడుకలు

తానూర్ ,ఆగస్టు 08(ప్రజా కలం): మండల కేంద్రమైన తానూర్ లో శనివారం రోజున 'పండుగ సాయన్న' జయంతి వేడుకలను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, సంఘ నాయకులు సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు మాట్లాడుతూ... పండుగ సాయన్న వీరత్వం, ధైర్యసాహసాలు మరియు ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన పోరాటాలను కొనియాడారు. సాయన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన చూపిన బాటలో గ్రామ యువత ధైర్యం, సేవాభావం మరియు ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో స్థానిక ముదిరాజ్ సంఘం ప్రతినిధులు,యువకులు,తదితరులు పాల్గోన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై సారథి కళాకారుల అవగాహన



అలంపూర్ ఆగస్టు 8 (ప్రజా కలం) జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలంలోని శ్రీనగర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఆరిఫ్ ఉద్దీన్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి ప్రభుత్వ కళాకారుల జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ రాహుల్‌తో పాటు కళాకారులు హజరత్, సువర్ణ, రాధ, కేశవులు, డి.కృష్ణయ్య, శ్రీనివాసులు తమ ఆట, పాట, మాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెట్లు నాటి ప్రకృతిని కాపాడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కళాకారులు సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజన హక్కుల రక్షణ కై స్వచ్ఛందంగా గిరిజన బంద్



ప్రజాకలం ప్రతినిధి ఎటపాక, ఆగస్టు 08
పోలవరం జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలంలో ఆదివాసీ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర మన్యం బంద్ కు పిలుపునివ్వడంతో దుకాణాలు మూసివేసి, వాహనాలను ఎక్కడికక్కడ నిలిపివేసి నెల్లిపాక ప్రధాన సెంటర్ లో ఆదివాసీ సంఘాలు ఆధ్వర్యంలో రోడ్లపై చేరిన గిరిజనులు. శనివారం రోజు జరిగిన మన్యం బంద్ కు స్వచ్ఛందంగా వ్యాపార సముదాయాలను మూసివేసిన వ్యాపారస్తులు.ఆదివాసి సంఘాలు తలపెట్టిన మన్యం బంద్ ను జయప్రదం చేయాలంటూ ఎటపాక మండలం నెల్లిపాక లో రాస్తారోకో నిర్వహించిన ఆదివాసి సంఘాలు.ఈ కార్యక్రమంను ఉద్దేశించి ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున గిరిజనులకు 100% ఉద్యోగ రిజర్వేషన్ కల్పించాలంటూ నినాదాలు చేసి,గిరిజన ప్రాంతంలో ఉన్నటువంటి 1/70 యాక్ట్ ను ప్రతిష్టంగా అమలు అమలు చేయాలంటూ నినాదాలు చేశారు.గత ప్రభుత్వ రద్దు చేసిన జీవో నెంబర్ త్రీ కి ప్రత్యామ్నాయంగా జిఓ పొందుపరిచి అమలు పరచాలని ప్రభుత్వాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.అలానే గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇవ్వాలంటూ ఆందోళన చేశారు.ఈ కార్యక్రమంలో మండలం ఆదివాసీ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఎటువంటి అవాంఛనీయ ఘటనలో జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేసిన ఎటపాక డివిజన్ పోలీసులు.

## 99 ప్యాకేజీ కాలువల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే




ప్రజా కలం ఆగస్టు 8 (గద్వాల ప్రతినిధి) ధరూర్ మండలంలో 99 ప్యాకేజీ కాలువల పనులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పరిశీలించారు.



కాంట్రాక్టర్లు పనులను మధ్యలోనే నిలిపివేయడంతో కాలువల్లో మట్టి, పూడిక పేరుకుపోయి నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడిందని తెలిపారు. రైతులకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే స్వయంగా జేసీబీలను ఏర్పాటు చేసి కాలువల్లో పూడికతీత పనులను చేపట్టారు. గుడ్డెందొడ్డి, మన్నాపురం, ధరూర్, సోంపురం, పాచర్ల, చిన్నపాడు, సంఘాల, పరమాల, కొండపల్లి, పూడూర్ గ్రామాల పరిధిలోని కాలువల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని రైతుల చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే లక్ష్యమన్నారు. నీటి ఎద్దడిని అధిగమించేందుకు చెరువులను నీటితో నింపి ప్రతి ఎకరాకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూగర్భ జలాలను పెంచి కాలువల పరిధిలోని రైతులతో పాటు బోర్ల ద్వారా ఇతర రైతులు కూడా లబ్ధి పొందేలా ప్రయత్నాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూడూర్ సర్పంచ్ బుజ్జి, మాజీ డీసీసీబీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు బండ్ల రాజశేఖర్ రెడ్డి, పాచర్ల సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, కేశవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ పల్లి గ్రామ నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

కోహెడ : కోహెడ మండలం ధర్మసాగర్ పల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మల జయరాజ్, సర్పంచ్ కరివేద చంద్రారెడ్డి, ఉప సర్పంచ్ మాలోతు రవీందర్,ఇతర ముఖ్య నేతలు,అధికారులు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. గౌరవెల్లి ప్రాజెక్ట్ కి సంబంధించి 250 కోట్లు కాలువల భూసేకరణ కి విడుదల చేయడం జరిగిందిరైతులు కాలువల భూసేకరణ కి సహకరించాలిగౌరవెల్లి ప్రాజెక్ట్ పై న్యాయ పరమైన చిక్కులు తొలగిపోయాయి. గౌరవెల్లి కుడి ఎడమ కాలువలకు సంబంధించి డిస్ట్రిబ్యూట్ కెనాల్ కి సంబంధించి ప్రభుత్వం ఎప్పటికప్పుడు రివ్యూ చేస్తుందిగౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసే బాధ్యత నాది..ఈ ప్రాంత రైతాంగానికి ఈ ప్రాజెక్ట్ సాగు నీటికి ఎంతగానో ఉపయోగపడుతుంది.కోహెడ తంగలపల్లి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు వేగంగా జరుగుతున్నాయిబోర్ వెల్ రీఛార్జి పాయింట్స్ పెంచుకోవడం,ఆయిల్ ఫామ్ సాగు పెంచుకునే గ్రామాలకు 5 లక్షల చొప్పున ప్రోత్సాహం అందిస్త గ్రామ అభివృద్ధికి సహకరిస్తా.

## బద్వేల్ లో తెలుగుదేశం జైత్రయాత్ర

బద్వేలు : బద్వేలు పట్టణం 12వ వార్డులో "ఇంటింటికి కూటమి ప్రభుత్వం" కార్యక్రమం లో పాల్గొన్న మంచూరు సూర్యనారాయణ రెడ్డి బద్వేలు పట్టణం 12వ వార్డు (శివనగర్)లో "రెండేళ్ల పరిపాలనలో అభివృద్ధి- సంక్షేమం" కార్యక్రమంలో భాగంగా "ఇంటింటికి కూటమి ప్రభుత్వం" ప్రచార కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై కరపత్రాలను ప్రజలకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ, అర్హులైన వారికి రూ.4,000 నుండి రూ.15,000 వరకు పెన్షన్లు అందిస్తున్నామని, ప్రతి నెల 1వ తేదీనే లబ్ధిదారుల ఇంటి వద్దకే పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.తల్లికి వందనం' పథకం ద్వారా ప్రతి విద్యార్థికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. చేనేత కార్మికులకు విద్యుత్ రాయితీలు, సబ్సిడీల రూపంలో ఆర్థిక సహాయం అందిస్తున్నామని వివరించారు.రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టి అమరావతిలో తిరిగి పరిశ్రమలను తీసుకువస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లాలో యువతి మృతదేహం కలకలం

పల్నాడు : కారంపూడి మండలం చింతపల్లి శివారు పొలాల్లో యువతి హత్య కలకలం రేపింది. మృతురాలు షేక్ హసీనా అని ప్రాథమిక సమాచారం. చిలకలూరిపేటకు చెందిన షేక్ హసీనా (23) స్థానిక ఓ ఇంజనీరింగ్ కళాశాలలో ఃఎవఇష్ట్ర చదువుతున్నట్లు తెలుస్తోంది. ఎప్పటిలాగే కాలేజీకి వెళ్లిన యువతి అనంతరం కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు.యువతి రెండు రోజులుగా కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. యువతికి పరిచయం ఉన్న ఓ యువకుడిని విచారించినట్లు తెలుస్తోంది.విచారణలో లభించిన సమాచారం ఆధారంగా కారంపూడి మండలం చింతపల్లి గ్రామ శివారులోని పొలాల్లో పోలీసులు యువతి మృతదేహాన్ని గుర్తించినట్లు సమాచారం.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీం, ఫోరెన్సిక్ నిపుణులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించే ప్రక్రియ కొనసాగుతోంది.

## నిలిపిన ట్రాక్టర్‌ను ఢీకొన్న ఆటో.. ఇద్దరికి గాయాలు

### తోలగంగనపల్లి సమీపంలో రోడ్డు ప్రమాదం

### రిమ్స్‌కు క్షతగాత్రుల తరలింపు

కమలాపురం : వల్లూరు మండల పరిధిలోని తోలగంగనపల్లి గ్రామ సమీపంలో కడప – తాడిపత్రి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు..స్థానికుల వివరాల ప్రకారం. కడప వైపు నుంచి ఖాళీ రాళ్ల ట్రాక్టర్ ఎర్రగుంట్ల దిశగా ప్రయాణిస్తుండగా, తోలగంగనపల్లి సమీపంలో రోడ్డుపై ట్రాక్టర్‌ను నిలిపినట్లు తెలిసింది. ఆ సమయంలో ట్రాక్టర్ డ్రైవర్ ఫోన్‌లో మాట్లాడుతున్నట్లు సమాచారం..అదే సమయంలో కడప నుంచి కూరగాయలు లోడ్ చేసుకుని, కొంతమంది ప్రయాణికులతో కమలాపురం వైపు వెళ్తున్న ఆటో, ముందుగా నిలిపి ఉన్న ట్రాక్టర్ వెనుక భాగాన్ని ప్రమాదవశాత్తు ఢీకొట్టింది..ఈ ప్రమాదంలో ఆటో ముందు భాగం పూర్తిగా దెబ్బతినగా, ఆటోలో ఉన్న కూరగాయలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడ్డాయి. ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు..స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు..

## రోడ్డు ప్రమాదంలో కాలేజ్ స్టూడెంట్ మృతి

సికింద్రాబాద్ : రుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. లాల్ బజార్ టు డైరీ ఫారం రూట్ లో ఘటన చోటు చేసుకుంది. ఇద్దరు కాలేజ్ స్టూడెంట్స్ బైక్ పై వెళ్తుండగా ప్రమాదం జరిగింది. మరో టూ వీలర్ ను ఓవర్టేక్ చేసే ప్రయత్నంలో ప్రమాదం జరిగింది. వేగం కారణంలో అపాచీ బైకు అదుపుతప్పి ట్రాన్స్ఫారం స్తంభానికి ఢీకొంది. ఇద్దరిలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందాడు. మరోకరికి తీవ్రగాయాలు కావడంతో హాస్పిటల్ కి తరలించారు. తిరుమలగిరి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు

## అర్ధరాత్రి చంటిపాపతో ఆస్పత్రికి వచ్చిన తల్లికి జగ్గారెడ్డి అండ

సంగారెడ్డి : నాలుగు నెలల చంటి బిడ్డకు ఫిట్స్ వచ్చి చలనం లేకపోవడంతో రాత్రి ఒంటి గంటకు ఆటోలో సంగారెడ్డి ఆస్పత్రికి ప్రవళిక అనే మహిళ వచ్చింది. అదే సమయంలో ఆస్పత్రికి ఆకస్మిక తనిఖీకి జగ్గారెడ్డి వచ్చారు. ఆస్పత్రి ప్రాంగణంలోని మహిళల వార్డు వద్ద చంటిపాపను ఎత్తుకొని నిల్చొని ఉన్న ప్రవళికను పలకరించారు. ఫిట్స్ వచ్చిన పాపలో చలనం లేకపోవడంతో ఒక్కదాన్నే ఆస్పత్రికి వచ్చానని ప్రవళిక చెప్పింది. దాంతో జగ్గారెడ్డి తన కారులో తల్లీబిడ్డను ఎక్కించుకొని ఎంసీహెచ్ వద్దకు తీసుకెళ్లి, వైద్యులతో మాట్లాడి వెంటనే చికిత్స ప్రారంభించేలా చర్యలు తీసుకున్నారు.

## రాజమండ్రిలో మెడికల్ విద్యార్థినిపై కారు ఎక్కించిన దారుణం

రాజమండ్రి : ఏవీ అప్పారావు రోడ్డు ప్రసాదిత్యా మాల్ వద్ద పార్కింగ్ వివాదంలో జీఎస్ఎల్ మెడికల్ కాలేజీ విద్యార్థిని ప్రియాంక (28)పై నామవరానికి చెందిన ఇద్దరు యువకులు కారు ఎక్కించారు. తీవ్రంగా గాయపడిన బాధితురాలు హైదరాబాద్ ఆసుపత్రిలో బ్రెయిన్ డెడ్ కాగా, మద్యం మత్తులో ఈ దారుణానికి పాల్పడిన నిందితులను ప్రకాష్ నగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## కోహెడ మార్కెట్ యార్డ్ లో మంత్రి పొన్నం పర్యటన

హుస్నాబాద్ : కోహెడ మార్కెట్ కమిటీ లో 1,61 కోట్ల రూపాయలతో ఓపెన్ షెడ్, ఫ్లాట్ ఫారం, మీటింగ్ హాల్ నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేసారు. తరువాత మార్కెట్ యార్డు ఆవరణలో వన మహోత్సవం లో భాగంగా మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మల జయరాజ్ ,వైస్ చైర్మన్ భీంరెడ్డి తిరుపతి రెడ్డి, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, ఇతర ముఖ్య నేతలు,అధికారులు పాల్గొన్నారు.

# టెక్నో, ఒలింపియాడ్, ఇంటర్నేషనల్ పేర్లపై విద్యాశాఖ నిఘా

హైదరాబాద్ : మీరుండే ఏరియాలోనో, ఊర్లోనో ఉండే ప్రైవేటు స్కూల్స్ పేర్లను ఎప్పుడైనా గమనించారా..? కచ్చితంగా ప్రైవేట్ స్కూల్ పేర్లలో ఇంటర్నేషనల్, టెక్నో, ఒలింపియాడ్, టాలెంట్ వంటి పదాలు కనిపిస్తాయి. అయితే అటువంటి పదాలను స్కూల్ నేమ్ బోర్డులో వాడొద్దనే రూల్ ఉందనే విషయం తెలుసా..? అటువంటి పేర్లు ఉపయోగించరాదని రాష్ట్ర ప్రభుత్వం 2009లో జారీ చేసిన జీవో నెం.91 స్పష్టంగా పేర్కొన్నప్పటికీ.. చాలా జిల్లాల్లో ఇప్పటికీ వందలాది పాఠశాలలు ఈ నిబంధనను ఉల్లంఘిస్తున్నట్లు తేలింది. ప్రభుత్వం నిషేధించిన ఈ పేర్లను కొనసాగిస్తూ కొన్ని విద్యాసంస్థలు తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.పాఠశాల విద్యాశాఖ అధికారిక డేటాబేస్ ఆధారంగా నిర్వహించిన విశ్లేషణ ప్రకారం.. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని మొత్తం 3,697 పాఠశాలల్లో కనీసం 601 స్కూల్స్ అంటే దాదాపు 16.3 శాతం విద్యాసంస్థలు, నిషేధిత పదాల్లో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ పదాలను తమ పేర్లలో కొనసాగిస్తున్నాయని తేలింది. వీటిలో అత్యధికంగా మోడల్ అనే పదం 210 పాఠశాలల పేర్లలో ఉండగా.. టాలెంట్ 73, ఇంటర్నేషనల్ 72 పాఠశాలల పేర్లలో కనిపించింది. అదనంగా కాన్సెప్ట్, ఎక్సలెన్స్, బ్రిలియంట్, క్రియేటివ్ వంటి పదాలు కూడా విస్తృతంగా వినియోగంలో ఉన్నట్లు గుర్తించారు.2009లో జారీ చేసిన జీవో-91 ప్రకారం.. ఇటువంటి పేర్లు పాఠశాలలు పెట్టుకుంటే ఇతర సంస్థల కంటే మెరుగైన విద్య అందిస్తున్నాయనే తప్పుడు అభిప్రాయాన్ని తల్లిదండ్రుల్లో కలిగిస్తాయని ప్రభుత్వం పేర్కొంది. ఈ పేర్లను ఆధారంగా చేసుకుని అధిక ఫీజులు వసూలు చేసే అవకాశం ఉందన్న కారణంతో ఈ నిబంధన తీసుకొచ్చారు. అయినప్పటికీ దాదాపు 17 సంవత్సరాలు గడిచినా ఆ ఉత్తర్వుల అమలు పూర్తిస్థాయిలో జరగలేదని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. విద్యావేత్తలు ఈ ధోరణిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ తరహా పేర్లు విద్యా నాణ్యతకు కొలమానం కావని, కేవలం తల్లిదండ్రులను ఆకర్షించేందుకు ఉపయోగించే మార్కెటింగ్ వ్యూహాలేనని మాజీ జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ శాంతా సిన్హా పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్య కూడా ఒక వస్తువులా మారిపోయిందని, పిల్లలకు మంచి విద్య అందించాలనే తల్లిదండ్రుల ఆకాంక్షను కొందరు విద్యాసంస్థలు బ్రాండింగ్ ద్వారా వినియోగించుకుంటున్నారని ఆమె వ్యాఖ్యానించారు.తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వై శేఖర్ రావు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇంటర్నేషనల్, మోడల్, టెక్నో వంటి పదాలను చూసి చాలా మంది తల్లిదండ్రులు ఆ పాఠశాలలు మెరుగైన విద్య అందిస్తాయని భావిస్తున్నారని, కొందరు యాజమాన్యాలు ఈ అభిప్రాయాన్ని మార్కెటింగ్ సాధనంగా ఉపయోగిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ వాటి అమలులో నిర్లక్ష్యం కనిపిస్తోందని, నిబంధనలను కచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని అంటున్నారు.ఈ విషయంపై హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య స్పందిస్తూ.. రెండు సంవత్సరాల క్రితం నిబంధనలను ఉ




ల్లంఘించిన పలు పాఠశాలలకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఆ తర్వాత కొన్ని విద్యాసంస్థలు తమ పేర్లను మార్చుకున్నాయని..ప్రస్తుతం కొత్తగా గుర్తింపు కోసం వచ్చే పాఠశాలలకు నిషేధిత పదాలతో పేర్లకు అనుమతి ఇవ్వడం లేదని చెప్పారు. ఇదిలా ఉండగా, కొందరు తల్లిదండ్రులు కూడా పాఠశాల పేర్లు తమ నిర్ణయాన్ని ప్రభావితం చేస్తున్నాయని అంగీకరిస్తున్నారు. ఇంటర్నేషనల్, టెక్నో వంటి పదాలు కనిపిస్తే అక్కడ మెరుగైన పాఠ్యాంశాలు, ఆధునిక సౌకర్యాలు ఉంటాయని చాలామంది భావిస్తారని చెబుతున్నారు. మరోవైపు ప్రైవేటు స్కూల్స్ యాజమాన్య సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ రాజు మాత్రం కేంబ్రిడ్జ్ లేదా ఐబీ సిలబస్ బోధించే పాఠశాలలు ఇంటర్నేషనల్ అనే పదాన్ని ఉపయోగించడంలో తప్పు లేదని అభిప్రాయపడ్డారు. అయితే కేవలం పేరు ఆధారంగా కాకుండా పాఠశాల బోధనా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు, అధ్యాపకుల నాణ్యత, విద్యార్థుల ఫలితాలు వంటి అంశాలను పరిశీలించిన తర్వాతే తల్లిదండ్రులు నిర్ణయం తీసుకోవాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు.

## ఈ మూడు దేశాలూ భారత్ ని ఛాలెంజ్ చేస్తాయా ?

న్యూఢిల్లీ : దాయాదికి తాను ఏమైపోయినా ఫరవాలేదు, భారత్ మీద మాత్రం కక్ష సాధించాలని చూస్తుందని అంటారు. భారత్ తో వేయి ఏళ్ళ పాటు యుద్ధం చేస్తామని ప్రకటించిన ఘనత ఇదే దాయాదిది. ఇక ఆచరణలో అదే చేస్తోంది. ప్రత్యక్ష యుద్ధాలతో పాటు పరోక్ష యుద్ధాలు ఉగ్రవాదులకు చేయూతని ఇవ్వడం వంటివి పాక్ చేస్తూ తన దుర్బుద్ధిని ఎప్పటికపుడు బయట పెట్టుకుంటూ వస్తోంది. 2025 ఏప్రిల్లో జరిగిన పహిల్గాం ఉగ్ర దాడి తరువాత భారత్ ఆపరేషన్ సింధూర్ పేరుతో గట్టిగానే గుణపాఠం చెప్పింది. అయితే పాక్ కి ఆ గుణపాఠం వేడి చల్లారినట్లే కనిపిస్తోంది. దాంతో తాజాగా భారత్ ని పెను సవాల్ చేసేలా దాయాది కొత్త ఒప్పందాన్ని కుదుర్చుకుంది. అయితే ఇది చారిత్రక రక్షణ ఒప్పందం అంటూ దాయాది గట్టిగా ప్రచారం చేసుకుంటోంది. ఈ ఒప్పందం అంతా భారత్ మీద పై చేయి సాధించాలన్న దురాశ కోసమే అని దౌత్య నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఏదో విధంగా భారత్ ని ఇబ్బంది పెట్టడానికి పాక్ చేస్తున్న ప్రయత్నాలకు ఇది కొత్త మలుపు అని భావిస్తున్నారు. ఇదిలా ఉంటే దాయాది పాక్ కుదుర్చుకున్న ఈ ఒప్పందం ఏమిటి అంటే పాక్, సౌదీ, టర్కీ అన్న మూడు ముస్లిం దేశాలు కలసి మక్కా జాయింట్ డిఫెన్స్ అగ్రిమెంట్ పేరుతో త్రైపాక్షిక ఒప్పందంగా ముందుకు వచ్చారు అన్న మాట. ఈ ఒప్పందంలో విశేషం చూస్తే కనుక ఈ మూడింటిలో ఏ ఒక్క దేశంపైన దాడి జరిగినా మొత్తం మూడింటిపైనా జరిగే దాడిగా దీనిని భావిస్తారు. దాంతో మిగిలిన రెండు దేశాలు కూడా కలసికట్టుగా దాడి చేస్తాయన్న మాట. ఇక ఈ ఒప్పందం ద్వారా ఈ మూడు దేశాలు ఒకరికి ఒకరు రక్షణ, సాంకేతికత, ఆర్థికంగా కలసి పంచుకుంటాయని తెలుస్తోంది. అలాగే మూడు దేశాలూ కలసి ఉమ్మడి సైనిక విన్యాసాలు చేపడతాయి. అలాగే తమ దేశాలలోని రక్షణ దళాలకు ప్రత్యేకమైన శిక్షణా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తాయి. మూడు దేశాల మధ్య నిఘా సమాచార మార్పిడికి మార్గం సుగమం అవుతుంది. ఇక ఈ మూడు దేశాల్లో పాక్‌కు మాత్రమే అణ్వాయుధ సామర్థ్యం ఉంది అన్నది తెలిసిందే అలాగే సౌదీ అరేబియా, టర్కీ, పాకిస్తాన్‌లు శుక్రవారం జెడ్డాలో జరిగిన కీలక సమావేశంలో సంయుక్త రక్షణ ఒప్పందంపై మూడు దేశాలూ సంతకం చేశాయి. మరో విషయం ఏమిటి అంటే భారత్ కి పాక్ తోనే ప్రధానంగా ఇబ్బంది వైరం గట్టిగానే ఉంది. అలాగే పాక్ చూపు కూడా భారత్ మీదనే ఉంది. ఇక సౌదీ అరేబియాతో భారత్ కి సామరస్య వైఖరి ఉంది. టర్కీ అయితే తోక జాడిస్తూ భారర్ ఆపరేషన్ సింధూర్ సమయంలో పాక్ కి ఆయుధాలను సమకూర్చింది అన్నది ప్రచారంలో ఉంది. మరి పాక్ తో కలసి సంయుక్త ఒప్పందానికి సౌదీ ముందుకు రావడంతో సౌదీ భారత్ స్నేహం మీద ఇది తీవ్ర ప్రభావం చూపించే చాన్స్ కనిపిస్తోంది. ఇక పాక్ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయి.

## వెంచర్ పేరిట భారీ మోసం

మేడ్చల్ : రూపాయి రూపాయి కూడబెట్టి భూమి తీసుకొని సొంత ఇళ్లు కట్టుకుందామనుకున్న వారీ కళ్లలో కారం చల్లాడు ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి.. హైదరాబాద్ చింతల్ కు చెందిన కల్లూరి సుభాష్ రెడ్డి అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి మేడ్చల్ మండలం రావల్ కోల్ గ్రామానికి అనుబంధ గ్రామమైన గూడెం గడ్డ తండాలో అనుమతులు లేకుండా ఎస్ ఆర్ వెంచర్ అనే పేరుతో వెంచర్ చేసి అమాయక ప్రజలను ప్లాట్లను విక్రయించాడు .ఎస్ ఆర్ వెంచర్ కు కనీసం ఎలాంటి అనుమతులు లేకపోవడం గమనార్హం ఎలాంటి అనుమతులు లేకుండా ప్లాట్లను విక్రయించడం ఈ వ్యాపారి ఆరితేరిన వాడని స్థానికులు చెబుతున్నారు.కాళేశ్వరం కాలువలో వెంచర్ పోతుందని తెలిసి కూడా తమకు ప్లాట్లు అమ్మినాడని బాధితులు లబోదిబో మంటున్నారు.2019 లో కాళేశ్వరం కాలువలో వెంచర్ స్వాధీనము కొరకు ప్రభుత్వం ప్రకటన చేసిన విషయం తెలిసి కూడా 2020 లో హడావిడిగా ప్లాట్లను అమ్మినట్టు బాధితులు మీడియాకు వెల్లడించారు.ఈ వెంచర్ లో ప్లాటు కొనుగోలు చేసిన 70 మందిలో సగానికి పైగా ప్లాట్లు కాళేశ్వరం కాలువలో పోయాయని వాపోతున్నారు.తమకు న్యాయం చేయాలని బాధితులు వ్యాపారి సుభాష్ రెడ్డిని నిలదీయడంతో తమకు అదే ప్రాంతంలో మరొక వెంచర్ చేసి ప్లాట్లు ఇస్తానని హామీ ఇచ్చారు.2020 నుంచి గత ఆరు సంవత్సరాలుగా ఇవాళ,రేపు అని కాలం వెళ్లదీసుకుంటున్నాడని ఓపిక నశించిన బాధితులు మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.రియల్ వ్యాపారి సుభాష్‌రెడ్డి పై పోలీసులు పలుసెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కాళేశ్వరం కాలువలో పోయిన భూమికి ప్రభుత్వం నుంచి వచ్చిన నష్టపరిహారాన్ని సైతం సుభాష్ రెడ్డి తీసుకున్నాడని బాధితులు వాపోతున్నారు.ఇంతే కాకుండా ఈ సుభాష్ రెడ్డి అనే వ్యక్తి గతంలో మేడ్చల్ మండలంలోని లింగాపూర్, మైసిరెడ్డి పల్లి,రావల్కోల్ గ్రామాల్లో వెంచర్లు చేసి అమాయక ప్రజలను మోసం చేసినట్టు ఆరోపిస్తున్నారు.

## గ్రాడ్యుయేట్ ఎన్నికల కోసం కమలం, హస్తం వ్యూహాలు

హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఎమ్మెల్సీ ఎన్నికల వేడి ప్రారంభం కాబోతోంది. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్, అలాగే వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గాల స్థానాల గడువు 2027 మార్చి నాటితో ముగియనుండటంతో, కేంద్ర ఎన్నికల సంఘం మరో రెండు మూడు నెలల్లోనే కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియకు శ్రీకారం చుట్టేందుకు సమాయత్తమవుతోంది. రాజకీయ పార్టీల్లో అభ్యర్థుల ఎంపిక, ఓటర్ల నమోదు బాధ్యతలపై ముందస్తు చర్చలు జోరందుకున్నాయి. సాధారణంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోరు అనగానే కేవలం ఓటింగ్ కాకుండా, దానికి ముందు ఓటర్లుగా పట్టభద్రులను సంతృప్తికరంగా నమోదు చేయించడమే అభ్యర్థి సగానికి పైగా గెలుపును నిర్ణయిస్తుంది. దీంతో ప్రధాన పార్టీలు రంగంలోకి దిగకముందే ఆశావహులు తమ స్థాయిలో గ్రౌండ్ వర్క్ ప్రారంభించారు.పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలు అసెంబ్లీ లేదా లోక్‌సభ ఎన్నికల తరహాలో ఉండవు. ప్రతి ఆరేళ్లకు ఒకసారి పాత ఓటర్ల జాబితా రద్దయి కొత్తగా ఫారం-18 ద్వారా ఓటర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఏ పార్టీ అయితే ముందుగానే తమ అభ్యర్థిని ఖరారు చేస్తుందో, ఆ నాయకుడే సొంత వ్యయంతో, నెట్‌వర్క్‌తో పట్టభద్రులతో ఫారాలు పూర్తి చేయించి ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేస్తారు. ఓటర్ల నమోదులో ఆధిక్యత సాధించిన అభ్యర్థికే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓట్లు పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందుకే నోటిఫికేషన్ రాకముందే టికెట్ ఆశిస్తున్న నాయకులు డిగ్రీ కళాశాలలు, ఉద్యోగుల సంఘాలు, ఐటీ కంపెనీలు , సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల వేదికగా తమ ప్రచార పర్వాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు.
అధికార కాంగ్రెస్ పార్టీలో ఈసారి అభ్యర్థుల పోటీ తీవ్రంగా ఉంది. సామ రామ్మోహన్ రెడ్డి వంటి యువ నేతలు పోటీకి రెడీ అవుతున్నారు. మరోవైపు, ఉపఎన్నికలో గెలిచిన తీన్మార్ మల్లన్న మళ్లీ పోటీకి ఇప్పటినుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. తన సోషల్ మీడియా నెట్‌వర్క్, గ్రాడ్యుయేట్ గ్రూపులతో పాటు గతంలో సంపాదించిన ఓటు బ్యాంకును నిలబెట్టుకోవడానికి ఆయన క్షేత్రస్థాయిలో కసరత్తు మొదలుపెట్టారు. మరోవైపు భారతీయ జనతా పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. పట్టభద్రులు, పట్టణ ప్రాంత విద్యావంతులు, ఉద్యోగులు సాంప్రదాయకంగా తమకే అనుకూలంగా ఉంటారనేది బీజేపీ నమ్మకం. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ స్థానంలో గతంలో ఎన్. రామచందర్ రావు విజయం సాధించిన చరిత్ర ఉండటంతో, ఈ సీటును తిరిగి కైవసం చేసుకోవాలని కమలం పార్టీ పట్టుదలతో ఉంది. సీనియర్ నాయకులతో పాటు యువ మోర్చా, విద్యార్థి సంఘాల రికార్డు ఉన్న నాయకులు ఈ సీటు నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. బీజేపీ సైతం ఓటర్ల నమోదు ప్రారంభమయ్యే నాటికే అధికారికంగా లేదా సూచనప్రాయంగా అభ్యర్థులను ప్రకటించి ఫీల్డ్‌లోకి దించాలని భావిస్తోంది.ఈ మొత్తం సమీకరణాల్లో బీఆర్ఎస్ పార్టీ వైఖరి ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. శాసనసభ, లోక్‌సభ ఎన్నికల అనంతరం గులాబీ పార్టీ తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటోంది. అయితే పట్టభద్రుల ఓటర్లలో మళ్లీ పట్టు సాధించకపోతే అర్బన్ ఓటర్లలో పార్టీ ప్రభావం తగ్గిపోతుందనే ఆందోళన బీఆర్ఎస్ అధిష్టానంలో ఉంది. మరి బీఆర్ఎస్ తరఫున పోటీ ఉంటుందా లేదా అంటే.. కచ్చితంగా అభ్యర్థులను నిలబెట్టక తప్పని పరిస్థితి. అయితే అధికార కాంగ్రెస్, దూకుడు మీదున్న బీజేపీని తట్టుకుని, ఆర్థికంగా, యంత్రాంగ పరంగా ఓటర్ల నమోదు ప్రక్రియను భుజాన వేసుకునే బలమైన అభ్యర్థిని వెతకడమే బీఆర్ఎస్‌కు పెద్ద పరీక్షగా మారింది. వాట్సాప్ గ్రూపులు, యూట్యూబ్ ఛానెళ్లు, ఫేస్‌బుక్ ఐటీ కమ్యూనిటీలలో ఇప్పటికే ఓటర్ల నమోదు అవగాహన ప్రచారాలు మొదలయ్యాయి. నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, ఉద్యోగుల పీఆర్సీ, పెన్షన్ సవరణలు వంటి అంశాలు ప్రధాన ఎన్నికల అజెండాగా మారనున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు రంగానికి చెందిన నిరుద్యోగ పట్టభద్రులు ఎటువైపు మొగ్గు చూపుతారనే అంశం గెలుపోటముల్ని నిర్ణయించనుంది. రాబోయే మార్చి నాటికి ముగిసే ఈ రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ ఎన్నికలు కేవలం ఇద్దరు ఎమ్మెల్సీలను ఎన్నుకోవడమే కాకుండా, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనపై పట్టభద్రుల తీర్పుగా, బీజేపీ అర్బన్ ఇమేజ్‌కు సవాలుగా, అలాగే బీఆర్ఎస్ పుంజుకునేందుకు లభించే అవకాశంగా మారనున్నాయి. ఓటర్ల నమోదు నాటికే అభ్యర్థులను ఖరారు చేసి వ్యూహాత్మకంగా అడుగులు వేసే పార్టీకే విజయావకాశాలు మెండుగా ఉంటాయని అనుకోవచ్చు.

# ఎస్ఐఆర్... లెక్క తేలింది

### - 56 లక్షల తొలగింపు.. పెండింగ్ లో 19 లక్షలు

హైదరాబాద్ : తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియలో తుది దశకు చేరుకుంది. ఇప్పటివరకు సుమారు 56 లక్షల మంది ఓటర్లను తొలగింపు కోసం గుర్తించగా.. మరో 19 లక్షల ఎన్యుమరేషన్ ఫారాలు ఇంకా డిజిటైజేషన్ కోసం పెండింగ్‌లో ఉన్నాయి. పూర్తిగా ఇతర ప్రాంతాలకు మారినవారు.. చనిపోయినవారు, రెండు చోట్ల ఓట్లు ఉన్నవారు, గుర్తించలేని ఓటర్లు.. ఈ తొలగింపు జాబితాలో ఉన్నారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఆగస్ట్ 10లోపు పెండింగ్ ఫారాల పరిశీలన పూర్తి అయిన తర్వాత లెక్క తేలుతుందని అధికారులు తెలిపారు.తెలంగాణలో జరుగుతున్న ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్) శరవేగంగా కొనసాగుతోంది. ఈ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఇప్పటివరకు సుమారు 56 లక్షల మంది ఓటర్లను తొలగింపు కోసం గుర్తించారు. రాష్ట్రంలోని మొత్తం 3.38 కోట్ల మంది ఓటర్లలో ఇది సుమారు 16.5 శాతం కావడం గమనార్హం. అయితే ఈ లెక్కలు ఇంకా ఫైనల్ కావని.. మిగిలిన 19 లక్షల ఫారాల పరిశీలన పూర్తి అయిన తర్వాత ఇందులో మరిన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశముందని అధికారులు స్పష్టం చేస్తున్నారు.ప్రస్తుతం దాదాపు 19 లక్షల ఎన్యుమరేషన్ ఫారాలు ఇంకా డిజిటైజేషన్‌కు పెండింగ్‌లో ఉన్నాయి. ఇవి మొత్తం ఓటర్లలో సుమారు 5.6 శాతం కావడం గమనార్హం. ఈ ఫారాల డేటా నమోదు ప్రక్రియ ఆగస్ట్ 10వ తేదీ లోపు పూర్తికానుందని అధికారులు పేర్కొన్నారు. ఆ తర్వాత ఈ ఓటర్ల వివరాలను పరిశీలించి వారు ఉంటుందో లేక తొలగింపు జాబితాలో చేర్చాలో తుది నిర్ణయం తీసుకోనున్నారు. అందువల్ల తొలగింపు జాబితాలో ఉన్న వారి సంఖ్య ఇంకా పెరగవచ్చని లేదా తగ్గవచ్చని అధికారులు స్పష్టం చేశారు.
ఇక ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా నుంచి తొలగింపు కోసం గుర్తించిన ఓటర్లలో అత్యధికంగా.. గతంలో ఉన్న ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిపోయిన ఓటర్లే ఉన్నారని అధికారులు చెబుతున్నారు. ఇలా మారిన వారి సంఖ్య సుమారు 34.2 లక్షలు ఉంటుందని.. అంటే రాష్ట్ర మొత్తం ఓటర్లలో సుమారు 10.1 శాతమని తెలుస్తోంది. అదే సమయంలో 8.9 లక్షల మంది ఓటర్లు మరణించినట్లు గుర్తించారు. మరో 6.3 లక్షల మంది వారు నమోదు చేసిన అడ్రస్‌లలో లేనివారు లేదా గుర్తించలేని వారిగా నమోదు చేశారు. మిగిలిన 6.2 లక్షల మంది డూప్లికేట్ ఓటర్లు లేదా ఇప్పటికే వేరే ప్రాంతంలో నమోదు అయినవారిగా గుర్తించారు.ఈ ఎస్ఐఆర్ ప్రక్రియలో సేకరించలేని ఎన్యుమరేషన్ ఫారాలు కూడా భారీ సంఖ్యలో ఉన్నాయని తెలుస్తోంది. మరీ ముఖ్యంగా హైదరాబాద్ మహానగర పరిధిలోని పట్టణ నియోజకవర్గాల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తున్నట్లు ఒక రిపోర్ట్ వెల్లడించింది. అదే ప్రాంతంలో డిజిటైజేషన్ కోసం ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫారాల సంఖ్య కూడా ఎక్కువగా ఉందని చెబుతోంది. అయినప్పటికీ ఇప్పటివరకు మొత్తం ఓటర్లలో 4 వంతులకు పైగా డిజిటైజేషన్ పూర్తి కావడం ఎస్ఐఆర్ ప్రక్రియ వేగంగా సాగుతోందని అర్థం అవుతోంది.

# నిజామాబాద్ కలెక్టర్ భవేష్ మిశ్రా అధ్యక్షతన సాగునీటి సలహా మండలి సమావేశం

- ఉమ్మడి జిల్లాల సమన్వయం: ఐఏబీ భేటీలో పాల్గొన్న నిజామాబాద్, కామారెడ్డి కలెక్టర్లు
- వర్చువల్‌గా హాజరైన కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్: సాగునీటిపై కీలక చర్చలు
- జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశంలో పోచారం, ఎమ్మెల్యేల కీలక వ్యాఖ్యలు
- ప్రజాప్రతినిధులు, అధికారుల ఉమ్మడి వ్యూహం: రైతాంగ రక్షణే ధ్యేయం



నిజామాబాద్, ఆగస్టు 08 : (ప్రజా కలం ప్రతినిధి)

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా రైతాంగం ప్రయోజనాలను కాపాడడమే పరమావధిగా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సమిష్టిగా కృషి చేద్దామని శాసన సభ్యులు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో శనివారం నిజామాబాద్ కలెక్టర్ భవేష్ మిశ్రా అధ్యక్షతన జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశం జరిగింది. ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా,ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డిలు విచ్చేయగా, కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ వర్చువల్ విధానం ద్వారా పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాలోని నిజాంసాగర్, శ్రీరాంసాగర్, సింగూరు,కౌలాస్ నాలా,పోచారం, రామడుగు తదితర జలాశయాలలో నీటి నిల్వల స్థితిగతులు, ఆయకట్టు పంటలకు సాగు నీటిని అందించే వెసులుబాటు, ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక, పంటల వైవిధ్యీకరణకై రైతులకు అవగాహన కల్పించడం తదితర అంశాలపై చర్చించారు. ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, వివిధ జలాశయాల ద్వారా యాసంగి పంటలకు సాగు నీటిని అందించేందుకు వీలుగా ప్రతీ సంవత్సరం రబీ సీజన్ సమయంలో జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశాలు జరిగేవని గుర్తు చేశారు.అయితే ఈసారి ఎల్ నినో ప్రభావం వల్ల రైతులు నష్టపోకుండా తగిన చర్యలు తీసుకునేందుకు వీలుగా ప్రభుత్వ సూచనల మేరకు ఖరీఫ్ సీజన్ సమయంలోనే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.ఎల్ నినో ప్రభావం వల్ల మునుముందు వర్షాలు తక్కువగా కురిసే అవకాశాలు ఉన్నందున, వరి పంట విత్తుకున్న రైతులు నష్టపోకుండా అధికారులు చొరవ చూపాలన్నారు. ఇంకా పంట వేసుకోని రైతులు ఆరుతడి పంటలు, కూరగాయలు, ఆయిల్ పామ్ సాగు చేసేలా రైతు వేదికల ద్వారా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుతం నారు ముదిరిపోయి నందున వరి నాట్లు వేసే సమయం మించిపోయిందని, ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడమే మేలు చేకూరుస్తుందని అన్నారు. వ్యవసాయ, ఉద్యానవన,నీటి పారుదల,రెవెన్యూ తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ,క్షేత్రస్థాయిలో రైతులకు అవసరమైన తోడ్పాటును అందించాలని హితవు పలికారు. నిజామాబాద్ కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ, ఇటీవల తుపాను ప్రభావంతో కొంతవరకు వర్షాలు కురిసినప్పటికీ,ఎల్ నినో కారణంగా ఆగస్టు,సెప్టెంబర్ మాసాలలో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నందున అందుబాటులో ఉన్న నీటి వనరులను ఎంతో జాగ్రత్తగా వినియోగించు కోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇప్పటికే జిల్లాలో 3.96 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి పంట వేసుకున్నారని, కమాండ్,నాన్ కమాండ్ ఏరియాలలో ఇంకనూ 45 వేల ఎకరాల విస్తీర్ణంలో పంటలు విత్తుకోవాల్సి ఉన్నందున వరికి బదులుగా జొన్న, మొక్కజొన్న, కూరగాయలు, పప్పుదినుసులు వంటి ఆరుతడి పంటలతో పాటు ఆయిల్ పామ్ సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆయిల్ పామ్ సాగు ఎంతో శ్రేయస్కరం అయినందున వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. 80 టీ.ఎం.సీల పూర్తిస్థాయి సామర్థ్యం కలిగిన శ్రీరాంసాగర్ రిజర్వాయర్ లో గత ఏడాది తరహాలోనే ఈసారి కూడా ప్రస్తుత సమయానికి 40 టీ.ఎం.సీల నీరు నిలువ ఉందన్నారు. అయితే ఈ రిజర్వాయర్ ద్వారా ఆయకట్టు పంటలకు ఏ మేరకు సాగునీటిని విడుదల చేయాలన్నది ఈ నెలాఖరు (ఆగస్టు చివరి వారం)లో రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న శివం కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారని తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టు కింద నిజామాబాద్ జిల్లాలో లక్షా 15 వేల ఆయకట్టు విస్తీర్ణం ఉందని, ఈ జలాశయంలో ప్రస్తుతం 10.78 టీ.ఎం.సీల నీరు నిలువ ఉన్నందున ఆయకట్టుకు మూడు నుండి నాలుగు తడులు సాగు నీటిని అందించేందుకు అవకాశం ఉందన్నారు. రైతులు వేసుకున్న వరి పంటను పరిరక్షించేలా, ఇంకనూ పంటలు విత్తుకోని భూములలో ఆరుతడి పంటలు, కూరగాయలు, ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా రైతులను ప్రోత్సహించేందుకు వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్ జిల్లాల తాగునీటి అవసరాలకు ఉపయోగపడుతున్న సింగూర్ రిజర్వాయర్ కు మరమ్మతులు చేపడుతున్న కారణంగా సామర్థ్యం మేరకు నీటిని నిలువ ఉంచే పరిస్థితి లేదని, ప్రస్తుతం నిలువ ఉన్న 4.140 టీ.ఎం.సీల నీటిని తాగునీటి సరఫరాకే వినియోగించాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇది 60 నుండి 90 రోజులకే సరిపోతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని వర్షాలు కురిసినట్లయితే మరో 4 టీ.ఎం.సీల వరకు వరద జలాలను సింగూర్ లో నిలువ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.తద్వారా పై మూడు జిల్లాలకు వచ్చే ఐదారు నెలల వరకు తాగునీటి సరఫరాకు ఇబ్బంది ఉండదని సూచించారు. భూగర్భ జలాలు గణనీయంగా వృద్ధి చెందేలా జిల్లాలో జలసిరి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతున్నామని తెలిపారు. కాగా, కామారెడ్డి జిల్లాలోని కౌలాస్ నాల, పోచారం ప్రాజెక్టులు పూర్తిస్థాయి నీటి మట్టాన్ని సంతరించుకున్నాయని, నిర్దేశిత ఆయకట్టుకు సాగు నీటిని అందించవచ్చని అన్నారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న నీటి వనరులను ఎంతో జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఎక్కడ కూడా చెరువులకు గండ్లు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. బోరుబావులపై ఆధారపడి అత్యధిక మంది రైతులు పంటలు సాగు చేస్తున్నందున భూగర్భ జలాలు వృద్ధి చెందేలా వాటర్ షెడ్ కార్యక్రమాలను విరివిగా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ, నిజాంసాగర్ చివరి ఆయకట్టు ప్రాంతంగా ఉన్న ఆర్మూర్ నియోజకవర్గానికి కాలువలు సక్రమంగా లేక సాగర్ జలాలు అందడం లేదని అన్నారు.కేవలం గుత్ప ఎత్తిపోతల పథకం ద్వారా 40వేల ఎకరాలకు సాగు నీరు అందుతోందని తెలిపారు.దీనివల్ల అనేకమంది బతుకుదెరువు కోసం గల్ఫ్ కు వలస వెళ్ళారని,ప్రస్తుతం సాగునీటిని అందించకపోతే మరింత మంది గల్ఫ్ బాట పట్టే ప్రమాదం ఉందన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని ఆర్మూర్,ఆలూర్, నందిపేట తదితర మండలాల లోని ఆయకట్టుకు ఎత్తిపోతల ద్వారానైనా సాగు నీటిని అందించాలని కోరారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ,ఎల్ నినో పరిస్థితులను సవాల్ గా స్వీకరిస్తూ,అన్ని వర్గాల వారిని దీని ప్రభావం బారి నుండి కాపాడేలా అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని సూచించారు. తుపాను ప్రభావం వల్ల ఇటీవల కురిసిన వర్షాలు కొంత ఉపశమనం కలిగించాయని, అందుబాటులోకి వచ్చిన నీటి వనరులను వృథా కాకుండా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఆర్.ఓ గీత, ఇరిగేషన్,గ్రౌండ్ వాటర్,వ్యవసాయ, ఉద్యానవన తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పాలెం PM SHRI పాఠశాల విద్యార్థుల పోలీస్ స్టేషన్ సందర్శన

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 08:

విద్యార్థులకు చట్టాలు, శాంతిభద్రతలపై అవగాహన కల్పించడంలో భాగంగా నిజామాబాద్ జిల్లా పాలెం గ్రామంలోని PM SHRI పాఠశాల విద్యార్థులు శనివారం మోర్తాడ్ మండల పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల, ఉ




పాధ్యాయుల ఆధ్వర్యంలో ఈ క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు స్టేషన్‌లోని వివిధ విభాగాలను విద్యార్థులకు చూపిస్తూ, వాటి పనితీరును వివరించారు. సమాజంలో పోలీసుల విధులు, ప్రజల భద్రతకు వారు తీసుకునే చర్యలు, మరియు అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను ఎలా సంప్రదించాలనే విషయాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎంతో ఆసక్తితో పోలీసులను అడిగి పలు విషయాలను తెలుసుకున్నారు. చిన్నతనం నుంచే పోలీస్ వ్యవస్థపై, చట్టాలపై అవగాహన కలిగి ఉండటం వల్ల విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారని, ఇలాంటి కార్యక్రమాలు వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాంపూర్‌లో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం

నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 08:

సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ అర్బన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిచ్ పల్లి మండలం రాంపూర్ గ్రామంలో రాజకీయ శిక్షణ తరగతులు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ శిబిరాన్ని పార్టీ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ ప్రారంభ ఉపన్యాసం చేస్తూ ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సెషన్లలో పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు ఎం.హన్మేష్, ఎస్.ఎల్ పద్మ హాజరై 'మార్క్సిస్టు తత్వశాస్త్రం', 'రాజకీయ అర్థశాస్త్రం' అనే అంశాలపై పార్టీ శ్రేణులకు సమగ్రంగా బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచ పరిణామాలను, సమాజంలో జరుగుతున్న నిత్య సంఘటనలను ప్రతి ఒక్కరూ మార్క్సిస్టు దృక్పథంతో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పూర్వ తత్వవేత్తలు కేవలం ప్రపంచం గురించి వివరిస్తే, కారల్ మార్క్స్ మాత్రమే తన గతితార్కిక భౌతికవాద సిద్ధాంతం ద్వారా ఈ ప్రపంచాన్ని అభివృద్ధి కరంగా ఎలా మార్చవచ్చో ఆచరణాత్మకంగా వివరించారని గుర్తుచేశారు.



మానవ పరిణామ క్రమంలో శ్రమ అనేది అత్యంత కీలక పాత్ర పోషించిందని, ఈ జగత్తును నిర్మించిన శ్రామికులే ప్రపంచ నిర్మితలని వారు కొనియాడారు. సమాజంలో దోపిడీ, పీడనలు లేని శ్రామిక రాజ్యం రావాలని, అదే యావత్ మానవాళి సమస్యలకు అంతిమ పరిష్కారమని వారు స్పష్టం చేశారు.

అటువంటి శ్రామిక రాజ్య స్థాపన కోసం సాగే పోరాటాలలో రాజకీయ అధ్యయనం అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తుందని శ్రేణులకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ ఊడిగంపై మండిపాటు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీవ్రమైన ప్రజా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తోందని వారు ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ.. దేశంలోని సామాన్య ప్రజలను, కార్మికులను, రైతులను కట్టుబానిసలుగా మారుస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు చరమగీతం పాడాలంటే దేశంలో బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలను, కార్మికులను రాజకీయంగా చైతన్యం చేయడం ద్వారానే ఏ ఉద్యమమైనా జయప్రదమౌతుందని వారు పేర్కొన్నారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎం.నరేందర్, జిల్లా నాయకులు వెంకన్న, రాజేశ్వర్, గంగాధర్, మల్లేష్, రవీందర్, సుధాకర్, కిషన్, మురళి, సంధ్యారాణి, నాగమణి, గంగమల్లు, నారాయణ, సాయరెడ్డి, గణేష్, అనిల్, అశుర్, సాయిబాబా, నసీర్, సృజన్, అమూల్య, వైష్ణవి, ఒడ్డెన్న తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కుకునూరు పాఠశాలల్లో ఘనంగా బోనాల ఉత్సవాలు

నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 08:

కుకునూరు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో బోనాల పండుగ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో బోనాలను నెత్తిన పెట్టుకుని వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల మైదానంలో కొలువై ఉన్న పెద్ద పోచమ్మ తల్లి సమక్షంలో విద్యార్థులు బోనాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాఠశాల నుండి గ్రామంలోకి విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామ కూడలి వద్దకు చేరుకుని బోనాలను దించి, అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. బోనాల పాటలకు విద్యార్థులు వేసిన నృత్యాలు గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రదర్శనను గ్రామ ప్రజలు ప్రశంసించారు. ఊరేగింపు అనంతరం తిరిగి పాఠశాల ఆవరణకు చేరుకుని పెద్ద పోచమ్మ గుడి వద్ద బోనాలను సమర్పించడంతో ఉత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి చరణ్, ఉపాధ్యాయులు పతాని గంగాధర్, నరేందర్, తేజస్విని, స్రవంతి, చరణ్ దాస్, మల్కన్నా, నాగేంద్ర, అశోక్, రామకృష్ణ మరియు విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జెడ్పీహెచ్ఎస్ పాలెం పాఠశాలలో ఘనంగా తెలంగాణ బోనాల వేడుకలు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 08:

స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాలెం పాఠశాలలో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల ప్రతీక అయిన బోనాల ఉత్సవాలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాఠశాల విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులు ధరించి, తలపై బోనాలతో తరలివచ్చారు. మరికొందరు విద్యార్థులు పోతరాజుల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. డప్పు చప్పుళ్లకు అనుగుణంగా విద్యార్థులు చేసిన పోతరాజుల విన్యాసాలు, నృత్యాలు అందరినీ ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ రాధా రవి, ఉప సర్పంచ్ శ్రీనివాస్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చదువుతో పాటు విద్యార్థులకు చిన్నతనం నుంచే మన సంస్కృతి, సాంప్రదాయాలపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. అద్భుతమైన ప్రతిభను కనబరిచిన విద్యార్థులను వారు ప్రత్యేకంగా అభినందించి, ప్రోత్సహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లెపాటి వేణుగోపాల రావు పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు మహేష్ కుమార్, చంద్రశేఖర్, నరసింహస్వామి, రాజేందర్, త్రివేణి, జయశ్రీ, మమత, నచ్చయ్య మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ముంబైలో గద్దర్ ప్రజా వాగ్గేయకారుడికి నివాళి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 08:

ప్రజా వాగ్గేయకారుడైన కామ్రేడ్ గద్దర్ కు ముంబైకర్లు ఆట మాట పాటలతో ఘనంగా నివాళి అర్పించారు. గద్దర్ అభిమానుల బృందం ఆధ్వర్యంలో శుక్రవారం పశ్చిమ గోరేగావ్ ఆంధ్రా ప్రజా సంఘంలో గద్దర్ 3వ సంస్మరణ సభ జరిగింది. ఇందులో అనేక కార్మిక, సామాజిక, సాంస్కృతిక గాయకులు నాయకులు పాల్గొన్నారు. ఆరంభంలో వాగ్గేయకారుడికి



లక్కంపెల్లి స్వామి, మండల గురునాథ్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గద్దర్న ముంబై వలసజీవుల కోసం తపన పడేవారు. తమ సమస్యలపై అనేక పాటలు పాడి చైతన్య పర్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఆనాడు అంబేద్కర్ చెప్పినట్లు ఈ దేశంలో బ్రాహ్మణీజానికి బౌద్ధానికి మధ్య జరిగిన యుద్ధమే "భారతదేశ అసలు చరిత్ర" అని చెప్పిన దానిని, గద్దర్ తన చివరి క్షణాల్లో సమతవాద బౌద్ధ ధర్మాన్ని స్వీకరించి ప్రచారం ప్రసారం చేశారు. ఆయన ఆశయాల్ని మనమందరం ముందుకు తీసుకెళ్లాల్సిన అవసర ముందన్నారు. గద్దర్న యాదిలో కళాకారులు అనేక పాటలతో సభను ఉర్రూత లూగించారు. కార్మిక నేతైలైన కడారి కృష్ణ, రవీందర్ సిరిపంగి, పరమేశ్ గౌడ్, లింగంపల్లి శ్యాం, నరేష్ దుబ్బాక, ఒంటేపాక సుధాకర్, ఎర్ర గాలయ్య, ప్రభు, ఉరపాక ముత్తయ్య, బూడిద కృష్ణయ్య, జె.ఎస్ మూర్తి, ఎంటిజెఏసి ప్రముఖులు మూలనివాసి మాలజీ పాల్గొన్నారు. సభకు ఎలిజల శ్రీనివాస్ రజక వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

# కోటక్ మ్యూచువల్ ఫండ్ నుంచి 'డైవర్సిఫైడ్ ఈక్విటీ ఆల్ క్యాప్ ఓమ్ని ఎఫ్ఓఎఫ్'

**ముంబయి, ఆగస్టు 6 (ప్రజా కలం ప్రతినిధి)**

వివిధ మార్కెట్ క్యాప్ విభాగాల్లో పెట్టుబడులకు అవకాశం కల్పించేలా కోటక్ మహీంద్రా అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (కోటక్ మ్యూచువల్ ఫండ్) కొత్త పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. 'కోటక్ డైవర్సిఫైడ్ ఈక్విటీ ఆల్ క్యాప్ ఓమ్ని ఎఫ్ఓఎఫ్' పేరుతో ఓపెన్ ఎండెడ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ పథకాన్ని ప్రారంభించింది.

ఈ పథకం నూతన ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) ఆగస్టు 5న ప్రారంభమై.. ఆగస్టు 19న ముగియనుంది. ఈ ఫండ్ ద్వారా లార్జ్‌క్యాప్, ఫ్లెక్సీక్యాప్, మల్టీక్యాప్, లార్జ్ అండ్ మిడ్‌క్యాప్, మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ విభాగాలకు చెందిన యాక్టివ్, పాసివ్ మ్యూచువల్ ఫండ్ పథకాల యూనిట్లలో పెట్టుబడులు పెట్టనున్నారు.

మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా కేటాయింపులు

వివిధ మార్కెట్ క్యాప్ విభాగాలు ఒక్కో మార్కెట్ చక్రంలో భిన్నంగా రాణించే అవకాశం ఉంటుంది. ఒక దశలో లార్జ్‌క్యాప్ కంపెనీలు ముందంజలో ఉంటే.. మరో దశలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లు మెరుగైన పనితీరు కనబరచవచ్చు. ఈ నేపథ్యంలో అన్ని విభాగాల్లో సమతుల్యంగా పెట్టుబడులు కొనసాగించడమే లక్ష్యంగా ఈ ఫండ్‌ను రూపొందించినట్లు సంస్థ తెలిపింది.

యాక్టివ్ మేనేజ్‌మెంట్, పాసివ్ ఇన్వెస్టింగ్ విధానాలను కలిపి ఈ ఫండ్ నిర్వహించనున్నారు. మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా వివిధ అండర్‌లైయింగ్ పథకాల్లో పెట్టుబడుల కేటాయింపులను ఫండ్ మేనేజర్లు ఎప్పటికప్పుడు సమీక్షించి, అవసరమైన మేరకు మార్పులు చేస్తారు. తద్వారా ఒకే పెట్టుబడి సాధనం ద్వారా వివిధ మార్కెట్ క్యాప్ విభాగాల్లో వైవిధ్యమైన ఎక్స్‌పోజర్ పొందే అవకాశం ఉంటుందని సంస్థ పేర్కొంది.

దీర్ఘకాలిక సంపద సృష్టే లక్ష్యం

ఈ పథకం ప్రధానంగా దీర్ఘకాలిక మూలధన వృద్ధిని లక్ష్యంగా చేసుకుంది. మార్కెట్‌లో వివిధ విభాగాల మధ్య నాయకత్వం మారుతూ ఉండే పరిస్థితుల్లో.. వైవిధ్యమైన పెట్టుబడుల ద్వారా అవకాశాలను అందిపుచ్చుకోవడమే ఉద్దేశమని కోటక్ మ్యూచువల్ ఫండ్ తెలిపింది. కోటక్ మహీంద్రా అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ నీలేశ్ షా మాట్లాడుతూ.. భారత వృద్ధి కథలో ఈక్విటీ మార్కెట్‌లోని వివిధ విభాగాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. లార్జ్‌క్యాప్, మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ విభాగాల మధ్య మార్కెట్ నాయకత్వం మారుతుంటుందని, అందువల్ల దీర్ఘకాలిక సంపద సృష్టికి వైవిధ్యమైన పెట్టుబడులు అవసరమని పేర్కొన్నారు. ఫండ్ మేనేజర్ దేవేందర్ సింఘాల్ మాట్లాడుతూ.. వివిధ మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా యాక్టివ్, పాసివ్ పెట్టుబడి విధానాల ప్రయోజనాలను కలిపి వినియోగించడమే ఈ ఫండ్ ఉద్దేశమని చెప్పారు. మార్కెట్ మార్పులకు అనుగుణంగా అండర్‌లైయింగ్ పథకాల కేటాయింపుల్లో సౌలభ్యాన్ని కొనసాగిస్తూ వైవిధ్యమైన పోర్ట్‌ఫోలియో నిర్మించనున్నట్లు తెలిపారు.

కనీస పెట్టుబడి

ప్రారంభ పెట్టుబడి: రూ. 1,000

అదనపు పెట్టుబడి: రూ. 500

ఎస్ఐపీ: రూ. 500

ఎస్ఐపీకి కనీసం 2 వాయిదాలు ఉండాలి.

గమనిక: మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు మార్కెట్ రిస్క్‌కు లోబడి ఉంటాయి. గత పనితీరు భవిష్యత్తులోనూ కొనసాగుతుందని హామీ లేదు. పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవాలని సంస్థ సూచించింది.

# క్రైస్తవులు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

## క్రైస్తవ వ్యాపారవేత్తల మహాసభ..

## నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ డాక్టర్ శాం పాల్

కంటోన్మెంట్:ఆగష్టు 8:ప్రజాకలం ప్రతినిధి

క్రైస్తవులు వ్యాపారవేత్తలుగా ఎదిగినప్పుడే సమాజంలో అన్ని రకాల అండదండలు లభిస్తాయని నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (ఎన్‌సిసి) తెలంగాణ రాష్ట్ర



అధ్యక్షులు డాక్టర్ శాం పాల్ పిలుపు నిచ్చారు. శనివారం సికింద్రాబాద్‌లోని అమృతవాణి లో ఎన్‌సిసి బిజినెస్ వింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారాల విస్తరణకు తీసుకోవాల్సిన చర్యలు, అందుబాటులో ఉన్న అవకాశాలపై నాయకులు విస్తృతంగా చర్చించారు. ఇటీవల కాలంలో క్రైస్తవులపై దాడులు పెరిగిపోతున్నాయని, ఆర్థికంగా, సామాజికంగా బలం పుంజుకున్నప్పుడే వీటిని ఎదుర్కోగలమన్నారు. ఈ క్రమంలోనే రాబోయే సెప్టెంబర్ మాసంలో మరింత పెద్ద ఎత్తున క్రైస్తవ వ్యాపారవేత్తల మహాసభను ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి బిజినెస్ వింగ్ మహిళా అధ్యక్షురాలు వయోలా, రాష్ట్ర కార్యదర్శి బక్క ఏలీయా, నాయకులు ఎస్తేర్ రాణి, ప్రియ, స్వర్ణ, ప్రీతి, బక్క ఏబెల్, సురేష్ బాబు, అబ్రహాం, శ్రీధర్ రెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లాలో 1591కి చేరిన పోలింగ్ కేంద్రాలు: కలెక్టర్ భవేష్ మిశ్రా

నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 08:

కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా వెల్లడించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీ.సీ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియలో భాగంగా ఓటర్ల సంఖ్య, ఇతర ప్రాతిపదికలను పరిగణనలోకి




తీసుకుని ముసాయిదా జాబితాను రూపొందించినట్లు తెలిపారు. గతంలో జిల్లాలో 1565 పోలింగ్ కేంద్రాలు ఉండగా, హేతుబద్ధీకరణ అనంతరం ఆ సంఖ్య 1591 కి చేరిందని స్పష్టం చేశారు.

నియోజకవర్గాల వారీగా కొత్త కేంద్రాల వివరాలు ముసాయిదా జాబితా ప్రకారం జిల్లాలో కొత్తగా 28 పోలింగ్ కేంద్రాల ఏర్పాటును ప్రతిపాదించగా, బాన్సువాడ సెగ్మెంట్ పరిధిలో రెండు కేంద్రాలను తొలగించాలని నిర్ణయించారు.

కొత్తగా ప్రతిపాదించిన కేంద్రాలలో

ఆర్మూర్ నియోజకవర్గం: 12

బోధన్ నియోజకవర్గం: 09

నిజామాబాద్ రూరల్: 03

బాల్కొండనియోజకర్గం: 03

బాన్సువాడ నియోజకవర్గం:01

ఉన్నాయి.

ఈ సమావేశంలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పురోగతిపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ వివరించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, నిజామాబాద్, బాన్సువాడ ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రవీందర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు మరియు వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షానికి ఒక న్యాయం, అధికార పక్షానికి ఒక న్యాయమా?

## - కాటేదాన్‌లో బీఆర్ఎస్ ఫ్లెక్సీల తొలగింపుపై

## - డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ ఆగ్రహం





రాజేంద్రనగర్, ఆగస్టు 08, ప్రజా కలం:

రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలను జీహెచ్ఎంసీ అధికారులు తొలగించడంపై కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ తీవ్రంగా స్పందించారు. శుక్రవారం అధికారులు బీఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలను తొలగించిన ఘటనపై ఆయన మాట్లాడుతూ, "ఫ్లెక్సీలు తొలగించినంత మాత్రాన బీఆర్ఎస్ పార్టీకి కానీ, కేసీఆర్ గారికి కానీ, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డికి కానీ ప్రజాదరణ తగ్గదు" అని బీఆర్ఎస్ శ్రేణులు స్పష్టం చేశాయని తెలిపారు."పైనుంచి పెద్దల ఆదేశాలతో తొలగిస్తున్నామని జీహెచ్ఎంసీ అధికారులు, పోలీసులు చెబుతున్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ అనధికార ఫ్లెక్సీలను తొలగించకుండా కేవలం బీఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలను మాత్రమే ఎందుకు తొలగిస్తున్నారు?" అని వెంకటేష్ ప్రశ్నించారు. గతంలోనూ ఇదే తరహాలో బీఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలను జీహెచ్ఎంసీ అధికారులు తొలగించారని, అదే సమయంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ఫ్లెక్సీలను ఎందుకు తొలగించలేదని ఆయన నిలదీశారు. "కేవలం బీఆర్ఎస్ అంటేనే మీకు వణుకునా? అధికారం శాశ్వతం కాదు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. ఈ ఫ్లెక్సీల తొలగింపు చర్య ప్రభుత్వ దిగజారుడు తనానికి నిదర్శనం" అని వెంకటేష్ ధ్వజమెత్తారు.

# సంగారెడ్డిలో ఘనంగా మాదిగ సంఘం బోనాల ఊరేగింపు... పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి ప్రతినిధి ఆగస్టు 08( ప్రజా కలం ): సంగారెడ్డి జిల్లా కేంద్రంలో



మాదిగ సంఘం ఆధ్వర్యంలో శనివారం నాడు బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఐబీ నుంచి ప్రారంభమైన ఊరేగింపులో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాదిగ సంఘం నాయకులను ఆప్యాయంగా పలకరించి, వారితో కలిసి ఉత్సాహంగా గడిపారు. బోనాల ఊరేగింపులో దేవతామూర్తుల వేషధారణలు, డప్పు చప్పుళ్లు, మహిళల నృత్యాలు, పోతురాజుల విన్యాసాలు, డీజే, ప్రత్యేక బ్యాండ్ ఆకట్టుకున్నాయి. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కోరుకున్నారు. అనంతరం అస్తబాల్ ఎల్లమ్మ తల్లికి బోనాలను సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మాజీ సీడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, చింత సాయినాథ్, కౌన్సిలర్ నాని, చక్రపాణి, మధుసూదన్ రెడ్డి, కసిని శ్రీకాంత్, కసిని చందుతో పాటు మహిళలు, యువకులు, మాదిగ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చౌట్‌పల్లిలో రైతులకు అవగాహన సదస్సు: తక్కువ నీటితో సాగు చేసే పంటలపై అవగాహన

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)ఆగస్టు 08:

వర్షాభావ పరిస్థితులను తట్టుకునేలా రైతులు తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంపిక చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలం చౌట్‌పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం వల్ల ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసే పరిస్థితులు లేవని, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని తెలిపారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక, సాగు విధానాల్లో తగిన మార్పులు చేసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని రైతులకు వివరించారు. రైతులు నీటి లభ్యతను బట్టి వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఇంజనీర్ (ఏఈ) సుమన్, వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) పద్మతో పాటు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రామం మనదే బాధ్యత మనదే అనే నినాదంతో ముందుకు వెళ్తేనే గ్రామ అభివృద్ధి సాధ్యం

## - పెద్ద పర్వతాపూర్ సర్పంచ్ ఈగల సంతోష బాలరాజ్







బొమ్మలరామారం, ఆగస్టు 08 (ప్రజా కలం)

గ్రామ అభివృద్ధి పై ప్రజలలో అవగాహన పెంచుతూ చైతన్యం తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉందని ఆదర్శ గ్రామ నిర్మాణ పథకం మేనేజర్ మంజుల అన్నారు మండలంలోని పెద్ద పర్వతాపూర్ గ్రామంలో ఆదర్శ గ్రామ నిర్మాణ పథకం కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ బాల వికాస్ ద్వారా గత 40 సంవత్సరాలుగా పలు గ్రామాభివృద్ధి పదకాలను ప్రారంబించి వాటిని కొనసాగిస్తూ లక్షలాది మందికి లబ్దిని చేకూరుస్తుంది అని అన్నారు గ్రామాల్లో స్థిరమైన మార్పు కొరకు నాయకులంతా కలిసి ఒకే ఆశయంతో పనిచేయాలని,ప్రజలను కలుపుకొని గ్రామాభివృద్ధిని సాధించాలని అని అన్నారు ఒక్కరుగా చేయలేనిది అందరు కలిస్తే సాధ్యం అవుతుంది అని అన్నారు గ్రామం ఆదర్శ గ్రామంగా మారాలంటే నాయకులంత ఐకమత్యంతో పార్టీలకు,కుల మత వర్గాలకు అతీతంగా కలిసి పనిచేయాలి అని పిలుపునిచ్చారు గ్రామం మనది బాధ్యత మనదే అనే ఉద్దేశంతో ప్రజలలో అవగాహన పెంచుతూ చైతన్యం పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆదర్శ గ్రామ నిర్మాణ పథకం మేనేజర్ మంజుల అన్నారు. పెద్ద పర్వతాపూర్ సర్పంచ్ ఈగల సంతోషబాలరాజ్ గ్రామసభను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ ఈ సంస్థ మా గ్రామాన్ని దత్తత తీసుకున్నందుకు మాకు సంతోషంగా ఉంది అని అన్నారు గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పదంతో పాటు ఆదర్శంగా తీర్చిదిద్ది ప్రజలు మాకిచ్చిన ఈ అవకాశం ద్వారా వారి రుణాన్ని తీర్చుకుంటామని అన్నారు అలాగే గ్రామ పంచాయతి నుండి సంస్థకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు ఈ సమావేశంలో ప్రాజెక్ట్ సీనియర్ కోఆర్డినేటర్ వసంత,ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రమేష్,మండల డెవలప్మెంట్ ఏజెంట్ బోయిన్ పల్లి రమేష్ నాయక్, గ్రామ ఉప సర్పంచ్ జింక నరేందర్,వార్డు సభ్యులు, పంచాయతి సెక్రెటరీ, గ్రామ పెద్దలు,మహిళలు,యువత, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బోనాల పండగకి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు కి ఆహ్వానం

## చైర్మన్ నల్ల చిన్న మల్లయ్య

భుదాన్ పోచంపల్లి ఆగష్టు 8 (ప్రజా కలం )

రేణుక ఎల్లమ్మ దేవాలయం బోనాల పండగకి చైర్మన్ నల్ల చిన్న మల్లయ్య ఆధ్వర్యంలో పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు లను ఆహ్వానించడం జరిగింది. శనివారం చైర్మన్ నివాసంలో పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో నాలుగో వార్డ్ లో రేణుక ఎల్లమ్మ బోనాల పండక్కి ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గుర్రు దానయ్య, డైరెక్టర్లు పోతగాళ్ల నరహరి, ఎర్ర బిక్షపతి,కుక్క బాలరాజ్,చెరుకు వెంకటేశం, కొమ్ము ఉషయ్య, ఎడ్ల లింగస్వామి,మూటపురం రవి,పోతగల రాజు, కరగల్ల రాములు,నల్ల శ్రీను, పెద్దల బాలయ్య, ,ఓరుగంటి రాకేష్,కాలనీ వాసులు కొమ్ము లక్ష్మణ్, నల్ల నాగేష్, చెరుకు నరేష్,సుధాకర్, శివ పాల్గొన్నారు.



## టికెఆర్ కాలేజ్‌లో జాతీయ స్థాయి క్వాంటుం అరేనా హ్యాకేతోన్ 2026' ఘనంగా ప్రారంభం

### కళాశాల సెక్రటరీ హరినాథ్ రెడ్డి ట్రెజరర్ అమర్నాథ్ రెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 08, (ప్రజా కలం):

టికెఆర్ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం సంయుక్తంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి క్వాంటుం అరేనా హ్యాకేతోన్ 2026 కార్యక్రమం ఆగస్టు 6 నుండి 8 వరకు మూడు రోజుల పాటు ఘనంగా ప్రారంభమైంది. కళాశాల సెక్రటరీ హరినాథ్ రెడ్డి ట్రెజరర్ అమర్నాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఈ హ్యాకథాన్‌ను ప్రారంభించారు.వివిధ రాష్ట్రాల నుండి సుమారు 1500 మంది విద్యార్థులు ఈ



పోటీలో పాల్గొంటున్నారు. విద్యార్థుల సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యం మరియు వినూత్న ఆలోచనలను వెలికితీయడంతో పాటు, పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలకు ఆధునిక సాంకేతిక పరిష్కారాలను కనుగొనే లక్ష్యంతో ఈ హ్యాకథాన్ నిరంతరాయంగా 36 గంటల పాటు కొనసాగనుంది.

వివిధ రంగాల నిపుణుల బృందాల మార్గదర్శకంలో విద్యార్థులు తమ ఆలోచనలకు వినూత్న నమూనాలను రూపొందించి అభివృద్ధి చేయనున్నారు. జాతీయ స్థాయిలో పోటీ స్ఫూర్తిని పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.మూడు రోజుల పాటు ఇంత భారీ ఎత్తున కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు టి కె ఆర్ కాలేజీ యాజమాన్యం విద్యార్థులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా సెక్రటరీ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ క్వాంటుం అరేనా హ్యాకేతోన్ 2026 ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న యువ ఇంజనీర్లు, పరిశోధకులు ఒకే వేదికపై తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం లభిస్తుంది. భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధికి దోహదపడే కొత్త ఆవిష్కరణలకు ఇది బాటలు వేస్తుంది. ఇంజనీరింగ్ రంగంలో వస్తున్న కొత్త మార్పులకు అనుగుణంగా ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరం. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామస్వామి రెడ్డి , వివిధ విభాగాధిపతులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, వాలంటీర్లు నిర్వాహక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ కాలనీ డివిజన్ లో డ్రైనేజ్ సమస్యకు పరిష్కారం

### భగత్ సింగ్ నగర్, ఇందిరహిల్స్ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### డాక్టర్స్ కాలనీ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్

మహేశ్వరం, ఆగస్టు 08, ప్రజా కలం :

మహేశ్వరం నియోజకవర్గం డాక్టర్స్ కాలనీ డివిజన్ పరిధిలో భగత్ సింగ్ నగర్ ఇందిరహిల్స్ ప్రాంతాల ప్రజలు గత కొన్ని రోజులుగా డ్రైనేజ్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురుగునీరు రోడ్లపై నిలవడంతో దుర్వాసన, దోమలు పెరిగి స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ విషయాన్ని తెలుసుకున్న వెంటనే డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్, ఇమ్రాన్ అలీ కొయ్యడ జనార్ధన్ గౌడ్ స్పందించారు. వారు వెంటనే మున్సిపల్ సిబ్బందిని సంఘటన స్థలానికి పిలిపించి, సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.



అధికారులతో మాట్లాడి డ్రైనేజ్ లైన్లను శుభ్రం చేయించి, సమస్యకు తక్షణ పరిష్కారం చూపించారు.సమస్య పరిష్కారమైనందుకు స్థానిక ప్రజలు అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సమస్యలపై ఇదే విధంగా స్పందించి పరిష్కరిస్తామని అధ్యక్షులు హామీ ఇచ్చారు.

## బాల నేరస్థుడి అరెస్ట్ రూ.5 లక్షల వాహనాలు స్వాధీనం

### తొమ్మిది వాహన చోరీ కేసులను చేదించిన ఆర్జీఐఏ పోలీసులు

శంషాబాద్, ఆగస్టు 8, ప్రజా కలం :

రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఆర్జీఐఏ పోలీసులు వరుస వాహన చోరీల ముఠాను పట్టుకున్నారు. ఈ కేసుల్లో 15 ఏళ్ల బాల నేరస్థుడు ఉండడం కలకలం రేపింది.పోలీసులు తెలిపిన ప్రకారం, నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణం, టీచర్స్ కాలనీకి చెందిన జె. అఖిరానందన్ (15), తండ్రి రాఘవేందర్ కుమారుడు ఈ చోరీలకు పాల్పడినట్లు తేలింది. బాలుడు ఇంటి వద్దే ఉంటూ నగరంలోని వివిధ ప్రాంతాల్లో వాహనాలను దొంగిలిస్తున్నాడు.విచారణలో అతను హైదరాబాద్ నగరంలోని 9 పోలీస్ స్టేషన్ పరిధుల్లో చోరీలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. ఎక్కడెక్కడ చోరీలు? ఆర్జీఐఏ 1 కేసు, గచ్చిబౌలి 1 కేసు,టప్పాచబుత్రా 1 కేసు,పంజాగుట్ట 2 కేసులు,జూబ్లీహిల్స్ 1 కేసు టోలిచౌకి 1 కేసు,ఎస్.ఆర్.నగర్ 1 కేసు, ఐఎస్ సదన్ 1 కేసు స్వాధీనం చేసినవి నిందితుడి వద్ద నుంచి సుమారు రూ.5 లక్షల విలువైన చోరీ వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కేసు ఛేదించిన అనంతరం బాల నేరస్థుడిని అదుపులోకి తీసుకుని, జువైనెల్ జస్టిస్ చట్టంలి ప్రకారం తదుపరి చర్యలు చేపట్టినట్లు ఆర్జీఐఏ పోలీసులు వెల్లడించారు.విమానాశ్రయం పరిసరాల్లో వాహన చోరీలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ అరెస్ట్‌తో పోలీసులు ఉపశమనం వ్యక్తం చేశారు.

## హైడ్రా లో కాంట్రాక్టు ఉద్యోగాల భర్తీ

- డీఆర్ఎఫ్ అసిస్టెంట్లు,డ్రైవర్ల పోస్టు..
- రాత పరీక్ష లేదు,శారీరక సామర్థ్య పరీక్ష..
- సరూర్ నగర్ స్టేడియంలో ఎంపిక ప్రక్రియ..
- రెండు రోజుల పాటు శారీరక సామర్థ్య పరీక్షలు..
- ఉద్యోగాల కోసం తరలివచ్చిన నిరుద్యోగులు..
- సౌకర్యాలు లేక ఇబ్బందులు పడిన అభ్యర్థులు...
- సంయమనం పాటించి యువత ..



హైదరాబాద్, ఆగస్టు 8 (ప్రజా కలం ప్రతినిధి)

హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ , డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ విభాగంలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఖాళీలను భర్తీ చేసేందుకు తలపెట్టిన కార్యాక్రమానికి మంచి స్పందన లభించిందని అధికారులు తెలిపారు.మొ త్తం 150 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయగా..100 డీఆర్ఎఫ్ అసిస్టెంట్ , 50 హెవీ వెహికల్ డ్రైవర్ పోస్టుల నియామకం చేపట్టారు.సరూర్ నగర్ స్టేడియంలో శనివారం ఎంపిక ప్రక్రియను హైడ్రా నిర్వహించగా... వేలాది మంది అభ్యర్థులు రావడంతో వారి నుంచి దరఖాస్తులు స్వీకరించి, ఫిజికల్ టెస్టు కోసం టోకెన్లు జారీ చేసినట్లు వెల్లడించారు.టోకన్ లకోసం వేలాది మంది ముందుకు రావడానికి ప్రయత్నించగా ..వారిని నియంత్రించడంలో ఓ అధికారి అసహనానికి గురై పరుషంగా మాట్లాడినట్లు తెలిపారు. దీనితో అభ్యర్థులు ఆ అధికారి తీరు పై అసనం వ్యక్తం చేశారు.దీనితో విషయం తెలుసుకున్న హైడ్రా అధికారులు జోక్యం చేసుకుని అభ్యర్థులకు సర్ది చెప్పడంతో సమస్య సద్దుమనిగిందన్నారు. యువత అర్థం చేసుకొని అదికారులకు సహకారం అందించడంతో ఎంపిక ప్రక్రియ సజావుగా సాగిందన్నారు.. ఎంపిక ప్రక్రియకహ మూడు వేల మందికి చిలుకు అభ్యర్థులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. మొదట్లో కాస్త ఇబ్బంది ఎదురైనా అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తామని, అందరికీ శారీరక పరీక్షలకు అవకాశం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో యువత అర్థం చేసుకున్నారని వివరించారు.

రాత పరీక్ష లేకుండానే.....

ఇది ఇలా ఉండగా ఈ పోస్టులకు ఎలాంటి రాత పరీక్ష లేకుండానే...శారీరక సామర్థ్య పరీక్షల ద్వారా ఎంపిక చేయడం జరుగుతోంది.150 ఖాళీల్లో 100 డీఆర్ఎఫ్ అసిస్టెంట్లు, 50 హెవీ వెహికల్ డ్రైవర్లను ఎంపిక చేస్తున్నారు. లేదు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్, 800 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్, షాట్‌పుట్ పోటీల్లో సత్తాచాటిన వారిని ఎంపిక చేసిన నియామక పత్రాన్ని అందజేయనున్నారు.



## యూఏఈలో బతుకమ్మ సంబరాలు

### కేటీఆర్‌కు ఆహ్వానించిన ఈటీసీఏ--యూఏఈ ప్రతినిధులు

**16 ఏళ్లుగా వేడుకలు.. పోస్టర్ ఆవిష్కరణ**

**ఈ ఏడాది అక్టోబర్ 11న దుబాయ్‌లో వేడుకలు**

**గల్ఫ్ సమస్యల పై చర్చ, సహకరిస్తాని హామీ**

హైదరాబాద్, ఆగస్టు 8 (ప్రజా కలం ప్రతినిధి)

బతుకమ్మ పండగ అంటే తెలంగాణ రాష్ట్ర వేడుక. రాష్ట్రంతో పాటు ప్రపంచ వ్యాప్తంతంగా పేరుంది. విదేశాల్లో ఉన్న తెలంగాణ ఎన్ఆర్ఐలు సైతం ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు. తాజాగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో నిర్వహించనున్న బతుకమ్మ సంబరాలకు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానించినట్లు ఎమిరేట్స్ తెలంగాణ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఈటీసీఏ--యూఏఈ) ప్రతినిధులు తెలిపారు.శనివారం నంది నగర్‌లోని కేటీఆర్ నివాసంలో ఆయనను కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. అనంతరం ఈ వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను కేటీఆర్ చేతుల మీదుగా విడుదల చేశారు.గత 16 ఏళ్లుగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని యూఏఈ–ఈటీసీఏ ప్రతినిధులు వెల్లడించారు.ఈ ఏడాది అక్టోబర్ 11న దుబాయ్‌లోని అల్ అహిలి స్పోర్ట్స్ క్లబ్‌లో సంబరాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. అందుకు కేటీఆర్ సానుకూలంగా స్పందించారని వేడుకల్లో పాల్గొంటాని హామీ ఇచ్చారని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ ఈటీసీఏ ప్రతినిధులతో మాట్లాడారు. గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న తెలంగాణ కార్మికుల పరిస్థితులు, ఉపాధి అవకాశాలు,వారు ఎదుర్కొంటున్న సమస్యల పై ఆరా తీశారు. స్వదేశానికి దూరంగా ఉన్నప్పటికీ తెలంగాణ పండుగలను వైభవంగా నిర్వహిస్తూ, కష్టాల్లో ఉన్న కార్మికులకు అండగా నిలుస్తున్న ఈటీసీఏ సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. గల్ఫ్‌లో ఉన్న తెలంగాణ బిడ్డలకు ఎలాంటి సమస్య వచ్చినా తమ వంతు సహకారం అందిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. గతంలో చిక్కుకుపోయిన పలువురు తెలంగాణ వాసులను స్వస్థలాలకు రప్పించడంలో కేటీఆర్ చూపిన చొరవను గుర్తుచేసిన వారు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### - ఆగస్టు 15లోపు రూ.15 వేల కోట్లు విడుదల చేయాలి

### - బీజేవైఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మునావత్ దేవేందర్ నాయక్ ముయ్యాడ శివ

మహేశ్వరం, ఆగస్టు 08, ప్రజా కలం:

ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని బీజేవైఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మునావత్ దేవేందర్ నాయక్ ముయ్యాడ శివ అన్నారు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని శారద ఒకేషనల్ కాలేజీ విద్యార్థులతో కలిసి భారతీయ జనతా యువమోర్చా బీజేవైఎం ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మునావత్ దేవేందర్ నాయక్, ముయ్యాడ శివ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా బీజేవైఎం చేపట్టిన నిరసనల్లో భాగంగానే మహేశ్వరంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.



విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే బీజేవైఎం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వంపై మరింత పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు శివ, రాహుల్, అభిలాష్, కె. సాయి తదితరులు శారద ఒకేషనల్ కాలేజీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల పనులకు శ్రీకారం

### సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన బాచుపల్లి గ్రామ సర్పంచ్ కొంతం సబిత యుగంధర్ రెడ్డి

కందుకూరు, ఆగస్టు 08,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం బాచుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ కొంతం సబిత యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో హెచ్ఎండీఏ నిధుల ద్వారా రూ.20 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది.గ్రామ అభివృద్ధికి అవసరమైన ఈ సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేయడం పట్ల సర్పంచ్ కొంతం సబిత యుగంధర్ రెడ్డి,మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కెఎల్ఆర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ దశలవారీగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్, పాలకవర్గ సభ్యులు సిహెచ్ కృష్ణ, డి. నర్సింహ, ఏ రాజు, ఈ మానస, ఈ ప్రమీల, ఈ. అనిత, ఎం శాంతమ్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం. శ్రీశైలం, ఎం విజయ్, వై రాఘవేందర్, ఓ కృష్ణ, డి. కనకాచారి, నవీన్, సుధాకర్, శ్రీశైలం రాజశేఖర్, ఈ శంకరయ్య, కె అంజయ్య గ్రామస్తులు యాదగిరి గౌడ్ కె మహేష్, పి. మహేందర్, అనిల్ కిరణ్ రాజు సంతు రాములు , గ్రామ పెద్దలు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## కేటీఆర్ చొరవతో ఆటో కార్మిక కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 08 (ప్రతినిధి) : రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు బొమ్మనివేణి రాజు నాలుగు నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన కుటుంబానికి ప్రమాద బీమా కింద రూ.5 లక్షల ఆర్థిక సాయాన్ని శనివారం అందజేశారు,జిల్లాలోని 5 వేల మంది ఆటో కార్మికులకు మాజీ మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు సహకారంతో ప్రమాద, ఆరోగ్య బీమా కల్పించిన నేపథ్యంలో, మృతుడు రాజు భార్య బొమ్మనివేణి భాగ్యలక్ష్మికి ప్రమాద బీమా చెక్కును జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షుడు అల్లే శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు బొల్లి రామ్మోహన్, జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యద్ ఉమర్ సంయుక్తంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆటో కార్మికుల సంక్షేమానికి సహకరిస్తున్న కేటీఆర్, చల్మెడ లక్ష్మీనరసింహారావుకు ఆటో కార్మికుల తరపున వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు, వేములవాడ ఆటో కార్మిక నాయకుడు ఎం.ఏ. అంజద్ పాషా, మెడిపెల్లి రాజు, ఎం.డి. ఖాజా, షేక్ రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## సరూర్ నగర్ ఎస్ఐ మారయ్య గౌడ్‌కు ఆత్మీయ సత్కారం

### -ఎస్ఐ మారయ్య గౌడ్ సేవలను కొనియాడిన

### -డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్

మహేశ్వరం, ఆగస్టు 08,(ప్రజా కలం)

సరూర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించి, ఇటీవల బదిలీపై వెళ్తున్న మారయ్య గౌడ్ కి డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్ ఆత్మీయ సత్కారం చేశారు. శుక్రవారం సరూర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మారయ్య గౌడ్ సేవలను కొనియాడుతూ ధన్‌రాజ్ గౌడ్ శాలువాతో సత్కరించి, పూలమాల వేసి అభినందించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఎలాంటి వివక్ష లేకుండా విధులు నిర్వహించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు జంగారెడ్డి, జనార్దన్ గౌడ్, సురేష్ గౌడ్, భార్గవ్ గౌడ్, సన్నీ, రాకేష్ తదితరులు పాల్గొని మారయ్య గౌడ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.



### రోడ్ మాస్టర్ ప్లాన్ తెలిసినా అక్రమ నిర్మాణాలపై

# డీసీ సమ్మయ్య మౌనం ఎందుకు?

### అల్మాస్‌గూడ గుర్రంగూడ రహదారి విస్తరణ

### తక్షణ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

### ఏఐసీసీ విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 08, ప్రజా కలం:

భవిష్యత్‌లో అల్మాస్‌గూడ--గుర్రంగూడ ప్రధాన రహదారి విస్తరణకు రోడ్ మాస్టర్ ప్లాన్ ఉన్న విషయం అధికారులకు తెలిసినప్పటికీ, ఆ పరిధిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా





బడంగ్‌పేట్ సర్కిల్--16 డీసీ సమ్మయ్య మౌనం వహిస్తున్నారని ఏఐసీసీ విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆరోపించారు. రోడ్డు విస్తరణ జరగాల్సి ఉందని మాస్టర్ ప్లాన్‌లో స్పష్టంగా ఉన్నప్పుడు, రహదారి పరిధిలో కొత్త నిర్మాణాలు చేపట్టకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన అన్నారు. కానీ నిబంధనలను పక్కన పెట్టి నిర్మాణాలు కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. రోడ్డు విస్తరణ అవసరం ఉందని తెలిసినప్పటికీ, అలాంటి ప్రాంతాల్లో నిర్మాణాలకు అనుమతులు ఎలా వస్తున్నాయి? అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పుడు అధికారులు ఎందుకు అడ్డుకోవడం లేదు? ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోకుండా మౌనం వహించడానికి కారణమేంటి?" అని డీసీ సమ్మయ్యను ఆయన ప్రశ్నించారు. ప్రజల భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన రోడ్ మాస్టర్ ప్లాన్‌ను అమలు చేయాల్సింది పోయి, ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణాలను అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తే భవిష్యత్‌లో రహదారి విస్తరణకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయని ఆయన హెచ్చరించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా రేపు రహదారి విస్తరణ చేపట్టాల్సి వస్తే ప్రజల ఇళ్లు, వ్యాపార సముదాయాలపై ప్రభావం పడితే దానికి బాధ్యత ఎవరిది అని ప్రశ్నించారు. ఇప్పటికైనా డీసీ సమ్మయ్య స్పందించి, మాస్టర్ ప్లాన్ పరిధిలో జరుగుతున్న నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని బోయపల్లి రాఘవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడం, మాస్టర్ ప్లాన్ ప్రకారం రహదారి విస్తరణకు అవసరమైన స్థలాన్ని పరిరక్షించడం అధికారుల బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.

### పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి

# కేసీఆర్ పెద్ద దిక్కు

- రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం చేయాలని నిర్ణయం..
- పిల్లలకు రెండు కోట్లు,తల్లి కోసం 2.25లక్షలు
- కుటుంబానికి అండగా ఉంటామని హామీ..
- ఇటీవల మరణించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే

హైదరాబాద్, ఆగస్టు 8 (ప్రజా కలం ప్రతినిధి)

భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకుడు స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని పార్టీ ఆధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. శనివారం కేసీఆర్ ఫామ్ హౌస్ లో వరంగల్ జిల్లా ముఖ్య నాయకులతో విస్తృతంగా చర్చించినట్లు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబాని కి రూ. 2.25 కోట్ల ఆర్థిక సహాయం అందజేయాలని నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఇద్దరు పిల్లల భవిష్యత్తు కోసం వారి పేర్ల మీద చెరో కోటి రూపాయలు డిపాజిట్ చేయాలని నిర్ణయం చేశామన్నారు. ఇక ఆయన తల్లి అమృతమ్మ బాగోగుల కోసం మరో 25 లక్షల రూపాయలను ఆమె పేరిట బ్యాంకులో జమ చేయాలని నిర్ణయం తీసుకున్నారని వరంగల్ జిల్లా నేతలు స్పష్టం చేశారు..ఒకవైపు ఆర్థిక సాయం చేయడంతో పాటు పిల్లల చదువు, భవిష్యత్తులో ఆ కుటుంబ సంక్షేమానికి పార్టీ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి



దశదినకర్మల కార్యక్రమాలు పూర్తయిన తర్వాత, జిల్లా పార్టీ ముఖ్య నేతలు సమావేశం నిర్వహించి కుటుంబ సంక్షేమానికి సంబంధించి నిర్ణయాలు తీసుకోవాలని పార్టీ నేతలకు కెసిఆర్ సూచించారు. పెద్ది కుటుంబానికి ఎల్లవేళలా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటూ అన్ని విధాలుగా సాయం అందిస్తుందని కేసీఆర్ హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమం లో మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్,మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ తదితరులు పాల్గొన్నారు.

### మరుగుదొడ్లకు తాళాలు.. పనిచేయని నల్లాలు..

# తడపాకల్ గోదావరి ఘాట్ దుస్థితి!






నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 08: గోదావరి పుష్కరాల సమయం దగ్గరపడుతున్నా పుణ్యక్షేత్రమైన తడపాకల్ వద్ద అభివృద్ధి పనులు అంగుళం కూడా ముందుకు సాగడం లేదు. నిత్యం వందలాది మంది భక్తులు పుణ్యస్నానాల కోసం వచ్చే ఈ ఘాట్‌లో కనీస మౌలిక వసతులు కరువవడంతో భక్తులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అలసత్వం వల్ల ఇక్కడి వసతులు అధ్వాన్నంగా మారాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తాళాలకే పరిమితమైన శౌచాలయాలుభక్తుల సౌకర్యార్థం ప్రభుత్వ నిధులతో నిర్మించిన మరుగుదొడ్లు ప్రస్తుతం అలంకారప్రాయంగా మారాయి. వీటికి అధికారులు తాళాలు వేసి ఉంచడంతో మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బహిరంగ విసర్జన చేయాల్సి రావడంతో పరిసర ప్రాంతాలు దుర్వాసనతో నిండిపోతున్నాయి. చుక్క నీరు లేని నల్లాలుస్నానాలు ఆచరించిన తర్వాత శుభ్రం చేసుకోవడానికి, అలాగే తాగునీటి అవసరాల కోసం ఏర్పాటు చేసిన కొళాయిలు (నల్లాలు) పూర్తిగా మూలనపడ్డాయి. పైపుల్లో నీటి సరఫరా నిలిచిపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న వసతులను సైతం సరిగ్గా నిర్వహించకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు. నత్తనడకన పుష్కరాల పనులురాబోయే పుష్కరాలను పురస్కరించుకుని ఘాట్ల ఆధునీకరణ, రక్షణ గోడల నిర్మాణం, రహదారుల పునర్నిర్మాణం వంటి పనులు చేపట్టాల్సి ఉన్నా, ఇక్కడ మాత్రం పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. కాలయాపన చేయకుండా తక్షణమే స్పందించి నిధులు విడుదల చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**ప్రజల తక్షణ డిమాండ్లు తాళాలు తెరవాలి:** మూసి ఉన్న మరుగుదొడ్లను తక్షణమే తెరిచి వినియోగంలోకి తేవాలి. నీటి సరఫరా పనిచేయని నల్లాలను మరమ్మతు చేసి నిరంతర నీటి సౌకర్యం కల్పించాలి. భద్రత, లైటింగ్: రాత్రి వేళల్లో భక్తుల భద్రత కోసం ఘాట్ పరిసరాల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి. పుష్కరాల సమయం ముంచుకొస్తున్న నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, తడపాకల్ గోదావరి ఘాట్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.



# ప్రజాపాలనలో పారదర్శకతకే పెద్దపీట

### -ఢిల్లీ జెన్ జీ ఉద్యమంతో దిగొచ్చిన కేంద్రం

### : కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 08, ప్రజా కలం:

తెలంగాణ రాష్ట్రంలో బోనాల సందడితో పాటు పింఛన్ల పండుగ ప్రారంభమైందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 15వ తేదీ నుంచి కొత్త పింఛన్ల పంపిణీ ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కె.ఎల్.ఆర్ తెలిపారు. ఒంటరి మహిళలు, వితంతువులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, దివ్యాంగులు, డయాలసిస్ బాధితులు కొత్తగా దరఖాస్తులు చేసుకో వాలని సూచించారు. పెన్షన్ల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, లబ్ధిదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. చేయూత వెబ్‌సైట్ నుంచి ఫారమ్‌లను డౌన్‌లోడ్ చేసుకుని, పూర్తి చేసిన అనంతరం సంబంధిత పంచాయతీ సెక్రటరీ, ఎంపీడీఓ, కమిషనర్లకు



సమర్పించాలని లక్ష్మారెడ్డి కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో యువతే కీలకం అని రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిఖార్సైన, నిజాయితీపరుడు, విద్యావంతుడిని ఎన్నుకోవాలని యువతకు మాజీ లెక్చరర్ కిచ్చెన్న పిలుపునిచ్చారు. వివిధ హోదాల్లో, పలు కంపెనీల్లో పని చేస్తున్న పట్టభద్రులు తప్పనిసరిగా ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకుని ఓటింగ్ శాతాన్ని పెంచాలని కోరారు. భావి భారతాన్ని తీర్చిదిద్దేందుకు జెన్ జీలు ముందుండాలన్నారు. తెలంగాణలో ప్రజాపాలనలో పారదర్శకత ఉన్నట్లే, కేంద్రంలోనూ జవాబుదారీతనం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఢిల్లీ జెన్ జీ ఉద్యమంతో కేంద్రం దిగొచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మంచి నాయకుడిని ఎన్నుకున్నప్పుడే సమాజం, కుటుంబం, వ్యక్తి, రాష్ట్రం, దేశం ఉన్నతంగా ఎదుగుతుందని లీడ్ ఇండియా అధినేత కె.ఎల్.ఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించడమే లక్ష్యం: డీఐజీ ఆర్. భాస్కరన్

### బాధితుల పట్ల గౌరవంగా నడుచుకోవాలి: బోధన్ పీఎస్ తనిఖీలో డీఐజీ

### పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారికి భరోసా కల్పించాలి: డీఐజీ భాస్కరన్



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 08: ప్రజలకు స్నేహపూర్వకంగా పోలీస్ సేవలు అందించడంలో ప్రతి అధికారి,సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జోన్-2 బాసర డీఐజీ ఆర్.భాస్కరన్ ఐపీఎస్ సూచించారు. శనివారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బోధన్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. స్టేషన్‌కు చేరుకున్న డీఐజీకి పోలీసు అధికారులు, సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లోని వివిధ విభాగాలను డీఐజీ క్షుణ్ణంగా పరిశీలించారు. సిబ్బందికి అందుబాటులో ఉన్న భద్రతా పరికరాలు, ఆయుధాల నిర్వహణ, రికార్డుల సంరక్షణ, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. రిసెప్షన్ కేంద్రాన్ని సందర్శించి ఫిర్యాదుల నమోదు విధానం,రిజిస్టర్ల నిర్వహణ,ప్రజలకు అందుతున్న సేవలను సమీక్షించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడిని గౌరవంగా స్వాగతించి,వారి సమస్యలను ఓర్పుతో విని ఫిర్యాదు అందిన వెంటనే త్వరితగతిన స్పందించాలని సూచించారు. కేసుల నమోదు, పెండింగ్ కేసులు,దర్యాప్తు, బీట్ డ్యూటీ వ్యవస్థ, రౌడీషీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తులపై నిఘా తదితర అంశాలను సమీక్షించారు. అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి,ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఐలకు సూచించారు.

కేసుల దర్యాప్తులో ప్రస్తుతం అందుబాటులో ఉన్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించాలని డీఐజీ సూచించారు. పోలీస్ శాఖలో అమలవుతున్న 5ఎస్ విధానం తీరును పరిశీలించారు. మహిళలు, వృద్ధులు, అత్యవసర సహాయం కోసం వచ్చే వారి సమస్యలకు ప్రాధాన్యం ఇచ్చి వెంటనే స్పందించాలని తెలిపారు.

సైబర్ నేరాలు, ఆన్‌లైన్ బెట్టింగ్‌పై అవగాహన బోధన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని డీఐజీ సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు సోషల్ మీడియా ద్వారా సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. సులభంగా అధిక డబ్బు సంపాదించాలనే ఆశతో యువత ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, గేమింగ్ యాప్‌లకు అలవాటు పడి సైబర్ మోసగాళ్ల చేతిలో డబ్బులు కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ యాప్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు.

డ్రగ్స్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, యువతను చైతన్యవంతం చేయాలని సూచించారు. అన్ని గ్రామాల్లో డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

సరిహద్దు ప్రాంతంలో నిఘా పటిష్టం చేయాలి బోధన్ పోలీస్‌స్టేషన్ పరిధికి మహారాష్ట్ర సరిహద్దు ఉండటంతో అన్ని ప్రధాన రహదారులపై నిఘాను మరింత పటిష్టం చేయాలని డీఐజీ ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చేపట్టాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

విలేజ్ పోలీస్ ఆఫీసర్లు ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని,ఆయా ప్రాంతాల్లోని ముఖ్యమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. పోలీస్ శాఖపై ప్రజల్లో విశ్వాసం పెరిగేలా క్రమశిక్షణ, పారదర్శకతతో సేవలు అందించాలని డీఐజీ ఆదేశించారు. ఈ తనిఖీల్లో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అదనపు డీసీపీ అడ్మిన్ శుభం ప్రకాష్, ఐపీఎస్,బోధన్ ఏసీపీ పి.శ్రీనివాస్,బోధన్ ఎస్‌హెచ్‌ఓ వెంకటనారాయణ ,ట్రాఫిక్ ఎస్ఐ మహేష్,బోధన్ టౌన్ ఎస్ఐ హబీబ్ ఖాన్‌తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com